తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
శనివారం 16.03.2024 | సంపుటి : 10 సంచిక : 246 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# తెలంగాణ పునర్నిర్మాణం

## మహాలక్ష్మి
- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- 26.45 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు

## ప్రజా పాలన
- ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి ధర్నాచౌక్ పునరుద్ధరణ
- పూలే ప్రజా భవన్ లోకి అందరికి ప్రవేశం
- గ్యారంటీల లబ్ధికి నిరంతర దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డుల జారీకి నిర్ణయం
- ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం

## మహిళా శక్తి
- మహిళా సంఘాలకు 5 ఏండ్లలో రూ.లక్ష కోట్లు
- ప్రతి ఏటా 5000 గ్రామసంఘాలకు రూ.5000 కోట్లు
- మహిళలకు వడ్డీ లేని రుణాలు
- మహిళా సంఘం సభ్యురాలికి రూ.10 లక్షల ప్రమాద బీమా
- మహిళా సంఘాలకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పనులు
- మహిళలకు రుణ బీమా పథకం

## శిక్షణ మరియు ఉపాధి
- నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం
- జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- 65 ఐటీఐలలో స్కిల్ సెంటర్లు
- 3 జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు

## విద్యారంగం
- ప్రతి ఊరిలో ప్రభుత్వ బడి
- స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల కోసం ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు
- ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు
- టీచర్ల భర్తీకి నోటిఫికేషన్లు
- వైద్య, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలల నిర్మాణం

## పట్టణాభివృద్ధి
- మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి
- మెహదీపట్నంలో స్కై వాక్ ఏర్పాటు
- హెచ్ఎండిఏ స్థలాల పరిరక్షణ
- లేఔట్ల క్రమబద్ధీకరణ

## మైనారిటీ సంక్షేమం
- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు.
- ఉర్దూ అకాడమీ ఏర్పాటు

## చేయూత
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం

## ఉద్యోగ నియామకాలు
- టీఎస్పీఎస్సీకి నూతన కమిషన్ ఏర్పాటు
- 28 వేలకు పైగా నియామకాల భర్తీ
- 563 పోస్టులతో గ్రూప్-1
- 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు
- మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు

## పరిశ్రమలు - పెట్టుబడులు
- సీఎం దావోస్ పర్యటనతో రూ.40,232 కోట్ల పెట్టుబడులు
- 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- ప్రభుత్వ బంజరు భూముల్లో పరిశ్రమల ఏర్పాటు
- టాటా టెక్నాలజీస్ రూ.2000 కోట్లు

## మౌలిక రంగం
- నూతన పారిశ్రామిక వాడలు
- మెగా మాస్టర్ ప్లాన్ 2050
- ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు
- ఎన్టీపీసీ రామగుండం రెండో యూనిట్ ప్రారంభం
- రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్
- బోయిన్ పల్లి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
- పాతబస్తీ పైనుండి మెట్రో విస్తరణ
- NH-44పై కారిడార్ నిర్మాణం
- కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ

## ఆరోగ్య తెలంగాణ
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం
- అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు
- బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు
- డ్రగ్స్ పై ఉక్కుపాదం

## సాంస్కృతిక రంగం
- అధికారికంగా గద్దర్ జయంతి
- పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు, రూ.25 వేల పెన్షన్
- గద్దర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు కవులు, కళాకారులకు గద్దర్ అవార్డులు



## గృహజ్యోతి
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 41.78 లక్షల మందికి పైగా లబ్ధి

## ఉద్యోగులకు అండగా ప్రభుత్వం
- ఉద్యోగులకు మొదటి తారీఖు జీతాలు
- ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్
- జీ.ఓ. 317, 46లపై కేబినెట్ సబ్ కమిటీలు
- సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

## వ్యవసాయ రంగం
- రైతుకు పెట్టుబడి సాయం
- రాష్ట్ర రైతు కమిషన్ ఏర్పాటు
- నారాయణ పేట్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్
- పంటల బీమా పథకం ప్రారంభం
- ధరణి పోర్టల్ ప్రక్షాళనకు చర్యలు
- లక్షకు పైగా ధరణి సమస్యల పరిష్కారం
- కౌలు రైతుల రక్షణకు చట్టం తేవడానికి చర్యలు
- రూ.97 కోట్లతో రైతు నేస్తం

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై
- కులాల వారిగా 17 కార్పొరేషన్ల ఏర్పాటు
- కులగణనకు ఆమోదం
- గిరిజన కార్పొరేషన్ల ఏర్పాటు

## గ్రామీణాభివృద్ధి
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.కోటి ప్రత్యేక నిధులు
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్లు

## మహాలక్ష్మి
- రూ.500కే గ్యాస్ సిలిండర్
- 40 లక్షల మందికి పైగా లబ్ధి

## ఇందిరమ్మ ఇండ్లు
- రూ.22,500 కోట్లతో 4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు

## తెలంగాణ చిహ్నాలు
- టీఎస్ నుంచి టీజీగా వాహనాల రిజిస్ట్రేషన్ మార్పు
- రాష్ట్రగీతంగా జయ జయహే తెలంగాణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు
- తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు



## ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం.

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# ఢిల్లీ లిక్కర్‌లో పొలిటికల్ టక్కర్

*హైదరాబాద్ లో రాజకీయ టక్కర్ నమోదైంది. ఈడీ వచ్చింది. కొద్దిసేపు అటు ఇటుగా మోదీ వచ్చారు. మల్కాజిగిరిలో ప్రధానమంత్రి మోదీ రోడ్ షో. బంజారాహిల్స్ లో కవిత అరెస్టు. వేర్వేరే కావొచ్చు. దాదాపు ఏకకాలంలో చోటుచేసుకున్నది మాత్రం నిజం. తెల్లవారితే లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు పొద్దుగుంకిన టైంలో సడెన్ పరిణామం. ఢిల్లీ లిక్కర్ కేసు. రాజకీయాలు. ఓ జుగల్బందీ. అంటే ఇక్కడ నిర్వచనం ఎవరికో "చిక్కిన కవలలు"! మద్యపాన వ్యాపారంలో పొలిటీషియన్ల ఎంట్రీతో ఇది రాజకీయ వ్యాపారంగా అవతరించింది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లీడర్లు దేశ రాజధానిలో లిక్కర్ దందాపై మక్కువ చూపారు. పుష్కలమైన హెూదాల వెసులుబాటు తప్పటడుగులకు పురిగొల్పింది. జులై, 2022లో లోకం ముంగిటకు వచ్చిన ఈ వ్యవహారం మూలాలు ఉభయ తెలుగు రాష్ట్రాలతో ముడిపడ్డాయి. అందుకే మనలో ప్రత్యేక ఆసక్తి, ఆశ్చర్యం, విస్మయానికి కారణం. డెయిలీ సీరియల్ మాదిరి, ఎన్నికల టైంలో గంభీరమైన కదలికలతో ఒడువని ముచ్చటైంది. ఈ స్కాం ఆకృతి నేటికీ సగటు మనిషికి ఓ పట్టాన బోధపడడం లేదు. మైండ్ లో కాంక్రీటుగా విజువలైజ్ కావడం లేదు.*



ఏపీ, తెలంగాణ నేతలు, వ్యాపార/పారిశ్రామికవేత్తల పాత్ర నిర్దిష్టంగా ఎంత అనే దానిపై ఘాటైన ఊహాగానాలే విస్కీ వాసనతో పోటీ పడుతున్నాయి. సౌత్ గ్రూప్ అనే పదం ఢిల్లీ లిక్కర్ కేసు బహిర్గతం నాటి నుంచి పొలిటికల్ సర్కిళ్ల పెదాల మీద ఆడుతోంది. గిట్టని వాళ్ళకు, రాజకీయ ప్రత్యర్థులకు యమ కిక్కు ఇస్తోంది. హీట్ టాపిక్ అవడానికి ముఖ్య కారణాల్లో ఒకటి మన తెలంగాణ నాయకురాలు కవిత పేరు ధ్వనించడం. ఢిల్లీ ఈడీ కార్యాలయంలో విచారణ ఎదుర్కొన్న ఆమె ఆ సంస్థ తీరుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వాయిదాలు ముగింపు దశలో ఉండగా, హైదరాబాద్ లో కవిత నివాసానికి ఈడీ బృందాలు హఠాత్తుగా రావడం ఈనోటా ఆనోటా మళ్ళీ హాట్ డిస్కషన్ అయింది. ఢిల్లీ లిక్కర్ కేసు నిజానికి తెలంగాణ మటుకు గత సంవత్సరంలోనే సీరియస్ నెస్ ఆవరించి, ఆపై క్రమంగా కూల్ గా మారిన రోజుల్లోనే మన వద్ద అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అపుడు రకరకాల చర్చలు, విశ్లేషణలు, ఊహలు ఈ మద్యపానం కేసును అల్లుకున్నాయి. ఎమ్మెల్సీగా కవిత ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఆ టైంలో తెలంగాణలో అధికారంలో ఉంది. కవితపై చర్యలు ఉంటాయా? ఉండవా? ఆమె రోల్ ఉందా? ఉంటే ఎంత? అనే సంశయాలకు కొంత సమాధానం అరెస్టుతో వస్తున్నట్టుంది.

ఈ లిక్కర్ కేసు ఓవరాల్ మాటా ముచ్చటా ఎక్కడ దాకా పోయిందంటే రాజకీయ లాభ నష్టాల బేరీజును తూకం వేసే దాకా చేరింది. ఈ కేసు క్యాలెండర్లు మారుతున్న క్రమంలో తెలంగాణలో కాకతాళీయంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. టీఆర్ఎస్/బీఆర్ఎస్ రూలింగ్ లో ఉన్న రెండు టర్ముల్లో కేసులు, అరెస్టులతో జైలు పాలైన ఎనుముల రేవంత్ రెడ్డి ఇపుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు తొలినాళ్ళ నుంచి తమ పార్టీ సెంటరాఫ్ ఎట్రాక్షన్ అయ్యేలా బీజేపీ తనకు తానే తండ్లాడింది. కమలం ఉత్సాహం కాస్తా ఆ పార్టీ పతారకు, విశ్వసనీయతకు లింక్ అయ్యేలా రూపాంతరం చెందింది ఈ మద్యం కేసు. సరిగ్గా లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు మరోసారి ఈ కేసు కదలికలు హైదరాబాద్ లో తీక్షణంగా నమోదు అవడం రాజకీయ అలజడికి ఆజ్యం పోసింది. ఏకంగా ఈసారి సుమారు డజను మంది ఆఫీసర్లు కవిత ఇంటికి చేరుకోవడం గంభీరమైంది. ఊహాగానాలు ఎట్టకేలకు వాస్తవమై కవిత అరెస్టు జరిగింది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో ఏ పార్టీకి ఫాయిదా, ఏ పార్టీకి తుట్టి అనే దానిపై కూడికలు, తీసివేతల్లో ఔత్సాహికులు పడ్డారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అపుడే రియాక్ట్ అయ్యారు. పార్లమెంటు ఎన్నికల్లో లాభం కోసమే బీజేపీ గేమ్ ప్లాన్ గా ఆయన గుస్సా అవడం ఇక్కడ సందర్భోచితం. కేసీఆర్ కుమార్తె కవిత అరెస్టు తరుణంలో వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి లోలోపల ఎలా ఫీలవుతారో? టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు, లోక్ సభ ఎలక్షన్ల పరంగా అలెర్ట్ నెస్, వ్యూహం ఎట్లా ఉంటుందో చూడాలి.



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు, హైదరాబాద్
9440850384

# ఆర్థికశక్తి స్వరూపిణి 'మహాలక్ష్మి'!

*ప్రపంచ మార్కెట్‌ను అన్వేషించడానికి మహిళలను ప్రోత్సహించడం ద్వారా స్థిరమైన అభివృద్ధిని సాధించే దిశగా, రాష్ట్రంలో 63లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు స్వయం సమృద్ధిగల ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం వడ్డీ లేని రుణాలకు రేవంత్ ప్రభుత్వం బాటలు వేసింది. మహిళల ఆర్థిక పరిపుష్టికోసం ప్రభుత్వానికి భారమైనప్పటికీ సోనియమ్మ స్ఫూర్తితో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నారు. రాబోయే ఐదు ఏండ్లలో లక్షకోట్ల రుణాలు ఇచ్చి స్వశక్తితో నిలబడే విధంగా మహాలక్ష్మిగా వెలుగొందేందుకు ప్రభుత్వం కొలువుదీరిన నుంచి 100 రోజుల లోపు 25కోట్లకు పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసారు.*




ప్రతి మహిళా ఆత్మగౌరవంతో బతికేవిధంగా నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ప్రతి ఇల్లు యజమాని గృహిణి ఉండేవిధంగా 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినారు. రాబోయే కొద్దిరోజుల్లో కోటికి చేరే విధంగా ఐఐటీ,ఐఐఎం,ఐఎస్బీ తో అనుసంధానం చేయాలనే సంకల్పముతో ముందుకు సాగుతున్నది. మహిళలు వ్యాపారాలలో చోటు సంపాదించుకుంటున్నప్పటికీ అడుగడుగునా అడ్డంకులు ఉన్నాయి. వాండ్లకు సామర్థ్యాలు ఉన్నప్పటికీ ఆర్థికంగా నిలదొక్కలేక పోతున్నారు. నాడు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన మహిళా పొదుపు సంఘాల సభ్యుల పథకాలు డోలాయమానంలో పడ్డాయి. కొన్ని పథకాలు ఉన్నాయో,రద్దుచేశారో తెలియని అయోమయ పరిస్థితి ఉండేది. జెండర్ మధ్యనున్నసంక్లిష్ట సంబంధాన్ని చర్చించిన భారతీయ తత్త్వవేత్తల్లో అంబేద్కర్ మాదిరిగా, స్త్రీల వెనుకబాటుతనానికి కారణమైన మూలలను అన్వేషించడానికి సీఎం రేవంత్ చేసిన కృషి అనిర్వచనీయం.

స్త్రీల పట్ల వివక్ష ఉండకూడదని చెబితే సరిపోదు, వారి సామర్థ్యం ఏమిటో నిరూపించ డానికి తెలంగాణ ప్రభుత్వం చూపెట్టిన చొరవ సమానత్వ.సాధనకు దోహదపడు తుందనడంలో ఎలాంటి అనుమానం అవసరం లేదు. మనదేశంలో ఇప్పటికి ప్రతి ఐదుగురిలో ఒక మహిళకు ఇప్పటికి బ్యాంకు ఖాతా లేదు. బ్యాంకు ఖాతాలను ఉపయోగించడం లోనూ లింగపరమైన వ్యత్యాసాలు నెలకొన్నాయి. గ్లోబల్ ఫిండెక్స్ డేటాబేస్-2021 ప్రకారం మనదేశంలో మహిళల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాల్లో 32శాతం నిద్రాణంగానే ఉన్నాయి. బ్యాంకు ఖాతా కలిగిన మహిళల్లో సైతం ఎక్కువమంది పొదుపు బృందాలవంటి వాటిలో డబ్బులు పోగేసుకోవడానికి మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికి చాలామంది బ్యాంకు ఖాతాలను అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు తీసుకోవడానికి, జీతం అందుకోవడానికి, ప్రభుత్వపరమైన ప్రయోజనాలు పొందడానికి పనికొచ్చే ఉపకారణంగానే భావిస్తున్నారు. అందుకని, మహిళలకు బ్యాంకు ఖాతాలు ఉన్నంత మాత్రానే సరిపోదు. ఇతరత్రా ఆర్థిక సేవలు కూడా అందుబాటులోకి రావాలి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఇప్పటికి ఆర్థిక వనరులు ,సమాచారం అందుబాటులో కి రావడంలేదు. పెట్టుబడుల విషయంలో కుటుంబ సభ్యుల పైనే ఆధారపడాల్సి వస్తోంది. వీటికితోడు లింగపరమైన దుర్వీక్షణ, సంప్రదాయ అవరోధాలు వంటివి ఆర్థికపరమైన సాహసం చేయకుండా వెనక్కిలాగుతున్నాయి ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపినప్పుడే మహిళల ఆర్థిక ప్రస్థానం ముమ్మందుకు సాగుతుంది. స్త్రీల పొదుపును పెట్టుబడులుగా మార్చే అంకురాలూ అందుబాటులోకి రావాలి. బ్యాంకులు మహిళలకు చేరువయ్యే విషయంలో సానుకూల పరిణామాలు కనిపిస్తున్నా తొలగించాల్సిన అడ్డంకులూ ప్రభుత్వం కల్పించాలి.గ్రామీణ మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెరిగితే పరిస్థితుల్లో మార్పులు వస్తాయనడంలో సందేహం లేదు.

'మహిళా సాధికారత' అనే పదం సమాన హక్కులను పంచుకునే మహిళలకు అందించబడిన ఆర్థిక శక్తిని సూచిస్తుంది. ఈ భావన సామాజిక ఆర్థిక పరాధీన పరిమితుల నుండి మహిళల స్వేచ్ఛను సూచిస్తుంది.దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నారు మరియు వారిలో ఎక్కువ మంది పని లేకపోయినా ఆర్థికంగా ఒకరిపై ఒకరు ఆధారపడుతున్నారు. స్త్రీవాద యుగంలో, భారతదేశంలో చాలా తక్కువ సంఖ్యలో మహిళలు తమ స్వేచ్ఛా సంకల్పాన్ని ఉపయోగించుకునే స్వేచ్ఛను పొందారు.తమ జీవితాన్ని తమకు తగినట్లుగా మార్చుకోవడానికి కష్టపడుతున్నారు.ఈ దేశంలో సానుకూల ప్రోత్సాహాన్ని కోరుకునే మహిళల్లో గణనీయమైన విభజన ఉంది. చాలా భారతీయ గ్రామాలు మరియు సెమీ,అర్బన్ పట్టణాలలో ఇప్పటికీ మహిళలకు ప్రాథమిక విద్య నిరాకరించబడింది. స్త్రీల,పురుషుల మధ్య అంతరం ఎంతగా తగ్గితే అంత వేగంగా వృద్ధి రేటు పెరుగుతుంది.విద్యలో సమానవకాశాల ద్వారా కొన్ని దేశాలలో 50శాతం ఎక్కువగా ఆర్థికాభివృద్ధి జరిగింది. స్త్రీ ,పురుషుల మధ్య ఉపాధి,వేతన వ్యత్యాసాలు తొలగిస్తే స్త్రీల ఆదాయం 76శాతం, కాబట్టి ఐక్య రాజ్య సమితి మహిళా విభాగం స్త్రీల ఉపాధి,అన్నింటిలో సమానత్వం,మేము సగం మాకు సగం భాగస్వామ్యం నినాదాన్ని ఇచ్చింది.ప్రపంచం దీనిని గుర్తిస్తుందో,లేదా అంతరాలను పెంచే కొద్దిమందికే దోచిపెట్టే పాత విధానాలనే కొనసాగిస్తుందో వేచి చూడాలి ఇంకా చెప్పాలంటే పాలకులు మహిళల సమస్యల పరిష్కారానికి ఆర్థిక మూలాలేనని గ్రహించి, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వడ్డీలేని రుణాలు అందించి వెన్నుదన్నుగా నిలుస్తారో, మహిళలు సమరానికి సన్నద్ధం అయ్యే విధంగా ప్రతికూల స్థితిని కల్పిస్తారో వేచిచూడాలి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 చొప్పున భృతిని అందజేసి రుణం తీర్చుకోవడానికి సిద్ధం అయ్యింది.ఇదే జరిగితే దేశ స్థూల, ఆర్థిక ప్రయోజనాలకు దారితీస్తుంది.మహిళల ఆర్థిక స్థిరత్వానికీ తోడ్పడుతుంది.



డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

# ప్రపంచ మానవాభివృద్ధి నివేదిక 2024 ఏం చెబుతోంది?

మార్చి 13న విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోపరేషన్ ఇన్ ఎ పోలరైజ్డ్ వరల్డ్ 2023-24 నివేదికను విడుదల చేసింది. ఇది 2021-2022 మానవ అభివృద్ధి నివేదిక ఫలితాలపై రూపొందించబడింది. ప్రపంచ మానవాభివృద్ధి సూచిక - హెచ్.డి.ఐ ) లో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. సంపన్న దేశాలు రికార్డు స్థాయిలో మానవాభివృద్ధిని సాధించగా పేదలలో సగం మంది కోవిడ్ 19 సంక్షోభానికి ముందు ఉన్న ప్రగతి స్థాయి కంటే దిగువనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. గ్లోబల్ ఓవరాల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ విలువ 2019లో కంటే ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. కానీ ఇతర ప్రపంచ సంక్షోభాలతో కలిపిన కోవిడ్ -19 మహమ్మారి ప్రభావాల నుండి ప్రపంచం పూర్తిగా కోలుకుందని దీని అర్థం కాదు. ప్రపంచ దేశాలు కోవిడ్ సంక్షోభానికి ముందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ( సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్- యస్.డి.జి ) 2030 సంత్సరం నాటికి సాధించే దిశలో ఉండేవి. కానీ కోవిడ్-19 వంటి సంక్షోభాలు పురోగతిని వెనక్కు నెట్టాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం 2019 సంవత్సరం ముందు అంచనాల కంటే తక్కువ అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. సంపన్న దేశాలు పుంజుకునే సంకేతాలను చూపుతుండగా పేదలు కష్టాల్లో ఉన్నారని నివేదిక సూచిస్తుంది.

ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి) లోని అన్ని సభ్య దేశాలు 2019 మానవ అభివృద్ధి సూచిక స్థాయిని అధిగమించాయి. కానీ తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం రెండులో ఒక దేశం మాత్రమే సంక్షోభానికి ముందు ఉన్న హెచ్‌డిఐ స్థాయిలను పునరుద్ధరించగలిగాయు. ఈ పాక్షిక అసంపూర్ణ మరియు అసమాన పునరుద్ధరణ పేదలలో వెనుకుబాటుతనం అసమానతలను పెంచి ప్రపంచ స్థాయిలో రాజకీయ ధ్రువణాన్ని కలిగించింది. దీని మూలాన ప్రమాదకరమైన గ్రిడ్‌లాక్ ఏర్పడింది. ప్రజల అవసరాలను తీర్చే చట్టాలను ఆమోదించడంలో ఇబ్బంది ఉండే పరిస్థితిని గ్రిడ్‌లాక్ అని అంటారు. ఇది సమిష్టి చర్యల ద్వారా అత్యవసరంగా పరిష్కరించబడాలి. ఏది యేమైనప్పటికీ ఆసియా-పసిఫిక్ ప్రాంతం మానవ అభివృద్ధి పురోగతికి ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉద్భవించింది. ప్రపంచవ్యాప్తంగా అసమానత మళ్లీ పెరుగుతోందని నివేదిక పేర్కొంది. 20 సంవత్సరాల తర్వాత ధనిక మరియు పేద దేశాల మధ్య అంతరం 2020 నుండి విస్తరించడం ప్రారంభం అయింది. ఈ ప్రపంచ అసమానతలు అంతరాలను సృష్టించాయి. దాదాపు 40 శాతం ప్రపంచ వస్తు వాణిజ్యం మూడు లేదా అంతకంటే తక్కువ దేశాలలో కేంద్రీకృతమై ఉంది. 2021లో ప్రతి మూడు అతిపెద్ద టెక్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆ సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ దేశాల స్థూల దేశీయోత్పత్తిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా పది మందిలో తొమ్మిది మంది ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్నారు. అయితే ప్రతివాదులు సగానికి పైగా ప్రజాస్వామ్య ప్రక్రియ యొక్క ప్రాథమిక నియమాలను దాటవేయడం ద్వారా దానిని అణగదొక్కే నాయకులకు మద్దతు తెలిపారు. అలాగే సర్వేలో పాల్గొన్న వారిలో సగం మంది తమ జీవితాలపై ఎటువంటి నియంత్రణను కలిగి లేరని లేదా పరిమితమైన నియంత్రణను కలిగి ఉన్నారని నివేదించారు. మూడింట రెండు వంతుల మంది తమ ప్రభుత్వ నిర్ణయాలపై తక్కువ ప్రభావం చూపుతారని విశ్వసించారు.

**మనదేశం పరిస్థితి :** మానవాభివృద్ధిలో భారతదేశం కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన పురోగతిని కనబరిచింది. 2021లో మొత్తం 191 దేశాలలో భారత్ 135వ స్థానంలో ఉండగా 2022లో 193 దేశాలలో 134వ స్థానానికి చేరుకుందని నివేదిక పేర్కొంది. భారతదేశం యొక్క దక్షిణ పొరుగు దేశం శ్రీలంక 78వ స్థానంలో ఉంది, చైనా 75వ స్థానంలో ఉంది, రెండూ హై హ్యూమన్ డెవలప్‌మెంట్ కేటగిరీ కింద వర్గీకరించబడ్డాయి. భారత్ కూడా 125వ స్థానంలో ఉన్న భూటాన్ కంటే, 129వ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే దిగువన ఉంది. 2021లో మానవ అభివృద్ధి సూచిక విలువ తగ్గిన తర్వాత భారతదేశం యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ 2022లో 0.644 గా నమోదయింది. 2022 లో భారతదేశం అన్ని హెచ్‌డిఐ సూచికలయిన ఆయుర్దాయం, విద్య మరియు తలసరి జాతీయ ఆదాయం (జిఎన్ఐ) లలో మెరుగుదల కనబరిచింది. ఆయుర్దాయం 2021లో 67.2 సంవత్సరాల నుండి 67.7 సంవత్సరాలకు కొద్దిగా మెరుగు పడింది. పాఠశాల విద్య యొక్క అంచనా సంవత్సరాలు 12.6 కి చేరింది. పాఠశాల విద్య యొక్క సగటు సంవత్సరాలు 6.57 కి పెరిగింది మరియు తలసరి స్థూల జాతీయ ఆదాయం 6,542 డాలర్ల నుండి 6,951డాలర్లకి పెరిగింది. అంతేకాకుండా లింగ అసమానతలను తగ్గించడంలో మన దేశం పురోగతిని సాధించింది. భారతదేశం యొక్క లింగ అసమానత సూచిక (జి.ఐ.ఐ) విలువ 0.437గా ఉంది. ఇది ప్రపంచ మరియు దక్షిణాసియా సగటుల కంటే మెరుగ్గా ఉంది. మన దేశ జి.ఐ.ఐ 2022లో 166 దేశాలలో 108వ స్థానంలో ఉంది. జి.ఐ.ఐ లింగ అసమానతలను పునరుత్పత్తి ఆరోగ్యం, సాధికారత మరియు కార్మిక మార్కెట్ అనే మూడు కీలక కోణాలను పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తారు. 2021లో 17.1 గా ఉన్న కౌమారదశ జననాల రేటు (15-19 సంవత్సరాల వయస్సు గల 1,000 మంది మహిళలకు జననాలు) 2022 లో 16.3 గా నమోదై మెరుగుదల కనిపించింది. అయినప్పటికీ శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో భారతదేశం కూడా అతిపెద్ద లింగ అంతరాలను కలిగి ఉంది. మహిళలు (28.3%) మరియు పురుషులు (76.1%) మధ్య 47.8 శాతం పాయింట్ల వ్యత్యాసం ఉంది. 1990 నుండి ఇప్పటి వరకు పుట్టినప్పుడు ఆయుర్దాయం, పాఠశాల విద్య యొక్క అంచనా సంవత్సరాలు, మరియు పాఠశాల విద్య యొక్క సగటు సంవత్సరాలు వరుసగా 9.1 సంవత్సరాలు , 4.6 సంవత్సరాలు మరియు 3.8 సంవత్సరాలు మేర పెరిగాయి. భారతదేశ జి.ఎన్.ఐ సుమారుగా 287 శాతం పెరిగింది.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230



## ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా
# తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు!

"ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా, అద్భుతంగా, చాలా బ్రహ్మాండంగా మాటలు కనుమరుగు"! ఈ టైటిల్ చూడగానే మీకు అర్థం అయిపోయి ఉంటుంది. ఇది తరచుగా( ఊతపదంగా) మాట్లాడే వ్యక్తులు ఎవరు పూర్తిగా అర్థమైయుంటుంది. అయితే ఇకనుండి ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా, అద్భుతంగా, చాలా బ్రహ్మాండంగా, తప్పకుండా అనే మాటలు ఇకనుండి వినకపోవచ్చు! ఎందుకంటే ఈ మాటలు మాట్లాడే నాయకులు చరిత్రలో పుస్తకాల్లో వెతుక్కోవలసి ఉంటుంది. ఇంత అద్భుతమైన వాగ్ధాటి ఉన్న ప్రజా నాయకులు నేడు అదే సమాజంలో అదే ప్రజలకు చెప్పడానికి ఏ అద్భుతమైన ప్రసంగం చేసే అవకాశం లేకుండా పోతుంది.

ఉద్యమం పేరుతో రాజ్యాధికారం చేపట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చాలా బ్రహ్మాండమైన వ్యక్తులు చరిత్ర పుటలకే పరిమితం కావలసిన పరిస్థితులు ఉన్నాయి. ఒక్కటి కచ్చితంగా చెప్పదలుచుకున్నాను. 14 సంవత్సరాల మలిదశ తెలంగాణ సకలజనుల సమ్మె పూర్తిగా గాంధీయ మార్గంలో సాగడం గొప్ప విషయం. ఈ విషయంలో 80 వేల పుస్తకాలు చదివిన గొప్ప వ్యక్తి అని ఇక్కడ ఒప్పుకోవచ్చు. కేవలం తన కుటుంబ పరిరక్షణ కుటుంబ ఆస్తిపాస్తులు, కుటుంబ వ్యక్తులకు రాజకీయ ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలకే పరిమితమైన ప్రజాస్వామిక పరిపాలన వ్యవస్థ ముసుగులో కొనసాగిన నిర్బంధ రాజ్యాధికారాన్ని చవిచూసిన ప్రజలు చివరికి "బలవంతమైన సర్పము చలి చీమల చేత చిక్కనే చావని సుమతి" అన్నట్లుగా నేడు వారి పరిస్థితి కొట్టుమిట్టాడుతుంది. భారత దేశంలోని 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం 2014 నుండి 2024 వరకు సమాజం పూర్తిగా మానవ హక్కులు లేకుండా, నిర్బంధ విధానాన్ని అనుభవించారు. ఇంతటి ఇబ్బందికర పరిస్థితులలో సమాజం ఉంటే! రోజు వేదికలెక్కి చాలా బ్రహ్మాండంగా, చాలా అద్భుతంగా, ఎక్కడలేని విధంగా అనే మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం సమంజసం కాదని ప్రజా తీర్పు ఇచ్చిన తీరును బట్టి చూస్తే తెలిసిపోతుంది. నేడు రాజకీయ భవిష్యత్తును పూర్తిగా కూలిపోయే పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర0 పేరుతో ఉన్న రాజకీయ పార్టీ నేడు కనుమరుగయ్యే పరిస్థితులు మన ముందు ఉన్నాయి. కేవలం తన రక్షణ కోసం తన ఆస్తుల రక్షణ కోసం రాజకీయాలని ఎంచుకొని రాజ్యాధికారం చేపట్టి వ్యవస్థను పూర్తిగా దోచుకున్న వ్యక్తులతో సమాజానికి తీవ్ర నష్టం కలుగుతుంది. సివిల్ సొసైటీ ఇటువంటి విషయాలను ఎప్పటికప్పుడు గమనించాలి. మార్పు సామాజిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడే విధంగా ఆలోచించాలి. కానీ నేటి (మగలో -వచ్చి -పుగలో )పోయినట్టుగా కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయి. కొంతమంది ఆరుద్ర పురుగు లాగా కనపడి కనుమరుగవుతున్నారు. దీర్ఘకాలంగా సివిల్ సొసైటీని ఆలోచించి హైడలజికల్ శాస్త్రీయ అవగాహనతో రాజకీయాలు నిర్వహించడం అటువంటి వారికే సమాజంలో విలువ ఉంటుంది. కాబట్టి మనం ఏది ఆలోచించి ముందుకు పోతాము దాని వెనుక దాగివున్న రహస్యాన్ని ప్రజలు ఎప్పటికప్పుడు గ్రహిస్తున్నారు. ఇప్పటికే అంతర్గత లుకలు మొదలైనట్లు జనం చర్చించుకుంటున్నారు. కుటుంబంలో ముగ్గురు మూడు దిక్కులు వాస్తు కనుకూలంగా నడుచుకుంటున్నారు. ఒకరు చేసిన ధర్నాకు మరొకరు హాజరు కావడం లేదు, మార్చి 1న మేడిగడ్డ పరిశీలనకు వెళ్లిన రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం లో కుటుంబంలోని అందరు రాజకీయ నాయకులు కలిసికట్టుగా వెళ్లకపోవడం, ఒకరు ఆడోళ్ళ సమస్యల పైన, మరొకరు తన మామను పల్లెటత్తు మాట అనకుండా రక్షించుతున్న వ్యక్తి, మరొకరు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు, అన్ని జిల్లాల కార్యకర్తలతో సమావేశ కావడం మీటింగులు పెట్టడం మనం గమనించిదగ్గ విషయం. అయితే ఇందులో ఎవరికి వారు యమునా తీరా అన్నట్లుగా కనబడుతుంది. భవిష్యత్తు వర్తమానం ఏ కోయ దొరకు చూపించుకోవాలి అన్నా ధోరణిలో ప్రస్తుతం చాలా అద్భుతంగా ముందుకు పోయే విధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా, ప్రపంచమే అబ్బురపరిచే విధంగా పార్టీ దిగజారిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. వచ్చే లోకసభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి 17 సీట్లలో పోటీ చేయడానికి ఆ పార్టీ తరఫున ముందుకు వచ్చే పరిస్థితులు కనపడడం లేదు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బిజెపి పార్టీలో చేరుతున్నాడు అన్న అనుమానంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన వాహనంలో ఆరూరి రమేష్ ను హైదరాబాద్కు తీసుకుపోతున్న తరుణంలో పెంబర్తి వద్ద బిజెపి కార్యకర్తలు అడ్డగించి ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనం నుండి ఆరూరి రమేష్ ను బలవంతంగా తీసుకపోయి కారులో ఎక్కించుకొని తీసుకుపోయినారు. ఇవన్నీ చూస్తే లోకసభ ఎన్నికల నాటికి ఒకప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యం వెలుగొందిన విధంగా ఉన్న టిఆర్ఎస్ నేడు కనుమరుగే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ఒక్కసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే ముఖ్యంగా గత అనుభవాలను, గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వ్యవహార శైలి, రాజకీయాలలో ఉన్న నిబద్ధత, నీతి నియమాలు నేడు కనబడడం లేదు. ఒక్క రోజులోనే తమ రాజకీయం భవిష్యత్తు నిర్ధారించుకోవడం నేడు నడుస్తున్న రాజకీయ చరిత్ర. జీవితంలోని ప్రతి రంగంలో అది వ్యాపారమైనా, చదువులైనా, వృత్తి అయినా, రాజకీయమైనా ముఖ్యమైన పాత్రను కలిగి ఉంటుంది. నైతికతకు , ఆధునిక ప్రపంచం గురించి మాట్లాడినట్లయితే, స్వామి వివేకానందుడు, చంద్రశేఖర్ ఆజాద్, బాపు,మరెందరో వారి నైతికతకు ప్రసిద్ధి చెందారు. గొప్ప కష్టాల్లో కూడా వీరంతా తమ నీతిని విస్మరించలేదు. నీతి అనేది జీవిత విలువలతో వ్యవహరించే నియమాలు. ఇది మనిషి యొక్క ప్రవర్తనను ప్రభావితం చేసే సూత్రాలపై దృష్టి పెడుతుంది, తద్వారా ఇది ఒప్పు , తప్పు యొక్క ప్రమాణాన్ని నిర్ణయించడం. ఈ ఒప్పు లేదా తప్పు యొక్క నిర్ణయం మన విధులను నిజాయితీగా లేదా నిర్లక్ష్యంగా నిర్వహించడానికి దారి తీస్తుంది. దురదృష్టవశాత్తు అది ఇప్పుడు జీవితంలోని అన్ని రంగాల నుండి తప్పిపోయింది. , ప్రధానంగా రాజకీయాల నుండి, రాజకీయ నాయకులు ఇప్పుడు పూర్తిగా అనైతికంగా ఉన్నారు, అయినప్పటికీ వారు మన రాజ్యాంగం రూపంలో చాలా మంచి నీతి నియమావళిని కలిగి ఉన్నారు.

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ప్రజా పాలనకు 100 రోజులు

**అరక పట్టేది మనం, ఆ సెలుక దున్నేది మనం**
**ఈ కంచె కాడ మనం, ఆ మంచె కాడ మనం**
**ఈ పాడె కాడ మనం, ఆ పశుల కాడ మనం**
**దొడ్డికాడ మనమే...గడ్డాముకాడ మనమే**
**దోపిడెందిరో? దొర పోకడేందిరో?**



అని పిడికిలి బిగించిన తెలంగాణ సబ్బండ వర్గాలు కొత్త ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. ఈ వంద రోజుల్లో ప్రజా పాలనకు వడివడిగా అడుగులు పడ్డాయి, పడుతున్నాయి. ముఖ్యంగా లీకులు, కోర్టు కేసులతో ఆగిన ఉద్యోగాలను కొత్త ప్రభుత్వం రాగనే నియామక ప్రక్రియను వేగవతం చేసింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన..త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటన. ఈ వంద రోజుల్లోనే దగ్గర దగ్గర 30 వేల మంది నిరుద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది. "మహాలక్ష్మీ" పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి, అటు మహిళలకు భరోసా, ఇటు ప్రగతి రథ చక్రాలకు ఆర్థిక స్వాలంబన కల్పించింది. ఇప్పటిదాకా 23 కోట్లమంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారంటే ఈ పథకం ఎంత బాగా సక్సెస్ అయిందో అర్థం చేసుకోవచ్చు, వారికి ఎంత డబ్బు ఆదా అయిందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు అర్హులైన పేదకుటుంబాలకు 500లకే గ్యాస్ సిండర్, 200 యూనిట్లలోపు కరెంట్ వాడే 40 లక్షల మందికిపైగా వినియోగదారులందరికి "గృహజ్యోతి"కింద జీరో బిల్లు, నియోజకవర్గానికి 3వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హులైన పేదలకు ఇళ్లు కట్టుకునేతందుకు 5 లక్షల సాయం, ఇళ్ల స్థలాలు లేనివారికి ప్రభుత్వ స్థలం కేటాయించడంతో పాటు సాయం కూడా అందిచనుంది. ఎన్నో ఏండ్లుగా ధరణి సమస్యలతో ఇబ్బంది పడుతున్న అన్నదాతల సమస్యలకు పరిష్కారమే కాదు..ప్రత్యేక కమిటీని కూడా వేసింది. హైవేలు, మెట్రోలు, ఎలివేటర్ కారిడార్ నిర్మాణాలకు శంకుస్థాన. అన్నింటికన్న ముఖ్యమైంది ఎప్పుడో వస్తాయో తెలియని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు నెలలో మొదటి రోజునే ఇస్తున్నారు. మొత్తంగా ఈ వంద రోజుల ప్రజా ప్రభుత్వ ప్రస్థానం..తెలంగాణకు మణిహారం. కాళోజి అన్నట్టు నమ్ముకొని పెత్తనము ఇస్తే, నమ్మకము పోగొట్టుకొంటివి, కుప్పకావలి ఉండి కట్టు కథలు చెబుతివి, సాటివాడు చేరదీస్తే, నోటినిండా మన్ను గొడ్తివి, పదవి అధికారముల బూని, పదిలముగ తల బోడి జేస్తివి, దాపునకు రానిస్తె చనువుగ టోపి పెడితివి, లాభపడితివి. అన్నవై తమ్ముళ్ల తలలను నున్నగా జేస్తివి, తొత్తులను చుట్టూర జేర్చుకోని నేల విడిచిసాము జేస్తివి. పదవి పొంగనే ప్రతిపక్షనేతగా సభకు రాకుంటా, సభలు పెట్టి గాయ్ గాయ్ చేయబడితివి. ఇగనైన అత్యాశకు పోయింద్రని ప్రజలను నిందచక, నీ అనుభవాన్ని ఈ కొత్త ప్రజా ప్రభుత్వానికి అందించు సారూ.



మిడివెల్లి సంతోష్,
సీనియర్ జర్నలిస్ట్

ప్రకటనల కోసం సంప్రదించండి
9848328698




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
16.03.2024
Follow :



సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల చానల్

JANAMSAKSHI TV


# లిక్కర్‌స్కాం కేసులో.. కవిత అరెస్టు



అరెస్టుకు ముందు పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న కవిత. చిత్రంలో కేటీఆర్, కేశవరావు

## తొలుత బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో ఈడీ సోదాలు.. అనంతరం అరెస్టు

### ఢిల్లీకి తరలింపు .. కవిత, ఆమె పీఏ ఫోన్లు స్వాధీనం

హైదరాబాద్‌(జనంసాక్షి): హైదరాబాద్‌: భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్‌ డైరెక్టర్‌ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సో దాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించా రు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ది ల్లీ మద్యం కేసులో అరెస్టు చేసినట్టు ఈడీ అధికారులు కవితకు ఇచ్చిన మెమోలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసినట్టు వెల్లడించారు. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీల మెమో ఇచ్చారు. కవితతో పాటు ఆమె భర్త అనిల్‌కు కూడా సమాచారం ఇచ్చామని, మనీ లాండరింగ్‌ చట్టం సెక్షన్‌ 3 కింద కవిత నేరానికి పాల్పడ్డారని ఈడీ వెల్లడించింది. శంషాబాద్‌ ఎయిర్‌ పోర్టుకు తరలిస్తుండగా.. కవిత భారాస శ్రేణులకు అభివాదం చేశారు. ఇలాంటి

మిగతా 4లో..

- అరెస్టు సమయంలో ఉద్రిక్తత .. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా భారాస కార్యకర్తల నినాదాలు
- ఈడీ దుందుడుకు చర్యపై న్యాయపోరాటం చేస్తాం
- సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్‌ పిటిషన్‌
- అరెస్ట్‌ సక్రమమే.. స్పష్టం చేసిన ఈడీ అధికారులు
- తప్పు చేయకపోతే భయమెందుకు?: కిషన్‌రెడ్డి

## పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ లబ్దికే అరెస్టు

ఖండించిన కేటీఆర్‌, హరీశ్‌ రావు ● నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు



హైదరాబాద్‌(జనంసాక్షి):కవిత అరెస్టు రాజకీయంగా తమపై కక్ష సాధింపు చర్యే అని బీఆర్‌ఎస్‌ నేత హరీశ్‌రావు అన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యకు నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా రేపు అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం సాయంత్రం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కవిత అరెస్టు రాజకీయంగా ప్రేరేపితమైనదే అని విమర్శించారు.ఏడాదిన్నర కింద కవితకు విట్‌నెస్‌ కింద ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారని.. ఇవాళ వచ్చి నిందితురాలు

మిగతా 4లో..



## 4% రిజర్వేషన్‌ కొనసాగిస్తాం



- ఇంటింటికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందిస్తాం
- అన్ని రంగాల్లో మైనారిటీలకు సముచిత స్థానం
- ఎల్బీ స్టేడియం ఇఫ్తార్‌ విందు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్‌(జనంసాక్షి):కాంగ్రెస్‌ హయాంలో ముస్లిం మైనారిటీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్‌ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్‌ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్‌ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. "ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌లు రద్దు చేయడం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌ షా వల్ల కాదు. రిజర్వేషన్లు అమలు జరిగేలా చూసే బాధ్యత మాది. మైనారిటీ స్కూళ్లకు భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసింది" అని రేవంత్‌ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ రెడ్డి, ఎంపీ అసదుద్దీన్‌, షబ్బీర్‌ అలీ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 4లో..

## ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- అటవీ, పర్యాటక శాఖలు సమన్వయంతో పని చేయాలి
- పర్యాటకులను ఆకట్టుకునేలా వైవిధ్య ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలి
- కవ్వాల్‌, అమ్రాబాద్‌ టైగర్‌ రిజర్వు ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు అవకాశాలను పరిశీలించాలి
- అటవీశాఖపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌ రెడ్డి

హైదరాబాద్‌(జనంసాక్షి):రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అటవీ, పర్యాటక శాఖలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌ రెడి ఆదేశించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా వైవిధ్య ప్రాంతాలను గుర్తించి రెండు విభాగాలు

మిగతా 4లో..

## ఎలక్టోరల్‌ బాండ్‌ వివరాలు సమగ్రంగా లేవు



- ఎస్‌బీఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి
- వెంటనే బాండ్ల నెంబర్లతో పాటు వివరాలు అందించండి
- ధర్మాసనం ఆదేశం.. విచారణను సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎలక్టోరల్‌ బాండ్స్‌ కేసులో ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో తమ ఆదేశాలు పాటించలేదంటూ ఎస్‌బిఐకి సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం నోటీసులు జారీచేసింది. బాండ్స్‌ వివరాలు వెల్లడించిన ఎస్‌బిఐ.. ఆ బాండ్స్‌ నెంబర్లను అందజేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్స్‌ నెంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికిచ్చారన్న విషయం తెలియడం లేదని రాజ్యాంగ ధర్మాసనం ఫైర్‌ అయ్యింది. అన్ని వివరాలను వెల్లడించాలని గతంలో ఇచ్చిన తీర్పులో వెల్లడించినా.. ఎస్‌బిఐ పట్టించుకోకపోవడంతో సీజేఐ డివై చంద్రచూడ్‌ ఆగ్రహం

మిగతా 4లో..

### ఎన్నికల బాండ్ల పథకం అతిపెద్ద కుంభకోణం

భాజపా అనుసరిస్తోన్న అవినీతి వ్యూహాలు బహిర్గతమవుతున్నాయి

సీబీఐతో విచారణ చేయించాలి

కాషాయపార్టీ ఖాతాలను నిలిపివేయాలి: కాంగ్రెస్‌ 4లో

## ఎలక్టోరోల్‌ బాండ్స్‌ @ నల్లధనమే!

(ఎండి. మునీర్‌, సీనియర్‌ జర్నలిస్ట్‌, విశ్లేషకులు)

సుప్రీం కోర్ట్‌ పేర్కొన్నట్లు ఎలక్టోరోల్‌ బాండ్స్‌ ద్వారా రాజకీయ పార్టీ లు చందా వసూలు చేయడం రాజ్యాంగ, చట్ట వ్యతిరేకమే!అంతే కాదు ఇది పక్కాగా చందాలు ఇచ్చిన వారు, దానికి బదులుగా అతిపెద్ద కాంటాక్ట్‌ లు పొందినట్లు, ఇందులో షెల్‌ కంపెనీ లు, గుర్తు తెలియని కంపెనీలు, కొందరు వ్యక్తులు కూడ ఉన్నట్లు, తేలిపోయింది. సుప్రీం కోర్ట్‌ ఆదేశం మేరకు వివరాలను ఎస్బిఐ ఈ నెల 14 న సాయంత్రం ఎన్నికల కమిషన్‌ వెబ్‌సైట్‌ లో ప్రతీ ఒక్కరూ చూసే విధంగా అప్లోడ్‌ చేయడం జరిగింది. కేంద్ర సర్కార్‌ అతిపెద్ద బ్లాక్‌ మని దారుల తో దోస్తానాను ఈ వివరాలు బయట పెడుతున్నాయి, అంటే

మిగతా 4లో..

## నేడు మోగనున్న ఎన్నికల నగారా




- లోక్‌సభ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు..
- షెడ్యూల్‌ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేడు మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు

న్యూఢిల్లీ(జనంసాక్షి):సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్‌ సిద్దంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్‌ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్‌ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్‌ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్‌ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్‌, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్‌ 11 నుంచి మే 19వ తేదీ

మిగతా 4లో..


## బీఎస్పీ,భారాసల మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

బీఎస్పీకి రెండు ఎంపీ స్థానాలు ● నాగర్‌కర్నూలు, హైదరాబాద్‌ కేటాయింపు

నాగర్‌కర్నూలు నుంచి ప్రవీణ్‌ కుమార్‌ పోటీ ● ఇరు పార్టీల అంగీకారంతో కేసీఆర్‌ ప్రకటన

హైదరాబాద్‌(జనంసాక్షి): పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బిఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్‌ఎస్‌ అధినేత కేసీఆర్‌ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్‌, హైదరాబాద్‌ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు

మిగతా 4లో..





## మల్కాజ్‌గిరిలో మోదీ రోడ్‌ షో..

హైదరాబాద్‌(జనంసాక్షి):తెలంగాణలో భాజపా విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోడ్‌షో నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో పాటు పలువురు భాజపా నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్‌ వరకు దాదాపు 1.2 కిలో మీటర్ల మేర సుమారు గంట సేపు ఈ యాత్ర కొనసాగింది. రోడ్‌షో అనంతరం ప్రధాని రాజ్‌భవన్‌కు వెళ్లారు. రాత్రికి అక్కడే బస చేస్తారు.కాగా రాష్ట్రంలో లోక్‌ సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచింది. అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అగ్రనేతలు ప్రచాబరిలోకి దిగారు. పదిరోజుల వ్యవధిలోనే తెలంగాణలో మరోసారి అడుగుపెట్టిన ప్రధాని మోదీ, నేటి నుంచి మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారం మొదలైంది.

మిగతా 4లో..



## కాంగ్రెస్‌లోకి పసునూరి దయాకర్‌?

### సీఎం రేవంత్‌ను కలిసిన బీఆర్‌ఎస్‌ ఎంపీ

హైదరాబాద్‌(జనంసాక్షి): బీఆర్‌ఎస్‌కు మరో ఎంపీ షాక్‌ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. వరంగల్‌ బీఆర్‌ఎస్‌ ఎంపీ పసునూరి దయాకర్‌ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డిని కలుసుకున్నారు. వరంగల్‌ సిట్టింగ్‌ ఎంపీగా ఉన్న పసునూరి, మరోసారి అదే సీటును ఆశించి భంగపడ్డారు. తిరిగి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఇటీవల వరంగల్‌ నేతలతో సమీక్ష నిర్వహించిన బీఆర్‌ఎస్‌ పార్టీ అధినేత కేసీఆర్‌.. ఎంపీ సీటును కడియం శ్రీహరి కూతురు కడియం

మిగతా 4లో..

## మాది ప్రజాప్రభుత్వం.. గడీల పాలన కాదు

ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం

సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్ననలు పొందాం

సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్‌(జనంసాక్షి): కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగం గా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్‌ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన

మిగతా 4లో..



## సీఏఏపై విచారణకు సుప్రీం ఓకే..

### 19న చేపట్టడానికి ధర్మాసనం అంగీకారం

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై స్టే విధించాలంటూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలైయ్యాయి. వాటిని విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. మార్చి 19న పిటీషన్లపై విచారణ జరపనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు ఆ చట్టం అమలును నిలిపివేయాలని

మిగతా 4లో..

## గాజాలో మళ్లీ దారుణం

ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు ● 20 మంది మృతి!.. 155 మందికి తీవ్రగాయాలు



గాజా(జనంసాక్షి): ఇజ్రాయెల్‌, హమాస్‌ యుద్ధానికి కేంద్రంగా మారిన గాజాలో మరో ఘోర ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆహారం కోసం వేచి చూస్తున్న సమూహంపై కాల్పులు జరిగినట్లు సీఎన్‌ఎన్‌ పేర్కొంది.ఈ ఘటనలో కనీసం 20 మంది మరణించారని తెలుస్తోంది. మరో 155 మంది తీవ్రంగా గాయపడ్డట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజాలోని అల్‌ షిఫా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యుడు మొహమ్మద్‌ ఘూబ్‌ వెల్లడించారు.ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. సరైన వసతులు, ఔషధాలు లేవని వెల్లడించింది. యుద్ధ ట్యాంకు లేదా శక్తిమంతమైన తుపాకులతో ఇజ్రాయెల్‌ సైనికులు దాడి చేసి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు అనుమానం వ్యక్తం చేసినట్లు సీఎన్‌ఎన్‌ తెలిపింది. గాజా ఉత్తర భాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని సివిల్‌ డిఫెన్స్‌ అధికార ప్రతినిధి మహమూద్‌ బసల్‌ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మానవతా సాయం కోసం వేచిచూస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని ఇజ్రాయెల్‌ లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు.ఫిబ్రవరి 29న సైతం గాజాలో ఇదే తరహాలో దాడి జరిగిన విషయం తెలిసిందే. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్

మిగతా 4లో..

## ధాన్యం తాజా టెండర్లతో పౌరసరఫరాల శాఖకు
# రూ.1,110.51 కోట్ల లాభం

ప్రజా ప్రభుత్వం చొరవతో భారీగా రాబడి

**హైదరాబాద్(జనంసాక్షి):**ఏడాది క్రితం అకాల వర్షాలతో తడిచిన ధాన్యం విక్రయాల్లో పౌరసరఫరాల శాఖకు రూ.వెయ్యి కోట్లకుపైగా నష్టం వాటిల్లేలా గత ప్రభుత్వం ప్రయత్నించింది. మెట్రిక్ టన్నుకు రూ.3 వేలకుపైగా తక్కువకు టెండర్ కట్టబెట్టినా కొనుగోలుదారులు ఆ మొత్తం కూడా చెల్లించేందుకు ఇష్టపడలేదు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ టెండర్లను రద్దు చేశారు. తాజాగా పిలిచిన టెండర్లలో గతం కన్నా ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.3 వేలు అదనంగా టెండర్లు దాఖలయ్యాయి. ఈ లెక్కన పౌరసరఫరాల శాఖకు రూ.1,110.51 కోట్లు అదనంగా సమకూరనుంది. కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) ప్రకారం మెట్రిక్ టన్ను ధాన్యం ధర రూ.20,600. గత ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచి మెట్రిక్ టన్నుకు రూ.17,015.19కు టెండర్లు ఖరారు చేశారు. ఆ లెక్కన 34.59 లక్షల మెట్రిక్ టన్నులకు పౌరసరఫరాల శాఖకు రూ.5,885.55 కోట్లు రావల్సి ఉంది. ఎమ్మెస్పీ ప్రకారం చూస్తే రూ.1,239.99 కోట్లు శాఖ నష్టపోయే పరిస్థితి. అంత తక్కువకే టెండర్లు దక్కించుకున్న కొనుగోలుదారులు ఆ మొత్తం చెల్లించేందుకూ ముందుకు రాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాత టెండర్లు రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలిచారు. తాజా టెండర్లలో మెట్రిక్ టన్నుకు రూ.20,225.67కు టెండర్ దాఖలైంది. పాత టెండర్‌తో పోలిస్తే ఇది ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.3,210.48 అదనం. ఈ లెక్కన మొత్తం 34.59 లక్షల మెట్రిక్ టన్నులకు తాజా టెండర్ ప్రకారం రూ.6,996.06 కోట్లు రాబడి సమకూరనుంది. పాత టెండర్ల రాబడితో పోలిస్తే ఇది రూ.1,110.51 కోట్లు అదనం.

## బీఎస్పీ,భారాసలమధ్య కుదిరిన సీట్ల సర్దుబాటు

ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే.

## గల్ఫ్‌లో ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ. 5 లక్షల సాయం

**వంద రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**

**జనంసాక్షి:**వంద రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గల్ఫ్ లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేసియాను అందించింది. ఇటీవల సౌదీలో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని బావుసాయిపేటకు చెందిన బొడ్డు బాబు మూడు నెలల కిందట బైరన్లో ప్రమాదవశాత్తూ చనిపోయాడు. బతుకుదెరువుకు గల్ఫ్? వెళ్లిన బాబు చనిపోవటంతో ఆ నిరుపేద కుటుంబానికి దిక్కులేకుండా పోయింది. వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లికి చెందిన 28 ఏళ్ల శశికుమార్ కూడా డిసెంబర్ నెలలో సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదంతో చనిపోయారు. పెద్దదిక్కును కోల్పోవటంతో ఆయన భార్య, పిల్లలు తల్లడిల్లిపోయారు. ఎలాగైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు ఇటీవలే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటీవలే ఆది శ్రీనివాస్ ఈ విషయాన్ని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే ఆ కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో వేములవాడ నియోజకవర్గానికి చెందిన శశికుమార్, బాబు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## సీఏఏపై విచారణకు సుప్రీం ఓకే..

కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది.సీఏఏ అమలుపై కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

# లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు

అణ చివేతలు ఎన్ని జరిగినా పోరాడుతామన్నారు. పార్టీ శ్రేణులు బలంగా మనోధైర్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. **సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్ పిటిషన్**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు తిరుగుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దూకుడు పెంచారు. ఇందులు ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారు. అనంతరం ఎయిర్ట్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. ఈడీ అధికారులు తనను అరెస్ట్ చేయడంపై సవాలు చేస్తూ ఆమె శనివారం సుప్రీం కోర్టులో ఛాలెంజ్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్లేముందు ఆమె బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు. చట్టంపై తనకు నమ్మకం ఉందని, న్యాయస్థానంలో తాను గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. కవిత అరెస్ట్‌తో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున ఆమె ఇంటికి తరలివచ్చారు. బీజేపీపై ఆరోపనలు చేస్తూ నినాదాలు చేశారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వెళ్లే ముందు కవిత కొడుకు ధైర్యం చెప్పారు. అలాగే భర్త సైతం కవితను ధైర్యం చెప్పారు. ఈ కేసులో ఎన్ని అడ్డంకులు ఎదురైనా భయపడేది లేదని, కోర్టులో తనకు న్యాయం జరుగుతుందని ఆమె ధీమా వ్యక్తం చేస్తూ కారులో బయలుదేరి శంషాబాద్ ఎయిర్‌ఫోర్టకు బయలుదేరారు. కాగా, కవితకు నేడు ఢిల్లీలో వైద్య పరీక్షలు చేసిన అనంతరం కోర్టులో హాజరు పర్చనున్నారు. అయితే శంషాబాద్ ఎయిర్ట్ నుంచి బయలుదేరిన కవిత నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకోనున్నారు. రాత్రి ఈడీ కార్యాలయాంలో కవిత ఉండనున్నారు. శనివారం వైద్య పరీక్షల అనంతరం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరు పర్చనుంది ఈడీ.

ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఇంట్లోకి వెళ్లిన హరీష్ రావు, కేటీఆర్ అధికారులతో వాదనకు దిగారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు తెలిపి ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారంటూ నిలదీశారు. అధికారులు కోర్టుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ – పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు.

ఇన్నాళ్లు విచారణకు కవిత సహకరించలేదు: కిషన్‌రెడ్డి

భారాస ఎమ్మెల్సీ కవిత ఇంట్లో ఈడీ సోదాలపై కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. నేరం చేయనప్పుడు కవితకు భయమెందుకని ప్రశ్నించారు.

## ఎలక్టోరల్ బాండ్ వివరాలు సమగ్రంగా లేవు

వ్యక్తం చేశారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం. అప్పటిలోగా ఎస్‌బిఐ వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, సీల్డ్ కవర్‌లో గతంలో ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు.. సీల్డ్ కవర్‌లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో శనివారం సాయంత్రం 5గంటలకల్లా ఉంచాలని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘానికి అందించిన వివరాలు సరిగా లేవని అసహనం వ్యక్తం చేసింది. అన్ని వివరాలు చెప్పాలని గతంలో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసినా.. అందుకు విరుద్ధంగా వ్యవహరించా రన్నారు సీజేఐ చంద్రచూడ్. ఈ నెల 18లోగా అన్ని వివరాలు ఈసీకి ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించారు. మరోవైపు గతంలో సీల్డ్ కవర్ లో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని సూచించింది సుప్రీంకోర్టు. సీల్డ్ కవర్ లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ తన వెబ్ సైట్ లో రేపు సాయంత్రం 5 గంటల వరకు ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈలోగా తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించింది.

## మల్కాజ్‌గిరిలో మోదీ రోడ్ షో

పార్లమెంట్ ఎన్నికల మలివిడత ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి విచ్చేసిన మోదీకి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఇటీవల మరికొంతమంది బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.ప్ర పర్యటన నిమిత్తం కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని, అక్కడ నుంచి నేరుగా రోడ్డు మార్గంలో మల్కాజిగిరి చేరుకున్నారు. నియోజకవర్గ పరిధిలో బీజేపీ విజయాన్ని కాంక్షిస్తూ మోదీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఈటల రాజే?ందర్? సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర సాగిన భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరయ్యారు. అశేష జనవాహినితో రోడ్లన్నీ కాషాయమయంగా మారాయి. దీంతో సర్వత్రా మోదీ నామజపంతో మల్కాజిగిరి ఒక్కసారిగా మార్మోగింది.అనంతరం రాజ్‌భవన్‌కు ప్రధాని పయనమయ్యారు. కాగా నేడు నాగర్‌కర్నూల్‌లో జరగనున్న బహిరంగ సభకు ప్రధాని పాల్గొంటారు. ఇది నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ పార్లమెంట్ స్థానాలు లక్ష్యంగా జరగనుంది.

## ఎన్నికల బాండ్ల పథకం అతిపెద్ద కుంభకోణం

**ఢిల్లీ(జనంసాక్షి):**ఎన్నికల సంఘం బయటపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలు.. భాజపా అనుసరిస్తోన్న అవినీతి వ్యూహాలను బహిర్గతం చేస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది.స్వతంత్ర భారతంలో ఇది అతిపెద్ద కుంభకోణమని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేయించాలని డిమాండ్ చేసింది. అప్పటివరకు కాషాయ పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయాలని పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ స్పందిస్తూ.. ఎన్నికల బాండ్ల ముసుగులో చోటుచేసుకున్న అవినీతి కార్యకలాపాలపై న్యాయస్థానం నియమించిన అధికారులతో విచారణ జరిపించాలన్నారు.'అవినీతికి పాల్పడం, పాల్పడనివ్వం.. అని ప్రధాని చెబుతారు. కానీ, ఎన్నికల బాండ్ల పేరుతో భాజపా నిధులను ఎలా సేకరిస్తోందనే విషయం సుప్రీంకోర్టు బయటపెట్టింది. భాజపా 50శాతం విరాళాలు పొందగా, కాంగ్రెస్‌కు 11శాతం వచ్చినట్లు ఎస్‌బీఐ ఇచ్చిన సమాచారంతో వెల్లడైంది. బడా వ్యాపారవేత్తలు అంత మొత్తంలో ఆ పార్టీకి నిధులు ఎలా సమకూర్చారు? విరాళాలు ఇచ్చిన వారిలో ఎక్కువగా ఈడీ, ఐటీల దాడులను ఎదుర్కొన్నవారే' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను నిలిపివేయడాన్ని ప్రస్తావిస్తూ.. ఎన్నికలకు తాము ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పేరుతో భాజపా రూ.కోట్లు సేకరించిందని, వారికి రూ.6000 కోట్లు విరాళంగా రావడం అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. వీటిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని అప్పటివరకు భాజపా బ్యాంకు ఖాతాలను నిలిపివేయాలన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ లబ్ధికే అరెస్టు:హరీశ్

కింద అరెస్టు చేస్తున్నామని చెబుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాదిన్నరకాలంగా ఏం చేశారని ఈడీ అధికారులను ప్రశ్నించారు. రేపు పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా.. ఇవాళ అరెస్టు చేయడమంటే.. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిందని విమర్శించారు. దీన్ని తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. ఈ కుట్రలకు రేపు ప్రజాక్షేత్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## నేడు మోగనున్న ఎన్నికల నగరా

వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్–మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## 'కొత్త ఈసీల నియామకాలపై స్టే విధించలేం': సుప్రీం

**ఢిల్లీ(జనంసాక్షి):** పదవీ విరమణ చేసిన మాజీ ఉన్నతాధికారులు జ్ఞానేష్‌కుమార్, సుఖ్బీర్‌సింగ్ సంధు కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా ఎంపికైన సంగతి తెలిసిందే. వారి నియామకాన్ని తాత్కాలికంగా నిలిపివేసేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు నిరాకరించింది.ఎన్నికల సంఘం(ఈసీ)లో ఖాళీ అయిన రెండు కమిషనర్ పోస్టుల భర్తీకి ఎంపిక కమిటీలో సీజేఐను మినహాయించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కొత్త కమిషనర్ల నియామకాన్ని 'ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం–2023' ప్రకారం చేపట్టకుండా కేంద్రాన్ని అడ్డుకోవాలని పిటిషనర్లు కోరారు. దీనిపై వచ్చేవారం (మార్చి 21న) విచారణ జరుపుతామని వెల్లడించింది. గత డిసెంబర్‌లో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఎంపిక కమిటీలో సీజేఐకు బదులుగా ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి.ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ ఈనెల 8న రాజీనామా చేయడం, మరో కమిషనర్ అనూప్‌చంద్ర పాండే కాలపరిమితి ఫిబ్రవరి 14న ముగిసింది

### గాజా మళ్లీ దారుణం

వైమానిక దాడి జరపటంతో పాటు కాల్పులకు దిగడంతో 104 మంది మరణించారు. 760 మంది గాయపడ్డారు. తొలుత వైమానిక దాడి జరిపిన ఇజ్రాయెల్ సైన్యం ఆ తరువాత ట్రక్కులవద్ద ఆహార పదార్థాల కోసం ఎగబడిన వారిపై కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.మరోవైపు దాదాపు 200 టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీ నౌక బయలుదేరినట్లు ఎన్‌జీఓ వరల్డ్ కిచెన్ సెంటర్ తెలిపింది. దాదాపు 60 గంటల్లో అది గాజాకు చేరుకుంటుందని పేర్కొంది.

# ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

సంయుక్తంగా ప్రాజెక్టుల ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం చెప్పారు. అటవీ అందాలు, వన్య ప్రాణులు, వలస వచ్చే విదేశీ పక్షులు, విభిన్న జీవ వైవిధ్యమున్న ప్రాంతాలు, హెరిటేజ్ ప్రదేశాలు, సంస్కృతికి అద్దం పట్టే వాటిని గుర్తించి అభివృద్ధి చేయాలని తెలిపారు.రాష్ట్రంలో అడవు లతో ముడిపడి ఉన్న ప్రకృతి అందాలను, పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించేలా కృషి చేయాలని అవసరమైతే ప్రత్యేకంగా కన్సెల్టెన్సీలను నియమించి ప్రతిపాదనలు తయారు చేయించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో కవ్వాల్, దక్షిణ తెలంగాణ వైపు అమ్రాబాద్ టైగర్ రిజర్వు ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. వన్య ప్రాణులకు హాని కలిగించకుండా ప్రత్యేక పర్యాటక విధానం తయారు చేయాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లోనే పర్యాటకులు విడిది చేసేలా ఉన్న ప్రాజెక్టులను అధ్యయనం చేసి, అక్కడ అనుసరిస్తున్న రక్షణ, భద్రత చర్యలను రాష్ట్రంలోనూ అమలయ్యేలా చూడాలని చెప్పారు. సచివాలయంలో అటవీ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు కాలుష్య నిబంధనలు, ప్రమాణాలను పాటించే పరిశ్రమలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి ఏడాది పర్యావరణ దినోత్సవం లాంటి సందర్భాన్ని పురస్కరించుకొని జీరో పొల్యూషన్ పాటించే సంస్థలకు ప్రశంసా పత్రాలను అందించాలని చెప్పారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం నగరాలకు అందుబాటులో ఉండేలా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలు, అనువైన ప్రాంతాలను పరిశీలించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించి ప్లాస్టిక్ తయారు చేసే పరిశ్రమలకు నోటీసులు ఇచ్చి భారీగా జరిమానాలు విధించాలని చెప్పారు.రాష్ట్రానికి మంజూరైన 81 మంది ఐఎఫ్ఎస్ పోస్టుల్లో ప్రస్తుతం 55 మంది మాత్రమే ఉన్నారని, మిగతా 26 ఐఎఫ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమావేశంలో చర్చ జరిగింది. ఖాళీలు లేకుండా సరిపడే సంఖ్యలో ఐఎఫ్ఎస్‌లను కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని నర్సరీల్లో సుమారు 22 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించగా జూన్‌లో వర్షాకాలం ఆరంభంలో వీటిని నాటేందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అడవుల్లో చెట్ల నరికివేతతో ఖాళీ అయిన ప్రాంతాల్లో మొక్కలు పెంచాలని, అవసరమైతే అక్కడే బోర్లు వేయించి నీరు అందేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆక్రమణకు గురవుతున్న అటవీ భూముల చుట్టూ ప్రహరీగోడ లేదా ఫెన్సింగ్ వేసి కాపాడేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే కాంపా నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎలక్టోరోల్ బాండ్స్ @ నల్లధనమే!

అతిషయోక్తి కాదు!ఒక 20 కంపెనీలు ఇందులో వంద కోట్ల దాకా బాండ్లను కొనుగోలు చేయగా ఇందులో 12 కంపెనీల మీద సిబిఐ, ఐటి కేసులు పెట్టారు. చందా తర్వాత అంతా ఓకే అయిపోయింది. అవినీతి, కుంభకోణాల రాజకీయ నాయకుడు బీజేపీ లో చేరినంక మొత్తం శుద్ధ పూస అయిపోయినట్టు!కంపెనీలు చందాలు ఇస్తే అంతా సమసి పోతాయి. పైగా మంచి కాంటాక్ట్ లు సైతం లభిస్తాయి. లాభిస్తాయి!బాండ్స్ ద్వారా బీజేపీ కి 6500 కోట్లు, కాంగ్రెస్ కు 1400 కోట్లు, బిఆర్ఎస్ కు 1200 కోట్లు, టిఎంసి కి 1600 కోట్లు, బిజు జనతా దళ్ కు 777 కోట్ల రూపాయలు చందా లభించినట్లు వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదంతా అక్రమమే, చట్ట విరుద్ధమే!అని కోర్ట్ పేర్కొన్నప్పుడు, ఈ మొత్తం సంగతి ఏం చేస్తారు! చూడాలి!

**బోఫోర్స్ కు తీసిపోని అవినీతి!**

సుప్రీం కోర్ట్ నిర్ణయం, ఆదేశం వల్ల వెలుగు చూసిన స్కాం ఇపుడు దేశంలో పవర్ ను మార్చే స్థితికి జనం లో చైతన్యం తెస్తుందా? మాజీ ప్రధాని వీపీ సింగ్ బోఫర్స్ స్కాం ను వెలికి తీశారు.అదో సంచలనం, అప్పుడే ఆ దెబ్బకు కేంద్రంలో కాంగ్రెస్ పవర్ కోల్పోయింది. వీపీ సింగ్ ప్రధాని అయ్యారు. ఇప్పుడు ఈ ఎలక్ట్రోల్ బాండ్స్ స్కాం కూడ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల మీద ప్రభావం చూపే పరిస్థితి కనిపిస్తున్నది. ఒక లాటరీ నడిపే వాడి కొడుకు బీజేపీ లో చేరిపోతాడు. ఎవరెవరో మాజీ జస్టిస్ లు, ఐపీఎస్ లు, ఐఎఎస్ లు చేరుతారు.మంచి మంచి పదవులు కొట్టేస్తారు. ఏజెన్సీ లు, ప్రభుత్వం కలిసి పని చేస్తున్న కాలం ఇది! ఇక బాండ్స్ బండారం గురించి మాట్లాడుకుంటే 14000 దాకా ఒక కోటి చొప్పున బాండ్స్ అమ్ముడు పోయాయి.10 లక్షల విలువ గలవి అందులో 18000 దాకా ఉంటాయి.మేఘా ఇంజనీరింగ్ 2023,ఏప్రిల్ లో 140 కోట్ల బాండ్స్ తో బీజేపీ కి చందా ఇస్తుంది. మే నెల లో మేఘా కు 14,400 కోట్ల కాంట్రాక్టు దక్కుతుంది. మరోవైపు జిందాల్ స్టీల్ అక్టోబర్ 7 న 10 కోట్ల బాండ్స్ ద్వారా చందా ఇస్తాడు, వెంటనే ఆ కంపెనీ కి వేల కోట్ల కోల్ మైన్స్ దక్కుతాయి.ఇలాంటివి బోలెడు ఉన్నాయి అనుకోండి.మొత్తం 57 కంపెనీలకు ఐటి నోటీసులు ఇచ్చారు. సిబిఐ విచారణలు, కేసులు ఉంటాయి. అయినా ఇందులో వీరు చందాలు ఇచ్చినపుడు వారికి కాంట్రాక్టు లు కూడ దక్కాయి.

**కాళేశ్వరం బాగోతం!**

తెలంగాణ లోని కాళేశ్వరం బాగోతం కూడ అంతే! దీని అవినీతి ఇప్పుడు వెలుగు చూసింది!60 శాతం ఇలాంటి కంపెనీల నెట్ వర్త్ పెరుగడం విశేషం! దేశం విడిచి పారిపోయిన 22 కంపెనీ లు ఇందులో ఉండడం విశేషం! వీరు భారీ ఫండింగ్ చేసిన పరిస్థితి ఉన్నది! నిజానికి 2014 లో అధికారం లోకి వచ్చిన బీజేపీ, పీఎం మోడీ నల్ల ధనం బయటకు తీయడానికి సిట్ ఏర్పాటు చేశారు. పెద్ద నోట్ల రద్దు ఇందుకే అన్నారు. ఏది జరుగలేదు. నోట్ల రద్దు నిర్ణయం వేలాది చిన్న వ్యాపారుల ఆత్మ హత్య లకు కారణం అయింది. జీవితాలు అతలా కుతలం అయ్యాయి. బ్లాక్ మనీ పెరిగింది. దేశం వదిలి ఫరార్ అయిన వారి పేరిట, బినామీల పేరిట స్విస్ బ్యాంకు ఖాతాల్లో డబ్బు పెరిగింది. షెల్ కంపెనీల నుంచి, గుర్తు తెలియని కంపెనీల నుంచి ఫండింగ్, ఇక్కడ ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా ఫండ్స్ ఇవ్వడం మొదలు అయిన నాటి నుంచి పెరిగింది.అడిగే వారు లేరు.

**వ్యక్తిగతంగా 30 కోట్ల దాకా!**

కొంతమంది వ్యక్తులు కూడ 6 నుంచి 30 కోట్ల రూపాయల దాకా బాండ్స్ కొనుగోలు చేసి బీజేపీ కి ఎక్కువ మొత్తంలో, ఇతర పార్టీ లకు తక్కువ ఫండింగ్ చేశారు. గుర్తుతెలియని ఫండింగ్ చేసిన ఆ కంపెనీ లు ఎవరివి? ఎవరు నడుపుతున్నారు? ఈ వివరాలు కూడ బట్ట బయలు కావాల్సి ఉంది. అనిత హేమంత్, జోషి, రాజేష్ ల పేరిట 6 నుంచి 13 కోట్ల బాండ్స్ తీసుకున్నారు. రాహుల్ బాటీయా అనే పేరిట 30 కోట్ల బాండ్స్ తీసుకుని ఫండింగ్ చేసిన లెక్క ఉంది. ఇలా వ్యక్తులు కూడ రాజకీయ పార్టీ లకు, ముఖ్యంగా బీజేపీ కి ఫండింగ్ చేసిన వీరు అంతా ఎవరు? ఫండింగ్ కు బదులుగా ప్రభుత్వం నుంచి వీరు పొందిన కాంట్రాక్టు లు, పనులు ఏమిటి? ఎంత ప్రయోజనం వారికి కలిగింది.

**కార్పొరేట్‌లకు మాఫీ! అన్నదాతలకు?**

ఇందులో రుణాలు తీసుకుని బ్యాంకులకు ఎగొట్టిన వారు, ఋణం మాఫీ పొందిన వారు ఎంతమంది? ఉన్నారు? కార్పొరేట్ లు, పొలిటికల్ కార్పొరేట్ లు మాఫీ పొందిన 16 లక్షల కోట్ల బదులు, చందాలు ఎంత ఇచ్చారు?రైతులు ఋణ మాఫీ కోరితే వారి మీద స్మోక్ బాంబులు వేస్తారు. రబ్బర్ బుల్లెట్లు ప్రయోగిస్తారు. కార్పొరేట్ లకు లక్షల కోట్లు మాఫీ చేస్తారు. ఎన్నికల చందాలు తీసుకుని, ఎయిర్ పోర్టులు, పోర్టు లు, రైల్వే స్టేషన్లు అప్ప చెబుతారు. ప్రభుత్వ రంగం లోని పరిశ్రమలను అమ్మేస్తారు!ప్రభుత్వం చేతిలోనే ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని తీసుకుంటారు. కోర్ట్ నిర్ణయాలను, ఆదేశాలను పార్లమెంట్ లో ఉన్న బలం తో తమకు అనుకూలంగా మార్చి వేస్తారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం నే మార్చేస్తారని బీజేపీ కర్ణాటక ఎంపీ హెగ్డే పేర్కొంటాడు!ఇక నిర్ణయం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుకు సంబంధించి తీసుకోవాల్సింది, బుద్ది జీవులే! ఆజ్ నహీతో కల్ బిల్ కుల్ భి నహీ!

## మాది ప్రజాప్రభుత్వం..గడీల పాలన కాదు

వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండెమ్‌గా చెప్పుకుంటున్నారు.

## యడియూరప్పపై పోక్సో కేసు

### సీఐడీకి అప్పగింత

**బెంగళూరు(జనంసాక్షి):** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్.యడియూరప్ప (81)పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతున్నాయి.ఆయనపై నమోదైన పోక్సో కేసును తుదుపరి దర్యాప్తు నిమిత్తం క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేశారు. బెంగళూరు పోలీసులకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అలోక్‌మోహన్ ఈమేరకు సమాచారం అందించారు. తనపై వచ్చిన ఆరోపణలను యడియూరప్ప ఖండించారు. "ఆ బాలిక, ఆమె తల్లి కొద్దిరోజుల క్రితం నన్ను కలిసేందుకు వచ్చారు. మోసం కేసులో సాయం చేయమని కోరారు. దాని గురించి బాలికతో మాట్లాడుతుంటే ఆమె ఏదీ సరిగా చెప్పలేదు. అప్పుడే ఆమె మానసిక స్థితిపై నాకు అనుమానం వచ్చింది. అయినా సరే పోలీసులను పిలిపించి వారికి అవసరమైన సాయం చేయమని చెప్పా. ఆర్థికంగా ఉపయోగపడుతుందని కొంత డబ్బు కూడా ఇచ్చా. ఇప్పుడు తిరిగి వాళ్లు నాపైనే ఫిర్యాదు చేశారు. ఇవన్నీ నిరాధార ఆరోపణలు" అని వెల్లడించారు. ఎన్నికల ముందు ఈ కేసు నమోదవడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారు గతంలోనూ పలువురిపై ఇలాంటి ఆరోపణలు చేశారని ఆయన కార్యాలయం వెల్లడించింది. ఇప్పటివరకు 53 ఫిర్యాదులు చేశారంటూ ఆ జాబితాను విడుదల చేసింది.

## కాంగ్రెస్‌లోకి పసునూరి దయాకర్?

కావ్యకు కేటాయించారు. తనకు మరోసారి వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరినప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోవడంపై పసునూరి దయాకర్ అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. దీంతో ఆయన బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమనే చర్చ జరుగుతోంది.

## బీఎస్పీ, బీఆర్ఎస్ కూటమి

# విజయం ఖాయం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనువుతా



**నాగర్‌కర్నూల్, మార్చి 15 (జనంసాక్షి) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి విజయం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్‌లోని సాయి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ 90 వ జయంతి సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని విమర్శించారు. మోదీ పాలనలో దేశంలోని సంపద అంతా కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారాని విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దోపిడీ పార్టీలని ఆరోపించారు. కేంద్రంలో బడే భాయ్ మోదీ అయితే రాష్ట్రంలో చోటే భాయ్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనారిటీలకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందిస్తున్నాయని విమర్శించారు. పేద వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతితో కేసీఆర్ చేతులు కలిపారని తెలిపారు. బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి రాజ్యాంగాన్ని రక్షించే లౌకిక కూటమిగా అభివర్ణించారు. బీఎస్పీ కుమారి మాయావతి ఆశీర్వాదంతో బీఆర్ఎస్, బీఎస్పీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బరిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు బీఎస్పీకి ఓటేసి ఆశీర్వదించి,భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని కోరారు.

# బ్రాహ్మణవెల్లంలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తా

- సొంత గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రూ.67 కోట్లతో నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన



**నల్లగొండ బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి) :** బ్రాహ్మణ వెల్లంలను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమా ట్రోఫీ గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బ్రాహ్మణ వెల్లంల నుండి చిట్యాల వరకు 67 కోట్ల నిధులతో నాలుగు లైన్ల రహదారి రహదారి విస్తరణ పనులకు రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి వెంక రెడ్డి మాట్లాడుతూ మంత్రి అయిన తర్వాత అభివృద్ధి పనులకు తన సొంత గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నల్గొండ జిల్లాలో బ్రహ్మణవెల్లంల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మొదటిగా శంకుస్థాపన చేశారు. కవిత గల్లిలో బతుకమ్మ ఆడుతూ ఢిల్లీలో లిక్కర్ అమ్ముతుందని విమర్శించారు. ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి నేరవేరుస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కెసిఆర్ బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టును 10 సంవత్సరాల్లో పూర్తి చేయకుండా కాలయాపన చేశారని దుయ్యబట్టారు. ఈ వర్ష కాలం వచ్చేనాటికి బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ను పూర్తి చేసుకుందామన్నారు. ఆరు నెలలో డబుల్ రోడ్డు పనులను పూర్తి చేసి అగ్రభాగంలో ఉంచుతానని పేర్కొన్నారు. నన్ను రాజకీయంగా బ్రాహ్మణవెల్లంల గ్రామం తన బలం, బలమని చెప్పారు. తాను పుట్టిన తన సొంత గ్రామానికి ఎంత చేసినా తక్కువేనన్నారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసానిచ్చారు. గ్రామ అభివృద్ధికి యువ ఎమ్మెల్యే వీరేశం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉంటుందని పేర్కొన్నారు. గతం ప్రభుత్వంలో పని చేసిన మాజీ ఎమ్మెల్యే వార్డు మెంబర్ కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు కరువయ్యాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి పేరు మీద లైబ్రరీని నిర్మిస్తామన్నారు. ముప్పై సంవత్సరాలలో రాజకీయంగా, వ్యక్తిగతంగా, ఎలాంటి తప్పు చేయలేదు ఆవేదన చెందారు. బ్రాహ్మణ వెల్లంల గ్రామాన్ని సోలార్ గ్రామం ప్రాజెక్టుగా ఎంపిక చేశామని వెలిబుచ్చారు. ప్రతి ఒక్క మహిళల సంఘానికి కోటి రూపాయలను అందజేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు గా నిలబడాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఈ జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అనేక నిధులు తీసుకువస్తున్న మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. 67 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందడం సంతోషకరమన్నారు. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు అధిక నిధులు హెచ్చించి పూర్తి చేసుకుందామని గ్రామస్తులను కోరారు. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. నార్కెట్‌పల్లి డిపోను పున ప్రారంభం చేయాలని మంత్రిని కోరారు. మండలం లోని వివిధ గ్రామాల్లో రోడ్ల విస్తరణకు నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం గ్రామస్తుల తో కలిసి భోజనం చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రపతికి ఘనస్వాగతం



- రిసీవ్ చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళ సై సౌందర రాజన్

**శంషాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** శంషాబాద్ చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకి శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులు తదితరులు సాదర స్వాగతం పలికారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన చేగుర్ సమీపంలో ఖానా ఆశ్రమంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పాల్గొననున్నారు.

# కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుపుతాం

- మెడికల్ కాలేజ్ ను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం
- అన్ని వసతులు కల్పిస్తాం
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- 150 కోట్ల అంచనా వ్యయంతో మెడికల్ కాలేజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన





**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 ( జనం సాక్షి) :** తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ఎమ్మెల్యేల సహకారంతో అగ్రభాగాన నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎనిమిది మంది ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. గతంలో జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని తాను పోరాటం చేశానని పేర్కొన్నారు. అనంతరం సర్కారు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిందని రాజకీయాల కతీతంగా మెడికల్ కాలేజ్ ను తీర్చిదిద్దుతామని అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్య వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని విద్యాపరంగా కరీంనగర్ జిల్లాను ముందుంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, కొత్తపెల్లి మున్సిపాలిటీ చైర్మన్ రుద్ర రాజు, ఎంపీపీ పిల్లి శ్రీలత, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ (సాయి నగర్)లో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పంటలకు విద్యుత్తును అంతరాయం లేకుండా అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డిఓ కె మహేశ్వర్, ఎంపీపీ పిల్లి శ్రీలత, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే కాలం బీఆర్ఎస్‌దే..

- దేశంలోనే బలమైన పార్టీ బీఆర్ఎస్
- ప్రతి పక్షంలో బీఆర్ఎస్ ఉంటేనే ప్రజలకు మేలు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**రామగుండం, మార్చి 15, (జనం సాక్షి):** ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికి. రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.రామగుండం పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన.బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే ఎంపీ ఎన్నికలలో ముందుకు వెళ్లే విధానం, చేపట్టబోయే ప్రచారం, ప్రణాళికలు తదితర విషయాలపై కార్యకర్థలకు దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజా పాలనమీద అధిక దృష్టి పెట్టి, పార్టీమీద ద్రుష్టి పెట్టకపోవటం, కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం బీఆర్ఎస్ మీది చేసిన అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మటం ఓటమికి కారణమని, దేశంలోనే బలమైన పార్టీ బీఆర్ఎస్ అని, అనేక వినూత్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే బలమైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎంపి గా గెలువాలని అన్నారు. పార్టీ నుండి అధికార దాహం ఉన్నవారే విడిపోతున్నారని నిజమైన ఉద్యమకారులు పార్టీకి అండగా ఉంటున్నారని. బీఆర్ఎస్ నుండి వెళ్లిన వారు ఎటు కాకుండా పోతారని అన్నారు. ఎంపి అభ్యర్థిగా వస్తున్న గోమాస శ్రీనివాస్‌కు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని, వివేక్ వెంకటస్వామి, ఆయన కుమారుడు వంశీకి టికెట్ కోసం తాపత్రయ పడుతున్నాడని వీరిద్దరూ వారి ఆస్తులను కాపాడుకునుటానికే వస్తున్నారని, వివేక్ వెంకట స్వామి అవసరం కోసం ఎన్ని పార్టీలైన మారుతాడని విమర్శించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అందించటంలో విఫలమయిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలతో ఆటో డ్రైవర్లు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శిస్తున్నవారిని రేవంత్ రెడ్డి టార్గెట్ చేసి వేదిస్తున్నాడని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేసి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, ముదాం శ్రీనివాస్, జడ్పీటీసీ అముల నారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపెల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, నడిపెల్లి మురళీధర్ రావు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయోగశాలలతో సృజనాత్మకత వెలుగులోకి..





**మన్సూరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** విద్యార్థులలోని దాగివున్న సృజనాత్మకతను వెలుగు తీయుటకు ప్రయోగశాలలో ఎంతో ఉపయోగపడ తాయని మనసురాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో ఓటాస్ గ్లోబల్ సంస్థ, సమర్థ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నూతన సైన్స్ ప్రయోగాశాల పరికరాలను అందజేసి ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలని విద్యార్థులకు చేశారు. విద్యార్థులు ఆసక్తితో చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురు విద్యార్థులను తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వోటాస్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు మరియు సమర్థం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ప్రతాపరెడ్డి, వి సాయిరెడ్డి, సిద్ధి లింగం తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేని ఆస్తులు అమ్ముతున్నట్టు మోసం

- కటాకటాలు పాలైన హెడ్ కానిస్టేబుల్

**వరంగల్ బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) :** లేని ఆస్తులను అమ్ముతున్నట్లుగా నమ్మించి డబ్బులు, బంగారాన్ని తీసుకోని ముఖం చాటేసి మోసం చేసిన ఘరానా హెడ్ కానిస్టేబుల్ చివరికి కటాకటాలు పాలైనాడు.ఈ అరెస్టు కు సంబందించి సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి వివరాలను వెల్లడించారు. భూపాల్ పల్లి జిల్లా అర్మడ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యం.డి ఖాసీం తన భార్య సహీదాతో కల్సి ధర్మసాగర్ మండలం, ముల్కలపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు ఓదెల్ల లక్ష్మీ ని 2019 సంవత్సరంలో నిందితులు ఇద్దరు కల్సి గోపాల్ పూర్, భద్రకాళి కాలనీ లో ని ఓ గృహన్ని చూపించి ఇది తమ గృహమే అని నమ్మించి నిందితులైన దంపతులు బాధితురాలి నుండి యాభై వేల రూపాయలు అడ్వాన్సుగా తీసుకోని,కొద్ది రోజుల అనంతరం మరో మూడు లక్షల యాభై వేల రూపాయలను డబ్బును బాధితురాలి బ్యాంక్ ఖాతా పొందారు. కొద్ది రోజులు తర్వాత బాధితురాలికి నిజం తెలిసి హెడ్ కానిస్టేబుల్ ఖాసీంను తన డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా గత కొద్ది సంవత్సరాలు బాధితురాలు బ్రతిమాలిన హెడ్ కానిస్టేబుల్, అతని భార్య బాధితురాలికి డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో సదరు బాధితురాలు ప్రజవాణి లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన సిపి హెడ్ కానిస్టేబుల్, అతని భార్య పై చట్టపరమైన తీసుకోవాలిసిందిగా సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సిపి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘరానా దంపతులపై కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు ముందుగా నిందితుడైనా హెడ్ కానిస్టేబుల్ ను అదుపులోకి తీసుకోని విచారించారు. ఈ విచారణ లో ఈ ఘరానా దంపతులు మరో ఐదు కేసుల్లో లేని అస్తులను చూపించి మరో ఐదుగురు బాధితుల నుండి కిలాడీ దంపతులు మొత్తం ఒక కోటి 94 లక్షల పదివేల రూపాయలతో పాటు 25 లక్షల రూపాయల విలువ గల 430గ్రాముల బంగారాన్ని తీసుకోని బాధితులను మోసం చేసిన సంఘటనలలో నిందితులపై గతంలో హనుమకొండ, మీల్స్ కాలనీ, కాజీపేట్, సుబేదారి, ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదయినట్లుగా నిందితుడైన హెడ్ కానిస్టేబుల్ ఖాసీం పోలీస్ విచారణ వెల్లడించాడని, విచారణ అనంతరం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించ్చినట్లుగా సుబేదారి ఇన్స్ స్పెక్టర్ తెలిపారు.

# ఈ ఏడాది రూ.37 వేలకోట్లకు సింగరేణి టర్నోవర్!

- గత ఆర్థిక సంవత్సరం పై 12 శాతం వృద్ధి
- ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా
- సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి
- ఇకపై రోజుకు 2 లక్షల 45 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా!

(ప్రత్యేక ప్రతినిధి - జనం సాక్షి)



సింగరేణి సంస్థ ఈ నెలతో ముగియనున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా రూ. 37 వేల కోట్ల కు పైగా అమ్మకాలను సాధించబోతుంది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 33 వేల కోట్ల రూపాయల టర్నోవర్ కన్నా ఇది 12 శాతం అధికమని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఇందులో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.32,500 కోట్లు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.4,500 కోట్ల టర్నోవర్ను సాధించనున్నట్లు వెల్లడించారు. దేశంలో నవరత్న కంపెనీల కన్నా మిన్నగా సింగరేణి అద్భుత పనితీరును కనబరించిందన్నారు. గత ఏడాది సాధించిన 33 వేల కోట్ల టర్నోవర్ను గత నెల చివరి(ఫిబ్రవరి) నాటికే సాధించడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరంలో 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని నిర్ణయించామని, ఈ దిశగా అన్ని ఏరియాలు రోజువారీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నాయని, వార్షిక లక్ష్య సాధన దిశగా ముందుకు పోతున్నాయని తెలిపారు. ఇకపై రోజుకు 2 లక్షల 45 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడం ద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోబోతున్నామన్నారు. వార్షిక లక్ష్యం సాధించినట్లైతే గత ఏడాది కన్నా ఇంకా ఎక్కువ లాభాలు సాధించే అవకాశం ఉందని వివరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరం తర్వాత తొలిసారిగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశించుకున్న వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సింగరేణి చేరుకోబోతుందని ఆయన వెల్లడించారు. వేసవిలో విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిత్యం తగినంత బొగ్గును సరఫరా చేస్తున్నామని, విద్యుత్ కేంద్రాలలో తగినంత బొగ్గు స్టాకులు ఉండే విధంగా బొగ్గు రవాణా జరుపుతున్నామని పేర్కొన్నారు. సింగరేణితో అనుబంధం ఉన్న ఏఒక్క థర్మల్ విద్యుత్ కేంద్రానికి కూడా బొగ్గు కొరత రాబోదని ఆయన స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనకు కృషిచేస్తున్న అధికారులను, కార్మికులను, ఉద్యోగులను ఆయన అభినందిస్తూ మిగిలిన పక్షం రోజులు ఇదే స్పూర్తితో పనిచేయాలని కోరారు.

# ప్రజల ప్రేమ, ఆప్యాయతను మరిచిపోలేను

- ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు సేవకుడిలా పనిచేస్తా
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పాలమూరు న్యాయయాత్రకు మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు చూపించిన ప్రేమ, ఆప్యాయత, విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి నియోజకవర్గంలోని స్వగ్రామం శేరిఅప్పారెడ్డిపల్లిలో ఉన్న నా ఓటుతోపాటు నా భార్య ఆశ్లేష రెడ్డి ఓటును మహబూబ్ నగర్ పట్టణానికి బదాలాయింపు చేసుకున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నుంచి మహబూబ్ నగర్ కు ఓటు బదలాయించడానికి జిల్లా కేంద్రంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆదరణ, నమ్మకాన్ని మరిచిపోలేనని అన్నారు. పార్టీ కార్యకర్తలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు కేటాయిస్తానని ఆయన తెలిపారు. ఆయనతో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్.వినోద్ కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల గొంతుకను వినిపిస్తా..

## బిఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 15(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్‌లో పార్లమెంటు స్థానంలో అభ్యర్థిగా తాను విజయం సాధించి పార్లమెంటులో బహుజనలో గొంతు వినిపిస్తానని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కాన్సిరాం జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకాగా పార్లమెంటు పరిధిలోని వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు రాష్ట్ర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ప్రజల హక్కులను కాలరాస్తున్న బిజెపిని ఓడించేందుకు రాష్ట్రంలో తాము బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని దేశంలో రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే ప్రమాదాన్ని అరికట్టేందుకే కలిసి పోటీ చేస్తున్నామని ప్రజలు అఖండ విజయంతో తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్షులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురి మధ్య పోటీ

- మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముగ్గురు రెడ్డిల మధ్య ముఖాముఖి పోటీ
- పార్టీలు అవే అభ్యర్థులు వారే
- సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బిఆర్ఎస్
- ఉమ్మడి మహబూబ్ నగర్‌లో రెండు స్థానాల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గత పార్లమెంట్ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిన బిజెపికి గెలిచి తీరాలన్న ఆశ







**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ముగ్గురు రెడ్డిల మధ్య ముఖాముఖి పోటీ జరగనుంది . మూడు పార్టీల అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో పోటీ రసవంతరంగా మారింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రడ్డి, బిజెపి నుండి ప్రస్తుత బీజేపీ అభ్యర్థి ఈకే అరుణ, బిఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎంపీ, ప్రస్తుత బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిలు పోటీపడ్డారు. వచ్చే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మళ్లీ రెండవసారి ఆయా పార్టీల నుండి అదే అభ్యర్థులు పోటీ పడబోతున్నారు. దీంతో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. 2019 పార్ల మెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మన శ్రీనివాస్ రెడ్డికి 4,11, 402 ఓట్లు పోలయ్యాయి. బిజెపి అభ్యర్థి డీకే అరుణకు 3,33,573 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి డీకే అరుణపై బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి 77,829 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డికి 1,93,631 ఓటు పోలయ్యాయి. అయితే మళ్లీ ఈసారి కూడా ఈ ముగ్గురు అభ్యర్థులే పోటీ పడుతు న్నారు. గత పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు మధ్య ప్రధాన రాజకీయ పార్టీల బలాలు పూర్తిగా మారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నామమాత్రంగా పోటీలో ఉంది. ఈ సారి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు మాజీ మంత్రులకు మాజీ ఎమ్మెల్యేలకు, పార్టీ నాయకులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సెట్టింగ్స్ స్థానాన్ని చేజారకుండా గెలిపించుకోవాలని సూచిం చారు. దీంతో సిట్టింగ్ స్థానాన్ని గెలుచుకొని పరువు కాపాడుకునేందుకు బిఆర్ఎస్ గట్టి ప్రయత్నం చేస్తుంది. గత ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసి గెలుపొందిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి వివాదరహితుడనే పేరు ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఓటమి నుండి తేరుకోకపోవడం, ఆయన సోదరుని కుమారుడు మన్నే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం వంటి అంశాలను మన్నె శ్రీనివాస్ రెడ్డి ఏ మేరకు అధిగమిస్తారో అన్న సందేహం వ్యక్తం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో జిల్లాలోని రెండు మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ ఖాతా లో వేసుకోవాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ రెండు స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో, పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ రెండు స్థానాలకు గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను వారికి వివరించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన బిజెపి అభ్యర్థి డీకే అరుణ ఈ సారి కూడా బిజెపి నుండి ఆమె మళ్లీ రెండవ సారి బరిలో నిలిచారు. ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిన సానుభూతి, దేశంలో నరేంద్ర మోడీ చరిస్మా, రామ మందిర నిర్మాణం, ఆమె వ్యక్తిగత ఇమేజ్ కలిసి వస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. దీంతో డీకే అరుణ గెలుస్తానని ఆశాభావంతో ఉన్నారు.



# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూసర్వే

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రస్తుత పరిస్థితిలో భూ సర్వే చేయడానికి అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష అన్నారు.ఇటీవల కొను గోలు చేసిన డిజిపిఎస్ పరికరమును శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సర్వే అధికారులకు అందజేశారు. డిజిపిఎస్ పనితీరు అధికారులను ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూముల సర్వే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసి హద్దులు నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సర్వే అధికారి గిరిధర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పబ్లిక్ స్కూల్ అండ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పేద విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అండగా ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన డిప్పును తీసి విద్యార్థిని ఎంపిక చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతిలో ప్రవేశం పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వాల్మీకి బోయలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల నిధులు కేటాయించాలి

## వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి కురుమయ్య

**మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి కులవృత్తి లేని వాల్మీకి బోయలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు బి కురుమయ్య, కార్యదర్శి ఎర్ర నరసింహాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాల్మీకి సంఘం కార్యాలయంలో తెలంగాణ వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కప్పెట్ట నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి బోయల సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదుకోవాలని వారు కోరారు. ఆర్థికంగా చితికిన జీవితాల్లో వెలుగులు నింపాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బోయలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిన ఫలితం కనిపించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా డాక్టర్ చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ఆ ధారంగా అసెంబ్లీలో ఏకపక్షంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించి వాల్మీకి బోయల ఎస్టీ జాబితాలో చేర్పించి వాల్మీకి బోయల చిరకాల కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లగా బోయ వాల్మీకి బోయలను విస్మరించి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తామని చెప్పి మోసం చేసిందని, రాజ్యాంగ బద్ధంగా వేసిన చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ కు వ్యతిరేకంగా తప్పుడు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించి ఎస్టీల్లో చేర్చకుండా మోసం చేసిందని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలు కాంగ్రెస్‌ని ఆదరించారని, కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలోని అన్ని కులాలకు కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి వాల్మీకి బోయలను విస్మరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, జిల్లా వాల్మీకి యువసేన అధ్యక్షులు కావాలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు బోయ సత్యం, ఉద్యోగ నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ శ్రీహర్ష



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ఈనెల 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో 10వ తరగతి పరీక్షలుపై కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ నుండి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు. జిల్లాలో 7678 మంది రెగ్యులర్ 95 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తారని, 38 పరీక్షా కేంద్రాలలో పరీక్షల పకడ్బందీ నిర్వహణకు గాను 38 మంది చీఫ్ సూపరెంట్లు, 38 మంది డిపార్ట్మెంటల్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే క్షేత్ర స్థాయి పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తహశీల్దార్లు పరీక్షా సమయాలలో సంబంధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించాలని, పరీక్షా సమయాలలో అంటే ఉదయం 09.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయాల సమీపం లోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలించాలన్నారు. జిల్లా లోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. పరీక్షా సమయాలలో అన్ని పరీక్షా కేంద్రాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరును ఆదేశించారు. సకాలంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచాలని, పరీక్షా కేంద్రాలకు అదనంగా ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు ఈ సమావేశంలో డిఈఓ ఘని సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు ఉంటే చూపించండి

- తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా
- క్లాస్ వన్ కాంట్రాక్టర్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్



**వనపర్తి బ్యూరో మార్చి15 (జనం సాక్షి)**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో డబ్బులు ఇచ్చామంటూ తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తాను అని వనపర్తి జిల్లా సగర సంగం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తిరుపతయ్య సాగర్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టేందుకు టెండర్ రావడం జరిగిందని చెప్పారు. 2022 సంవత్సరంలో రావడం జరిగింది. ఈ టెండర్ ఇండ్లకు సంబంధించినవి అన్నిటిని పురోగతిలో పెడుతూ ఉంటే కొందరు పడి రాక.. నాపై అక్రమ ఆగడాలకు తెర లేపారని ఆయన ఆరోపించారు. ఇండ్లలో అవకతవకలుంటే ప్రశ్నించాలి కానీ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా ఎస్పీకి పిర్యాదు చేయడం సరికాదన్నారు. 20 ఇండ్లకు నిర్మాణానికి గాను ఒక కోటి 80 వేల రూపాయలు వ్యయంతో టెండర్ రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 75 లక్షలు పెట్టి కట్టడం జరిగిందని కానీ ఇండ్ల పైన ప్రభుత్వపరంగా ఏ లబ్ధి జరగలేదని తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పత్రికలలో రెండు కోట్ల 80 లక్షల అవినీతి చేశారంటూ వార్తలు ప్రచురించడమే కాకుండా వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై పోలీసు అధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తనపై తప్పుడు ఆరోపణలు చేసి తన వృత్తికి ఆటంకం కలిగించే మానసిక శోభకు గురిచేసిన వ్యక్తుల వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్చి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సాగర్, మరికుంట చంద్రయుడు సాగర్, పెబ్బేరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జీవితంలో వస్తు వినియోగం తప్పనిసరి అని, ఏదైనా ఒక వస్తువు కొని, ఆ వస్తువు నకిలీ లేదా నాసిరకం అయితే ఆ వస్తువుని అమ్మిన వ్యాపారిపై లేదా ఉత్పత్తిదారులపై వినియోగదారుల ఫోరంలో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శైలజ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె సూచి ంచారు. ఈ చట్టం గురించి జిసిడిఓ పద్మనలిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఆరోగ్యశాఖ తరపున బిక్షపతి క్లుప్తంగా వివరించారు. అంతకుముందు వినియోగదారుల హ క్కులపై ఫోరం సభ్యుడు లడ్డి అశోక్, హజమ్మ, బాలరాజ్ మాట్లాడుతూ పుట్టిన పిల్లాడి నుంచి చనిపోయే వరకు అందరూ వినియోగదారులే అవుతారని తెలిపారు. కల్తీ రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని వారు పేర్కొన్నారు. బంగారం నుంచి మొదలుకొని పాలిథిన్ కవర్ వరకు ప్రతీ వస్తువు కు అది మంచిదా..? లేక నకిలీదా అని ధ్రువీకరించేందుకు హాల్ మార్క్, ఐఎస్ఐ లాంటి గుర్తులు ఉంటాయని, వాటిని చూసిన తర్వాతే మనం కొనుగోలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ రాజేశ్వరి, డీసీహెచ్ఓ, వినియోగదారుల ఫోరం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల మార్చి 15 (జనం సాక్షి) :**



చేర్యాల ఆర్యవైశ్య వైకుంఠధామానికి, కాలవ రోడ్డు నుంచి వైకుంఠధామం వరకు సిసి రోడ్డు పనులను జనగామ శాసన సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేసి పనులు ప్రారంభింప చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చేర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి ,పచ్చిమడ్ల సతీష్, మంగోలు చంటీ, ముస్త్యాల బాల నర్సయ్య, శివగారి అంజయ్య, వైశ్య సంఘం నాయకులు నీల శివకుమార్, అయిత సంపత్, మంచాల కొండయ్య, జిల్లా జగన్నాథం, మంచాల ప్రవీణ్, తొడుపునూరి జగదీశ్వర్, ఉప్పల నాగరాజు, కందుకూరి సిద్ధిలింగం, చిగుళ్ళపల్లి క్రిష్ణమూర్తి, పాత రాము, గందె అశోక్, శ్రీలింగ బాలకిషన్, బెజుగం నర్సింహులు, గందె శ్రీనివాస్, యెర్రం హరిప్రసాద్, బాశెట్టి బుచ్చిరాములు, పడకంటి నరేందర్, పెద్ది దుర్గయ్య, మంచాల చంద్రమౌళి పెద్ది రమేష్, అయిత శంకర్, తాళ్ళపల్లి దయాకర్, పులిగిల్ల సుధాకర్, పెద్ది అంజయ్య పాల్గొన్నారు.


# డిప్యూటీ సీఎంను కలిసిన రామగళ్ల పరమేశ్వర్

**చేర్యాల మార్చి 15 (జనం సాక్షి):**



వరంగల్ లోకసభ కు తన అభర్తిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ శుక్రవారం ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు చేర్యాల ఎంపీపీగా పనిచేసి, రెండుసార్లు వరంగల్ ఎంపీ స్థానానికి పోటీ చేశానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నదని తన రాజకీయ బయోడేటాలు పరిశీలించి టికెట్ కేటాయించాలని కోరారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org



దళిత మహిళలకు సంబంధించి ఆధిపత్య వ్యవస్థలన్నీ ప్రతికూలంగా చుట్టుముట్టి ఉంటయి. ఇంత ప్రతికూల పరిస్థితుల్లో దళిత మహిళలు చదువుకోవడమే ఒక యుద్ధం. చదువుకొని రచయిత్రులుగా సాహిత్యాల్లోకి రావడం పెద్ద యుద్ధమే. వీరి రచనలు వెలుగు చూడడం చిన్న విషయం కాదు. వీరి రచనలు బూతుగా ఉన్నాయనీ, అర్థం కావడం లేదని, వీరి సాహిత్యాల్ని సాహిత్య చరిత్రలు పక్కనబెట్టి అవాచ్యమ్ చేసినయి.

సాహిత్య సమాజాల మీద 'విమర్శ'గా వచ్చిన ఒక జడివాన జల్లు- 'బహుళ' విమర్శ వ్యాసాల సంకలనం. సాహిత్య సిద్ధాంతాలు, ప్రమేయాలు, పరికరాలు రాళ్లవానగా సాహిత్యాన్ని కొంతవరకైనా పొక్కిలించిన పర్‌స్పెక్టివ్ 'బహుళ' కృషి అభినందనీయం. బహుళ సంపాదకత్వ ముందు మాటలో "ఇది సర్వ సమగ్రమని అనుకోవడం లేదు" అని వారి పరిమితులు చెప్పుకున్నంక కూడా సాహితీ మిత్రుడు బివిఎన్ స్వామి వివిధ 27-7-2020లో ప్రతిపాదించినట్లు 'సమగ్రము' అనలేము.

# సాహిత్యంలో దళిత మహిళ స్థానమెక్కడ?

అసమగ్రము అనడానికి ప్రధాన కారణం- ఎస్సీ, బీసీ, ఆదివాసీ, మైనారిటీలుగా ఈ సమాజాభివృద్ధిలో చెమటను, రక్తాన్ని ధారబోస్తున్న బహుజన జెండర్ సాహిత్య చరిత్రలు, సాహిత్య విమర్శ సిద్ధాంతాలు, ప్రమేయాలు, పరికరాలు 'బహుళ'లో లుప్తమైనందు వల్ల. ఆధిపత్యాల్ని నిరసిస్తూ అస్తిత్వాల్ని స్వాగతించడము ఆహ్వానించదగిందే కానీ ఆ స్వాగతాలు జనాభాలో దాదాపు 50%గా ఉన్న బహుజన జెండర్ సాహిత్యాల దాకా వెళ్లలేకపోయాయి.

ఇక పర్‌స్పెక్టివ్ ప్రచురణ సంస్థ తమ మానిఫెస్టోలో బాలగోపాల్ మాటగా "అణచివేతను వ్యతిరేకించేది ఏదయినా ప్రజాస్వామిక దృక్పథమే. ఎన్ని తేడాలున్నా వినదగినదే, చర్చించదగినదే, అధ్యయనం చేయదగినదే" అనే అవగాహనా దృక్పథాలతో ప్రచురణలు చేస్తుందని ప్రకటించుకుంది. కానీ ఈ సంస్థ ప్రచురణలు మొదలైన 1988 నుంచి ఇప్పటిదాకా చూస్తే... అణచివేతను వ్యతిరేకించే ఆధిపత్య గొంతులకే (ఒకటి అరా బీసీ, ముస్లిమ్‌లు తప్ప) పెద్దపీటగా ప్రచురణలున్నాయి. ఎస్సీ, బీసీ, ఆదివాసీ మహిళలపై జరిగే చుట్టుముట్టు అణచివేతలు, వారు ఆక్రోశిస్తున్న ప్రజాస్వామిక విలువలు, వారి తిరుగుబాటులు, వారి దృక్పథాలను ప్రచురణకు స్వీకరించలేకపోయింది. తమ మానిఫెస్టోలో చెప్పుకున్న ఆదర్శాలు మెజారిటీగా ఉన్న సామాజిక ఉత్పత్తి శక్తుల జెండర్ అణచివేతల్ని వారి ప్రశ్నల్ని, వారి జీవితానుభవాల్ని, చరిత్రల్ని, వారి భాషా నుడికార వ్యక్తీకరణ ప్రత్యేకతల్ని సౌందర్యాల్ని వినడం, చర్చించడం, అధ్యయనం చేయడమనే ప్రజాస్వామిక దృక్పథాల్ని ఆచరణలో ఉల్లంఘించిందని ప్రచురణలు సాక్ష్యమిస్తాయి.

'ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించగ' వంటి అభివృద్ధికరమైన ఆలోచనలు అంతఃపుర స్త్రీల పట్ల ప్రాచీన సాహిత్యాల్లో కూడా కనిపిస్తుంటయి. ఇక ఆధునిక కాలంలో తెలుగులో కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, చలం, కొడవటిగంటి వంటి బ్రాహ్మణ మగ రచయితలు తమ కుటుంబా ల్లోని మహిళలపై ఉన్న దురాచారాల్ని నిర్మూలించడానికి వాటిని తమ రచనల ద్వారా సమాజం ముందు పెట్టి విస్తృత అధ్యయనాలు, చర్చలు ప్రేరేపించి ప్రభుత్వాలను ప్రభావితం చేసి చట్టాలు తీసుకుని రాగలిగారు. ఆ ఫలితాల వల్ల జనాభాలో కనీసం 5% కూడా లేని సవర్ణ మహిళలు తమకున్న సామాజిక దురాచారాలను దాటుకొని బైటకొచ్చారు. తమ మగవాళ్లతో సమానంగా అన్ని రంగాల్లో వాటా అడిగే దశకు చేరుకున్నది సవర్ణ స్త్రీ సాహిత్యం.

ఒకపక్క కులాధిపత్యం పేరుతో సమాజంలో అతిచిన్న జనాభాగా వున్న, ఉత్పత్తికి ఆవలవున్న సవర్ణ మగస్వామ్యాలు చరిత్ర, రాజకీయాలు, ఉద్యమాలు, సాహిత్య నిర్మాణాలపై తమకున్న అవగాహననే సార్వజనీనం చేసి భిన్న అస్తిత్వాల బహుజన సమాజమ్మీద రుద్దారు. మరోపక్క జెండర్ పేరుతో తమ మగ స్వామ్యాలు వేసిన దారినే నడిచిన సవర్ణ హిందూ స్త్రీ స్వామ్యాలు తమ చెమట చిందని అభిప్రాయాలనే, జెండర్‌పై తమకున్న అవగాహననే సార్వజనీనంగా ప్రచారం చేసి, చరిత్రల్లో, సాహిత్యాల్లో, ఉద్యమాల్లో, రాజకీయాల్లో బహుజన కులాల జెండర్ అస్తిత్వాల్ని మాయం చేసినయి. సాహిత్య చరిత్రలు, సాహిత్య విమర్శలు ఆధిపత్య పురుషులు కేంద్రకంగా, తర్వాత ఆధిపత్య స్త్రీలు కేంద్రకంగా వచ్చినయి. సాహిత్య చరిత్ర రచనల్లో, విమర్శల్లో బహుజన కులాల జెండర్‌లకు సూదిమొన గుర్తింపులేని అన్యాయాలు జరిగినవి.

ప్రాచీనకాలంలో దక్కలి మహిళలు రాయకుంటే... 'దయ్యం పియ్యండుకుంటేంది? దక్కలిది పాశమొండు కుంటేంది? ఆ సాహిత్యాలు కుక్కముట్టిన కుండలు' అనే సూత్రీకరణలు ఎట్లా వస్తాయి? దక్కలి మహి ళలు రాసింద్రనేగదా! ఇప్పటికి దక్కలి వాళ్లిండ్లకు పోతే... 'కవిలె' కట్టలు కనిపిస్తుంటయి. దక్కలి మహిళలు ఆ 'కవిలె'ల్ని విప్పి అవలీలగా చదువు తుంటరు. వాటిని భద్రంగా గౌరవంగా ఒక తరాన్నించి ఇంకో తరానికి అందిస్తూ కొనసాగి స్తుంటరు. ఇప్పటికి తాటాకుల మీద ఘంటంతో దక్కలి రాజమొగిలి అవలీలగా రాస్తుంటడు. ఇవేవి సాహిత్యకారులకు, సాహిత్య విమర్శకులకు పట్టనిది.


ఆధునిక కాలంలో ఆంధ్ర, క్రైస్తవ కీర్తనలు 1860 నుంచి దళిత మహిళలు రచన చేస్తున్నారని 'నల్లపొద్దు' (దళిత మహిళల ఆంథాలజి)లో గోగు శ్యామల చెప్పేదాకా- ఆంధ్ర కవుల చరిత్రలు, గోల్కొండ పత్రికలు, ఆంధ్ర కవయిత్రులు, నిశానీ నీలిమేఘాలు, చిక్కనవుతున్న పాట.. ఇవన్నీ దళిత మహిళలు రచయిత్రులుగా లేరనే అభిప్రాయాలతో భ్రమింపజేసినయి.

హిందూ ఆధిపత్య కులాల సంస్కర్తలు, రచ యితలు పాశ్చాత్య ప్రభావా లతో తమ సమాజాల్లోని స్త్రీ జనాభ్యుదయం కోసం విశేష కృషి చేసినట్లు బహుజన కులాల సంస్కర్తలు, రచయి తలు తమ సమాజాల మహిళల అభివృద్ధి కోసం కృషి చేయలేకపోవడం జరిగింది. అందుకే బహుజన మహిళలు బాల్యవివాహాలు, నిరక్షరాస్యత, జోగినీ, వెట్టి కూలీ వంటి సమస్యల్నించి ఇంకా విముక్తికాని దశ ల్లోనే ఉన్నారు. జాతీయో ద్యమంలో జరిగిన స్త్రీ జనోద్ధరణ ఇంకా బహుజన కులాల జెండర్‌ల దాకా చేరలేదు. వారి నోటి రచనలు, రాత రచనల మీద ఎలాంటి పరామర్శ జరగడం లేదు.

సమాజ ఉత్పత్తిలో చెమటచుక్కను చిందించని జనాభాలో భాగమైన సవర్ణ స్త్రీవాదం సమాజాభివృద్ధికి ఉత్పత్తి శక్తులుగా తమ జవజీవాలం దిస్తున్న బహుజన కులాల జెండర్ అస్తిత్వాల్ని, సాహిత్యాలను చీకటి చేస్తున్నది. దళిత మహిళల సాహిత్యాల్లోని అస్తిత్వాల్ని, వారి మట్టి పొరల భాషా వ్యక్తీకరణ విశిష్టతల్ని, జెండర్‌ని మించిన కుల అణచి వేతల్ని చర్చ చేయకుండా, వాటిపై అధ్యయనం జరపకుండా ఏక పక్షంగా స్త్రీవాదంలో చేర్చడం అన్యాయమే. ఇక 'దళిత స్త్రీవాదం' అనే పదాన్ని కూడా ఏకోన్ముఖంగా కాయిన్ చేసింది సవర్ణ స్త్రీవాదము. స్త్రీవాదం అంటేనే పాశ్చాత్య, తెల్లరంగుగల, కులంలేని ఆధిపత్య మహిళల నుంచి అరువు తెచ్చుకున్న సవర్ణ జెండర్‌ల వాదము.

రేపటి సంచికలో

## ఆమె శ్రామిక
# మహిళల పక్షం



రాజకీయ పార్టీ, కార్మిక సంఘాలు) రచించింది. సోషలిజం విజయాన్ని సాధించాలంటే అతి ముఖ్యమైన సాధనం సమ్మె అని ఆమె పూర్తిగా నమ్మింది. సమ్మె మాత్రమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించగలదు అని ఆమె అనేది. ఆమె దృష్టిలో అదే విప్లవాన్ని ముందుకు నడిపిస్తుంది. పోరాటం నుండి సంస్థలు సహజంగా ఉద్భవిస్తాయని నమ్ముతూ, పార్టీ నిర్మాణం, అవసరాన్ని ఆమె నొక్కిచెప్పేది. దీనికిగాను ఆమె అనేక విమర్శలు ఎదుర్కొవలసి వచ్చింది.

### శ్రామికవర్గ ప్రభుత్వానికై

వార్సా జైలు నుండి విడుదలైన తర్వాత రోసా బెర్లిన్‌లోని సోషల్ డెమోక్రటిక్ పార్టీ పాఠశాలలో రాజకీయ తరగతులు బోధించింది. అక్కడే ది అక్కుములేషన్ డెస్ క్యాపిటల్స్ (1913 మూలధన సంచితం) రచించింది. ఈ విశ్లేషణలో ఆమె ప్రపంచంలోని అభివృద్ధి చెందని ప్రాంతాలకు పెట్టుబడిదారీ విధానాన్ని విస్తరింపజేసింది. ఈ సమయంలోనే ఆమె సామూహిక కార్యక్రమాల కోసం ఉద్యమించడం ప్రారంభించింది. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు సోషల్ డెమోక్రటిక్ పార్టీ జర్మన్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. అయితే రోసా దీన్ని వ్యతిరేకించింది. అప్పుడే స్పార్టకస్ బండ్‌ను ఏర్పాటు చేసింది. ఇది విప్లవం ద్వారా యుద్ధాన్ని ముగించి శ్రామికవర్గ ప్రభుత్వాన్ని స్థాపించడం కోసం అంకితమై పని చేసింది. ఈ సంస్థ సైద్ధాంతాన్ని (1916 ది క్రైసిస్ ఇన్ ది జర్మన్ సోషల్ డెమోక్రసీ) రోసానే స్వయంగా జూనియస్ అనే మారుపేరుతో జైల్లో ఉన్నప్పుడు రాసింది. అదే సమయంలో యుద్ధం విషయంలో ఆమె లెనిన్‌తో ఏకీభవించింది.

### రాజకీయ అధికారం కోసం

నవంబర్, 1918లో జైలు నుండి విడుదలైన రోసా, లైబ్‌నెఛ్ట్ అనేక ఆందోళనా కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఆ సమయంలో వారిద్దరు ప్రజలపై గణనీయమైన ప్రభావాన్ని చూపారు. బెర్లిన్‌లో జరిగిన అనేక సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించారు. ఫలితంగా రోసా గురించి బూర్జువా ప్రెస్‌లో 'బ్లడీ రోసా' అంటూ దూషించారు. బోల్షెవిక్‌ల మాదిరిగానే రోసా, లీబ్‌నెఛ్ట్‌లు కార్మికుల, సైనికుల సోవియట్‌లకు రాజకీయ అధికారాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 1918 చివరలో వారు జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు చేశారు. అయితే రోసా ఈ కొత్త సంస్థలో బోల్షెవిక్ ప్రభావాన్ని పరిమితం చేయడానికి ప్రయత్నించింది. నిజానికి ఆమె ది రస్సిష్ రివల్యూషన్(1922 రష్యన్ విప్లవం) లెనిన్ పార్టీని, దాని వ్యవసాయ, జాతీయ స్వీయ నిర్ణయాలను విమర్శించింది. రోసా ఎప్పుడూ లెనిన్ ప్రజాస్వామ్య కేంద్రీకరణకు వ్యతిరేకంగా మాట్లాడేది. అయితే ఆ వ్యతిరేకత ఆమె కొత్త పార్టీపై ప్రభావం చూపలేదు. ఏది ఏమైనా రోసా ఆనాటి జార్ చక్రవర్తి నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించింది. అలాగే మహిళల ఆనాటి దుస్థితికి వ్యతిరేకంగా వారిని ఏకం చేసేందుకు, రాజకీయ చైతన్యం నింపేందుకు, ఉద్యమాల్లో భాగస్వామ్యం చేసేందుకు ఎంతో కృషి చేసింది. క్లారా జెట్కిన్‌తో పాటు మహిళలకు ఓ ప్రత్యేకమైన రోజు అవసరమంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. 1919 జనవరి 15న ఆమె బెర్లిన్‌లో మరణించింది.

## వినియోగదారుల హక్కు చట్టాలపై
# ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
వినియోగదారుల హక్కు చట్టాలపై అవగాహన కలిగివుండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కొరకు న్యాయమైన, 'బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు' అనే థీమ్ పై జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు అనేక విషయాలలో వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య ఉత్పన్నమైన సమయంలో ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారని అన్నారు. వినియోగదారులు వస్తువులు క్రయవిక్రయాలు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తినా మోసాలకు గురైనా జిల్లా వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల కోసం నాణ్యమైన వస్తువుల క్రయక్రయాలకు సంబంధించి వినియోగదారుల ఫోరం పనిచేస్తుందన్నారు. సామాన్య ప్రజలకు వినియోగదారుల ఫోరంకు సంబంధించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎల్ డి ఎం తిరుపతి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టును తీవ్రంగా
# ఖండిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



**పెద్దవంగర మర్చి 15(జనం సాక్షి ) :**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును ఖండిస్తున్న ఎమ్మెల్సీ జాటోత్, సత్యవతి రాథోడ్,శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ. అనేకసార్లు సుప్రీంకోర్టులో ఉన్న కేసును మళ్లీ పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే బీజేపీ పార్టీ కక్ష కట్టి ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ ను బలహీన పరచాలని చూస్తుందన్నారు.ఎలాంటి విషయాల పైన దాడులకైన ఎదుర్కొంటామని తెలియజేశారు. బీజేపీ చేస్తున్న కక్ష సాధింపు పనులను ప్రజలు గమనిస్తున్నారాని సరైన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికీ ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూతినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, ఎం శ్రీనివాస్, సుభాష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు





- మండలంలో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకూడదు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మంగపేట, మార్చి 15 (జనంసాక్షి) :**
విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అభివృద్ధి మరియు త్రాగు నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ త్రిపాఠి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా గ్రామ పంచాయితీ అధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ట్రాన్స్కో అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజలు తాగునీటిని జాగ్రత్తగావినియోగించుకోవాలని కోరారు.ప్రత్యేకించి త్రాగు నీరు వృధా కాకుండా లీకేజీలు ఉన్న చోట వెంటనే మరమ్మత్తులు చేయించడాంతో పాటు శానిటేషన్ పై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు.అవసరం ఉన్న చోట హ్యాండ్ పంపులు,బోర్ వెల్సు ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను సూచించారు. ప్రజలకు తమ సేవలను అందించడంలో అధికారులు తమ పనితీరును మెరుగుపర్చుకుని బాధ్యతగా వ్యవహరించకపోతే వేటు తప్పదని హెచ్చరించారు.

**కలెక్టర్‌కు వినతుల వెల్లువ :**
అధికారుల పనితీరు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ త్రిపాఠికి ప్రజల నుండి వినతులు వెల్లువెత్తాయి. ముఖ్యంగా మండలంలోని కమలాపురం బిల్ట్ పరిశ్రమ కార్మికులు కలెక్టర్ తో తమ గోడువెళ్లబోసుకున్నారు. యాజమాన్యం తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుందని తెలిపారు. స్పందించిన ఆమె ప్రస్తుతం పరిశ్రమ ఫీన్ క్వెస్ట్ సంస్థ ఆధీనంలో వుండడంతో పిన్ క్వెస్ట్ ప్రతి నిధులను పిలిపించి మాట్లాడారు.పరిశ్రమ నిబంధనల ప్రకారం కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని త్రిపాఠి వెల్లడించారు.గత పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏటూరునాగారం మండలం ఆకుల వారి ఘనపురం గ్రామానికి చెందిన పూనెం నిర్మల కన్నీటి పర్యంతమయ్యారు. మండలంలోని తిమ్మాపేట గ్రామంలో గల తమ 5 ఎకరాల 30 గుంటల భూమిని అడ్డదారుల్లో చేజిక్కించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ సిఈ శ్రీనివాస్,సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కె. మల్లేష్,ఈఈ మాణిక్య రావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, డిడబ్లుఓ స్వర్ణలత, లెనిన, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తాహాసిల్దార్ వీరాస్వామి,మండల పంచాయతీ అధికారి మమత, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గర్భాశయ కాన్సర్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సు



**కూకట్ పల్లి మార్చి 15 (జనంసాక్షి) :**
సర్వైకల్ క్యాన్సర్ మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది అని కావున ప్రతి ఒక్క మహిళా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి అన్నారు. కుత్బుల్లాపూర్ నిజాంపేట్ పరిధిలోని జెడ్.పి.టి.సి పాఠశాలలో విద్యార్థులకు గర్భాశయ కాన్సర్ పై అవగాహనా సదస్సును శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ అద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎల్ వీ శివ రెడ్డి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి, జనరల్ ఫీజిషన్ డాక్టర్ అఖిలేష్, గైనకాజలిస్ట్ డాక్టర్ శివంకలు ముఖ్యఅథిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. దీంతో కచ్చితంగా ముందు నుంచే ఇది ఎందుకు వస్తుంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అంతే కాకుండా యుక్త వయస్సులో కలవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని, అలాంటి ఆలోచనలను దూరం పెట్టి ఈ వయసులో చదువుపై ధ్రుష్టి సారించాలని అన్నారు. అనంతరం డాక్టర్ శివంక మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని కణాలకి వచ్చే ఒక రకమైన క్యాన్సర్. లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్ హ్యూమన్ పాపిల్లోమావైరస్‌కి సంబంధించిన వివిధ జాతులు సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతాయి. హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి గురైనప్పుడు, శరీర ఇమ్యూనిటీ కారణంగా సాధారణంగా వైరస్ హాని చేయకుండా అడ్డుకుంటుంది. కొందరిలో వైరస్ సంవత్సరాలు జీవించి ఉంటుంది. కొన్ని సర్వైకల్ కణాలు.. క్యాన్సర్ కణాలుగా మారతాయి. స్క్రీనింగ్ టెస్ట్, హెచ్.పి.వి ఇన్ఫెక్షన్ నుండి రక్షించే వ్యాక్సిన్‌ని తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు అని ప్రతి మహిళా ఈ కాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి వ్యతిరేకించాం
### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :**
ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి తాము వ్యతిరేకించినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐ వ్యవహారశైలి సరిగా లేదు.. ఎస్బీఐ దగ్గర వివరాలు అందించే టెక్నాలజీ లేదా ? అని ప్రశ్నించారు. సమయం లేదు అని దొంగలను కాపాడేందుకే ఎస్బీఐ వివరాలు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. ఏ పార్టీకి ఇచ్చారో సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఎవరెవరికి, పార్టీలకు ఎంత ఇచ్చారో లెక్క తేలాలని నారాయణ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఇచ్చిన లెక్కలు చెప్పాల్సిందే.. పారదర్శకత ఉండాల్సిందేనని నారాయణ తెలిపారు. దొంగలను, రాజకీయ పార్టీలను కాపాడేందుకు చేసే ప్రయత్నం సరికాదని నారాయణ ఆరోపించారు. లెక్కలు ఇవ్వని అధికారులను విచారణ చేసి జైల్లో వేయాలని పేర్కొన్నారు. అధికారుల వెనుక కేంద్ర పెద్దలున్నారు.. ప్రధాని, కేంద్ర హెూంమంత్రి బాధ్యత వహించాలని తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్ట్రోరల్ బాండ్లను తీసుకొచ్చారు.. క్విడ్ ప్రో కో లాభపడిన అందరి వివరాలు బయటకు రావాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. ఎస్‌బీఐ అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అయితే, ఆ వివరాల్లో ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయనే అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. డేటా ప్రకారం, రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళం ఇచ్చిన మొదటి 30 కంపెనీల్లో 15 కంపెనీలకు పైగా ఈడీ, సీబీ, ఆదాయ పన్ను శాఖల నుంచి దర్యాప్తును ఎదుర్కొన్నాయి.

## మన ఇంట్లోనే చెత్తను వేరు చేద్దాం

# నా చెత్త నా భాద్యత

### గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండటౌన్, మార్చి 15(జనంసాక్షి)**
చెత్తను వేరు చేసి రీసైకిలింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడంతోపాటు, భూమి కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో వావ్ ఐటీసీ మరియు మారీ నల్గొండ మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో చెత్తను వేరు చేసే పద్ధతులు ఆ చెత్త ద్వారా ఆదాయాన్ని సంపాదించే పద్ధతులపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాల గురించి మున్సిపల్ కార్మికులు, రిసోర్స్ పర్సన్స్ లకు ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నల్గొండ మున్సిపాలిటీలో మొదలు పెడుతున్నందుకు ఐటిసి ప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు .చాలా మంచి కార్యక్రమమని, దీంతో చాలా లాభాలు ఉన్నాయని, మున్సిపల్ కార్మికులకు వేతనంతో పాటు ,దీని ద్వారా అదనపు ఆదాయము సమకూర్చుకునే అవకాశం ఉందని ,ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తన వంతు పూర్తి సహకారం ,సమయం కేటాయిస్తానని చెప్పారు. అనంతరం నా చెత్త నా బాధ్యత అనే పేరుతో చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాలతో కూడిన గోడపత్రికను కలెక్టర్ హరిచందన తో కలిసి ఆవిష్కరించారు .చెత్త సేకరించే సమయంలో ఎటువంటి విధానాలు అమలు చేస్తున్నారని మున్సిపల్ కార్మికులను రిసోర్స్ పర్సన్స్ ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ప్రస్తుతానికి తడి చెత్త,, పొడి చెత్త వేరు చేస్తున్నప్పటికీ వాటిని పర్ఫెక్ట్ గా వేరు చేసి రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. చెత్తను సేకరించడం, రీసైకిలింగ్ చేయడంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరం దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని, అక్కడ చెత్తను సేకరించడానికి ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాలు ఉంచుతారని, ఎక్కడికి అక్కడ గ్రేడింగ్ చేసి రీసైక్లింగ్ చేయడంలో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. నల్గొండ పట్టణాన్ని సైతం దేశంలో నెంబర్ వన్ స్థానం పొందెలా ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నల్గొండ ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఐటీసీ ప్రతినిధి ఉమాకాంత్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,మండల నాయకులతో పాటు అధికారులు, మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పార్టీని నడపడం నిర్మాణం లోపాల వల్లే నేతలు పార్టీ వీడుతున్నారు

### మీడియాతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్

**నల్గొండటౌన్, మార్చి 15(జనంసాక్షి)**
ఎన్నికల సమయంలో రకరకాల ఊహాగానాలు రావడం సాధారణం, వివిధ కారణాల రీత్యా మా తనయుడు అమిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ నుండి వెనక్కి తగ్గారు. స్థానిక పరిస్థితులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల తీరుతో నిర్ణయం మార్చుకున్నారు,ఎమ్మెల్యే కేంద్రంగా పార్టీని నడపడం నిర్మాణం లోపాల వల్లే నేతలు పార్టీ వీడుతున్నారనే చర్చ నడుస్తోంది. కాంగ్రెస్‌లో అమిత్ రెడ్డి చేరికకు గతంలో ప్రతిపాదన వచ్చిన మాట వాస్తవం,కానీ ఆ తరువాత ఎటువంటి చర్చ లేదు,సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మా సమీప బంధువు,వేం నరేందర్ రెడ్డితో మా తనయుడు అమిత్ భేటీలో రాజకీయ అంశాలు చర్చకు రాలేదు. కాంగ్రెస్ 100 రోజుల పాలన విషయంలో ప్రజల్లో సానుకూలత ఉంది, ప్రజల అభిప్రాయమే నా అభిప్రాయం అని అన్నారు.

## ఇవ్వాళ కూడా కరెక్ట్ కట్

### గాలి దుమారం వలన విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తుగా వీధులలో ఉన్న చెట్లను తొలగిస్తున్నామూ

### ఏడిఈ సైదులు, ఏఈ మొహమ్మద్ ఖాజా జమీరుద్దీన్

**దేవరకొండ మార్చి 15 జనంసాక్షి:** దేవరకొండ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు దేవరకొండ విద్యుత్ శాఖ ఏడి ఈ సైదులు,ఏఈ మొహమ్మద్ ఖాజా జమీరొద్దీన్ తెలిపారు. వేసవి కాలం దృశ్య గాలి దుమారం వలన విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తుగా వీధులలో ఉన్న చెట్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6:30 నుండి 9:30 వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పట్టణంలోని హనుమాన్ నగర్,గాంధీనగర్, డిండి రోడ్ వైపు,టిటిడి కళ్యాణమండపం, చంద్రన్న కాలనీ,ఎల్ఐసి కాలనీ,డిండి రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున పట్టణవాసులు సహకరించాలని కోరారు.



# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం అర్బన్, మార్చి 15 (జనంసాక్షి):**
ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. 49వ డివిజన్ లో రూ. 70.21 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు రామాలయం సెంటర్ వద్ద, 57వ డివిజన్ వికలాంగుల కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 5వ డివిజన్ యూపీహెచ్ కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 2వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురం లో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 27వ డివిజన్ శ్రీనివాస నగర్ లో రూ. 74 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, రూ. 25 కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం- కొదుమూరు 2 లైన్ల ఆర్ అండ్ బి రహదారిని 4 లైన్ల రహదారిగా అభివృద్ధి, పటిష్ట పరిచే పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగుల కాలనీ వద్ద జరిగిన సిసి రోడ్, సైడ్ కాల్వల శంఖుస్థాపన సందర్భంగా నగరపాలక సంస్థ సిబ్బందికి చెందిన సెప్టిక్ ట్యా%శీ%క్ క్లినింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇట్టి మెషీనరీని నగరపాలక సంస్థ కు చెందిన లిక్విడ్ వేస్ట్ పై పనిచేసే వారికి, మ్యానువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేట్లుగా, నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణ సౌకర్యం ద్వారా అందించబడింది. ఇట్టి యూనిట్ విలువ రూ. 19.34 లక్షలు కాగా, సబ్సిడీ మొత్తం రూ. 8.50 లక్షలు, సబ్సిడీ పోనూ మిగులు మొత్తం వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి మెషినరీ నగరపాలక సంస్థ ఎంగేజ్ చేసుకొని, వారికి ఉపాధి కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 15 (జనంసాక్షి):**
తుర్కపల్లి మండలం సంగ్య తాండ సమీపంలో హజ్రత్ సయ్యద్ మైబూబ్ సుభాని ఛోటా బాబా దర్గాలో ఉర్సు కందురు పండుగ వేడుకలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సో మొల్ల వెంకటేష్, కాంగ్రెస్ మండల ఓ బి సి అధ్యక్షుడు వెంకటేష్, బాలు యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

### ఎమ్మెల్యే కుంభం

వలిగొండ మార్చి 15 జనంసాక్షి:
గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని. సంగెం,గోకారం, జాలుకాల్వ, నాగారం, వలిగొండ, పులిగిల్ల, మొగిలిపాక, వెల్వర్తి గ్రామాలలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించిందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలను అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి పరుస్తున్నామని,మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్,జెడ్పిటీసీ వాకిటి పద్మా ఆనంతరెడ్డి,వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్ నర్సింహ,ఎంపిటిసిలు బెల్దె సునీత నాగేశ్వర్,కుందారపు యశోద కొమురయ్య,పల్లెర్ల భాగ్యమ్మ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,పీఆర్ ఏఈ సుగుణాకర్ రావు,నాయకులు బద్దం సంజీవరెడ్డి,గరిసె రవి,పలుసం సతీష్,వెలిమినేటి సత్యనారాయణ, శనిగారం పాండు. మామిడి నరేందర్ రెడ్డి పబ్బు సురేందర్, బండారు నర్సింహారెడ్డి,తుమ్మల శ్రీనివాస్, రమేష్, జహంగీర్, బత్తిని లింగయ్య, సహదేవ,సత్యనారాయణ,మామిడి సత్తిరెడ్డి, మల్లం శ్రీనివాస్,కొండూరు భాస్కర్, పోలేపాక చెమ్మయ్య,చిలుకమర్రి కనకాచారి,కొత్త వెంకటేశం, నీలం బాబురావు,సలిగంజి భిక్షపతి, పుల్లగూర్ల లింగారెడ్డి,వేల్పుల యాద మల్లయ్య,దేగల అంజయ్య,ఈతాప రాములు,కొండూరు సాయి, బోలుగుల నర్సింహా, మల్లిఖార్జున్, రమేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి -జిల్లా కలెక్టర్





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెబ్ ఎక్స్ ద్వారా డిఆర్డిఓ పిడి,డిఈఓ, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎంఈఓలు, ఏపిఎంలు , ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పాఠశాలలో కమిటీల పర్యవేక్షణలో పలు అభివృద్ధి పనులు జరగనున్నాయని,దీనికి గాను ప్రభుత్వం గ్రామాలలో గ్రామ సమాఖ్య , పట్టణాలలో ఏరియా సమాఖ్య అధ్యక్షురాలు ఈ కమిటీలకు అధ్యక్షురాలుగా వ్యవహరిస్తారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కమిటీలో సభ్యులుగా ఉంటారని,ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కన్వీనర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కమిటీల పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని,పాఠశాలలో అన్ని మౌళిక వసతుల కల్పనకు, విద్యను మెరుగు పర్చటానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పాఠశాల పర్యవేక్షణ త్రాగునీటి సౌకర్యాలు, విద్యార్థి విద్యార్థినిలకు మరుగుదొడ్ల నిర్మాణం,తరగతి గదుల విద్యుదీకరణ, పారిశుద్ధ్యం, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పని ఈ కమిటీలు పని చేస్తాయని చెప్పారు. జిల్లాలో 584 పాఠశాలో కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫామ్ కుట్టే సామర్థ్యం గల మహిళ సంఘాలను గుర్తించి వారికి ఆర్డర్ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ ని మొదటి విడతగా మే నెలలో, రెండో విడత జూన్ నెలలో అందజేయలన్నారు. అమ్మ ఆదర్శ కమిటిల పర్యవేక్షణలో జూన్ కల్లా పాఠశాలలో అన్ని మౌళిక వసతులు,పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కమిటీల ఏర్పాటుకు ఎంపిడిఓలు,ఎంఈఓలు ఎంపిడిఓ కార్యాలయాలలో కమిటీల ఏర్పాటుకై సమావేశం నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద రూ. 25వేలు అత్యవసర నిధులు వినియోగించుకోవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు ఒక లక్ష రూపాయల వరకు ఎంపిడిఓలు చెల్లించవచ్చని తెలిపారు. ఈ నెల 18 నుండి మొదలు కానున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అన్ని పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అన్ని పాఠశాలలో మౌళిక వసతులు పరిశీలించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాలలో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, 3 రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పశువుల కొరకు నీటి తొట్లలో నీరు నింపాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

# శివన్న గూడెం రిజర్వాయర్ మరో మినీ కాళేశ్వరం

- మంత్రి కాంట్రాక్టర్ అవడంతో అటువైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పనులు, అడిగేవారే లేరు
- ఇరిగేషన్ కార్యాలయం నుండి విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్ అధికారులు
- పనులు మరింత ఆలస్యం చేసి ప్రాజెక్టు వ్యయం భారీగా పెంచేందుకు భారీ కుట్ర
- కేసీఆర్‌తో కయ్యంతో పదిహేను నెలలు ఆగిన పనులు
- కాంగ్రెస్ గెలిచిన వెంటనే ప్రారంభించిన పనులు



**మర్రిగూడ, మార్చి 15, జనంసాక్షి:**
మర్రిగూడ మండలంలో 1500 కోట్లతో నిర్మితమవుతున్న డిండి ఎత్తిపోతల భాగంగా శివన్న గూడెం రిజర్వాయర్ 2015లో కెసిఆర్ శంకుస్థాపన చేశారు, అప్పటి ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన రాఘవ కన్స్ట్రక్షన్స్ కంపెనీ పనులు ప్రారంభించింది, అయితే కెసిఆర్ తోని కయ్యంతోనే 15 నెలలు ఆపిన పనిని కాంగ్రెస్ గెలిచిన వెంటనే ప్రారంభించారు, కాంట్రాక్టర్ మంత్రి అవడంతో అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు, ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో జరగవలసిన పనులు ఇష్టానుసారంగా నాసిరకం పనులతో ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని మండల వాసులనుకుంటున్నారు, ప్రభుత్వ నిబంధనలతోని కాకుండా కాంట్రాక్టర్ సొంతంగా పనులు నిర్వహిస్తున్నాడని, భూ నిర్వాసితులను సైతం రాఘవ కంపెనీకి చెందిన ఉద్యోగులు బెదిరిస్తున్నారు భూ నిర్వాసితులు వాపోతున్నారు, తమకు రావాల్సిన నష్టపరివారం తమకు అందలేదని పనులను అడ్డుకుంటే మీ దిక్కున చోట చెప్పుకోండి పనులు మాత్రం ఆపవని రాఘవ కంపెనీకి సంబంధించిన ఉద్యోగులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు, ప్రాజెక్టు పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి, ప్రాజెక్ట్ పనులు ఆలస్యం చేసి భారీగా వ్యయం పెంచే దిశగా కుట్ర జరుగుతుం దని రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి, ప్రాజెక్టును నాసిరకంగా నిర్మించి ఆ నెపాన్ని గత ప్రభుత్వంపై మోపాలని చూస్తున్నట్టు బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు, మంత్రికి సంబంధించిన కంపెనీ అయితే నియమ నిబంధ నలు వర్తించవని? నాసిరకంగా నిర్మిస్తారా? ఇరిగేషన్ కు సంబంధించిన ఇంజనీర్ల సమక్షంలో జరగవలసిన పనులు అధికారులు లేకుండానే కాంట్రాక్టర్ సొంతంగా నిర్వహిస్తున్నాడని, వెంటనే క్వాలిటీ కంట్రోల్ బోర్డు తనిఖీలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.





## విపణి



# భారత్‌లోకి ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ!

యాపిల్ సరఫరాదారుల్లో ఒకటైన రేప్రస్ టెక్నాలజీస్ భారత్‌కు రానుంది. దేశంలో తన ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. బెంగళూరు లోని కెంపెగౌడ సమీపంలో ఫాక్స్‌కాన్ క్యాంపస్ సమీపంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని కంపెనీకి చెందిన కొందరు వ్యక్తులు తెలిపినట్లు ఆంగ్ల వార్తా పత్రికలో కథనాలు వెలువడుతున్నాయి.గొరిల్లా గ్లాస్ తయారీదారు, యాపిల్‌కు సప్లయర్ అయిన కార్నింగ్ తమిళనాడులో తన తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇది వెలువడిన కొన్ని నెలలకే యాపిల్‌కు చెందిన మరో సరఫరాదారు రేప్రస్ కూడా దేశంలో తయారీ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ అయిన రేప్రస్ హై-క్వాలిటీ ప్రెసిషన్ కెమెరా, లెన్స్ సొల్యూషన్‌లను తయారుచేస్తుంది. బెంగళూరు విమానాశ్రయం సమీపంలోని ఫాక్స్‌కాన్ పార్క్ వద్ద రేప్రస్ కేంద్రాన్ని ఏర్పాటుచేసే యోచనలో ఉందని, అందులోభాగంగా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించారు.ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ అయిన రేప్రస్ హై-క్వాలిటీ ప్రెసిషన్ కెమెరా, లెన్స్ సొల్యూషన్‌లను తయారుచేస్తుంది. బెంగళూరు విమానాశ్రయం సమీపంలోని ఫాక్స్‌కాన్ పార్క్ వద్ద రేప్రస్ కేంద్రాన్ని ఏర్పాటుచేసే యోచనలో ఉందని, అందులోభాగంగా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు సంబంధిత వ్యక్తులు వెల్లడించారు.మరోవైపు తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ భారత్‌లో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది.మరోవైపు తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ భారత్‌లో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది 2.7 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారత్‌లోనే అతిపెద్ద తయారీ యూనిట్‌ను ప్రారంభించాలని చూస్తోంది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 300 ఎకరాల విస్తీర్ణంలో ఏటా 20 మిలియన్ స్మార్ట్‌ఫోన్‌లను అసెంబుల్ చేయగల సామర్థ్యాన్ని కలిగిఉండే ఫ్యాక్టరీని నెలకొల్పనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఒకసారి ఇది ప్రారంభమైతే భారత్‌లోనే అతిపెద్ద యూనిట్ కానుంది.

# చురుకుదనమే బీమా ఏజెంట్ ప్రాథమిక లక్ష్యం



బీమా పాలసీలను అమ్మే వ్యక్తిని ఇన్సూరెన్స్ ఏజెంట్/ అడ్వైజర్ అంటారు. ఏజెంట్ బీమా కంపెనీ అధీనంలో పని చేస్తాడు. కొంతమంది ఏజెంట్లు వివిధ కంపెనీల పాలసీలు సేల్ చేసినా..ఎక్కువ మంది ఒక కంపెనీ పాలసీలనే విక్రయిస్తారు. ఏజెంట్, ఇంటి వద్ద నుంచే తమ కార్యకలాపాలను నిర్వహించొచ్చు. చాలా మంది జీవిత బీమా ఏజెంట్లు మనకు తెలిసే ఉంటారు. వీరు జీవిత బీమా పాలసీలతో పాటు జనరల్ ఇన్సూరెన్స్‌లో మోటారు ఇన్సూరెన్స్, ట్రావెల్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా వంటి పాలసీలు కూడా సేల్ చేస్తుంటారు. సరైన బీమా ఏజెంట్ ద్వారా బీమా తీసుకుంటే క్లయింట్‌కు చాలా ఉపయోగముంటుంది. బీమా ఏజెంట్ గురించి తెలుసుకోవడం చాలా అవసరం. క్లయింట్ల అవసరాలతో సంబంధం లేకుండా కమిషన్ సంపాదించడానికి మాత్రమే సిద్ధంగా ఉన్న ఏజెంట్లు వ్యాపారంలో ఎక్కువ కాలం కొనసాగకపోవచ్చు. సలహాదారుడిగా పనిచేయడం ద్వారా వివిధ బీమా కంపెనీల నుంచి అందించే విభిన్న జీవిత బీమా, టర్మ్, గ్రూప్, మోటార్, ఇతర ఇన్సూరెన్స్ పథకాలకు ఏజెంట్‌గా ఉండొచ్చు. ఏ బీమా ఏజెంట్‌కైనా ప్రాథమిక అర్హత.. చురుకుదనం, కమ్యూనికేషన్ ఉండడం. మీ కుటుంబ బాధ్యతలు, ఆర్థిక వ్యవహారాలు, ఆరోగ్యం, వ్యక్తిగత పరిస్థితుల పరంగా మీ అవసరాలు తీర్చగల పాలసీని కనుగొనడంలో మీకు సహాయం చేయడానికి జీవిత బీమా ఏజెంట్ పనిచేయాలి. మంచి బీమా ఏజెంట్ పాలసీదారుడి అవసరాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. పాలసీల గురించి క్లయింట్‌తో చర్చించేటప్పుడు ఏజెంట్ నిజాయతీగా ఉండాలి. ఏజెంట్ మీ ప్రమాణాలకు అనుగుణంగా అనేక బీమా ఎంపికలను మీకు అందించగలగాలి. పాలసీలో వివరాలు, ప్రయోజనాలు, లోపాలను.. స్పష్టంగా, సరళంగా మీకు వివరించాలి. మీరు ఏవైనా ప్రశ్నలు వేస్తే.. వాటిని నిజాయతీగా అందించాలి. ఎక్కువ కమిషన్ వచ్చే పాలసీలను క్లయింట్లకు అంటగట్టడానికి ఏజెంట్లు ప్రయత్నించకూడదు. ఏ సమయంలో కూడా పాలసీ కొనుగోలుకు మీపై ఒత్తిడి చేయకూడదు. పాలసీ పని తీరు, క్లెయిమ్స్ నిర్వహణ, ప్రీమియం ఖర్చులు, ప్రాసెస్ అప్‌డేట్స్, పాలసీ పునరుద్ధరణ వంటి అనేక స్థాయిలను క్లయింట్లకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాకుండా మీరు పాలసీని కొనుగోలు చేసిన తర్వాత బీమా పట్టాలో క్లయింట్ వివరాలు తప్పులు లేకుండా ఉండేటట్లు ఏజెంట్లు జాగ్రత్తలు తీసుకోవాలి.

| నెక్ గుడ్ల ధరలు | ఒకటి | వంద |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 3.95 | ₹ 395 |
| వరంగల్ | ₹ 3.97 | ₹ 3.97 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

హైదరాబాద్

₹60,600 (22 క్యారెట్లు) | ₹66,110 (24 క్యారెట్లు)

చెన్నై

₹61,250 (22 క్యారెట్లు) | ₹66,820 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹80,000

## ఈవీ పాలసీకి కేంద్రం ఆమోదం..

### టెస్లా ఎంట్రీకి మార్గం సుగమం!

దిల్లీ: దేశంలో ఈవీల తయారీని ప్రోత్సహించేందుకుగానూ కేంద్రం ఇ-వెహికల్ పాలసీని తీసుకొచ్చినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.దీనివల్ల దేశం ఈవీల తయారీకి గమ్యస్థానంగా మారడంతో పాటు అంతర్జాతీయ ప్రముఖ ఈవీ కంపెనీలు దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలు కలుగుతుందని పేర్కొంది. దేశంలోకి ప్రవేశించేందుకు ఉవ్విళ్లూరుతున్న అమెరికా కార్ల తయారీ కంపెనీ టెస్లాకు ఈ పాలసీ ద్వారా మార్గం సుగమమైంది.కొత్త ఈవీ పాలసీ ప్రకారం.. ఏదైనా కంపెనీ కనీసం రూ.4,150 కోట్లు (5 వేల మిలియన్ డాలర్లు) దేశంలో పెట్టుబడిగా పెడితే.. పలు రాయితీలు లభిస్తాయి. ఈ పాలసీ వల్ల భారతీయులకు కొత్తతరహా సాంకేతికత అందుబాటులోకి రావడంతో పాటు మేకిన్ ఇండియాకు ఊతం ఇచ్చినట్లవుతుందని వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. పైగా పర్యావరణానికి మేలు జరుగుతుందని, క్రూడాయిల్ దిగుమతులు తగ్గి తద్వారా వాణిజ్య లోటు తగ్గుతుందని తెలిపింది.దేశంలోకి ప్రవేశించాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న టెస్లాకు దేశీయంగా తన




కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఈ పాలసీ వీలు కల్పిస్తోంది. దీనికింద 500 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి, మూడేళ్లలో తయారీ కేంద్రాన్ని నెలకొల్పాల్సి ఉంటుంది. దీంతో పాటు తయారీకి వినియోగించే విడి భాగాల్లో 25 శాతం స్థానికంగానే సమీకరించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు పాటించిన కంపెనీలు 35 వేల డాలర్ల కంటే అధిక ధర కలిగిన కార్లను 15 శాతం సుంకంతో ఏటా 8 వేల ఈవీల కార్ల వరకు దిగుమతి చేసుకోవచ్చు. ప్రస్తుతం కార్ల ధరను బట్టి 70-100 శాతం వరకు దిగుమతి సుంకాలు వర్తిస్తున్నాయి. ఇది టెస్లా ఎంట్రీకి అడ్డంకిగా మారింది. దీంతో సుంకాలు తగ్గించాలని ఆ కంపెనీ ఎప్పటినుంచో కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం వల్ల టెస్లా ఎంట్రీకి మార్గం సుగమమైంది.

# ఆద్యంతం నష్టాల్లోనే సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. అమెరికాలో ఇటీవల వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు వడ్డీ రేట్ల తగ్గింపుపై నీలిమేఘాలు అలముకొనేలా చేశాయి.దీంతో ఆసియా మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. దేశీయ మార్కెట్ సూచీలూ అదే బాటలో నడిచాయి. ఉదయం 72,886.77 పాయింట్ల వద్ద సెన్సెక్స్ నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 72,484.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 453.85 పాయింట్ల నష్టంతో 72,643.43 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 123.30 పాయింట్లు కోల్పోయి 22,023.35 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.88గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 84.94 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 2175 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దాదాపు ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు మాత్రం లాభాల్లో ప్రారంభం అయ్యాయి.

# కేట్ అదృశ్యం వేళ.. విలియం 'అఫైర్' వార్తలు

**లండన్(జనంసాక్షి):**బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు.దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడు దల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో విలియం అఫైర్ స్టోరీ వైరల్ అవుతోంది. తాజా కథనాల్లో వినిపిస్తోన్న పేరు సారా రోజ్ హాంబ్రీ. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో ఆమె జన్మించారు. దాంతో ఆమెకు విలియం, కేట్‌తో సాన్నిహిత్యం ఉంది. చేరువలోనే వారి నివాసాలు కూడా ఉంటాయని మీడియా కథనాలు వెల్లడించాయి. విలియం, సారా మధ్య అఫైర్ ఉందని తొలిసారి 2019లో వదంతులు వచ్చాయి. తాజాగా ఒక టాక్ షోలో కమెడియన్ స్టీఫెన్ కోల్బర్ట్ చేసిన జోక్‌తో వారి బంధం మరోసారి చర్చకు దారితీసింది.'కేట్ అదృశ్యంతో ఈ రాజ్యం అల్లకల్లోలమవుతోంది. కొందరు నెటిజన్లు ఇందుకు విలియం అఫైర్ కారణమని భావిస్తున్నారు. ఆ మహిళ ఎవరో మీ అందరికీ తెలుసనుకుం టున్నాను' అంటూ గతంలో వచ్చిన వార్తలను స్టీఫెన్ కోల్బర్ట్ ప్రస్తావించారు. గతంలో వీటి గురించి కేట్ ప్రస్తావించినప్పుడు విలియం నవ్వుతూ కొట్టిపా రేసినట్లు కథనాలు వచ్చాయని.. భార్య ప్రశ్నించినప్పుడు 'నవ్వేయడం' మంచి సమాధానం అంటూ వ్యాఖ్యానించారు.అనారోగ్యం వల్ల కేట్ శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్



కార్యాలయం జనవరిలో వెల్లడించింది. ఆ తర్వాత నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి కన్పించకపోవడంతో అనేక వదంతులు మొదలయ్యాయి. ఆమె కోమాలోకి వెళ్లి ఉండొచ్చని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే బ్రిటన్‌లో మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అది గందరగోళానికి దారితీసిన సంగతి తెలిసిందే. దాంతో ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ ఎక్స్ (గతంలో ట్విటర్) వేదికగా కేట్ స్పష్టత ఇచ్చారు. "ఔత్సాహిక ఫొటోగ్రాఫర్ల వల్ల నేను కూడా ఎడిటింగ్‌లో ప్రయోగాలు చేస్తుంటాను. నిన్న మేం షేర్ చేసిన ఫొటో వల్ల కలిగిన గందరగోళానికి క్షమాపణలు తెలియజేస్తున్నాను" అని పోస్టు పెట్టారు.

## రష్యా అధ్యక్ష ఎన్నికలకు..

# కేరళలో పోలింగ్

**తిరువనంతపురం:** రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.అయితే.. ఈ ఎన్నికల కోసం మన దేశంలోని కేరళలో పోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరులు ఇక్కడి నుంచే అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు వేసేందుకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు.తిరువనంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్)లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. "రష్యా అధ్యక్ష ఎన్నికలకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం. ఇక్కడి నుంచే కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పౌరులు ఉత్సాహం చూపిస్తుండటం ఆనందంగా ఉంది" అని ఆయన వెల్లడించారు. మార్చి 17 వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్‌కు ప్రత్యర్థులుగా కేవలం ముగ్గురు అభ్యర్థులనే అక్కడి కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్‌స్కీ, న్యూ పీపుల్ పార్టీ వ్లాదిస్లవ్ డవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోలోయ్ ఖరితోనోవ్ పోటీలో ఉన్నారు.



# కలహాలు లేని కాపురం ఉండదు

- కానీ... దానిని గాలివానలా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత భార్యభర్తలదే..
- యువ జంటలకు సుధామూర్తి సలహా ఇదే..!

**(జనంసాక్షి):**కలహాలు లేని కాపురం ఉండనే ఉండదంటున్నారు ప్రముఖ విద్యావేత్త, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి అయితే, అది గాలివానగా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత భార్యాభర్తలిద్దరిపైనా ఉంటుందని అన్నారు.'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 'ఆధునిక ప్రేమ' అనే అంశంపై మాట్లాడుతూ యువ జంటల కు సుధామూర్తి కొన్ని సలహాలు, సూచనలిచ్చారు. "దాంపత్య జీవితంలో గొడవలు సహజమే. దాన్ని మీరు అంగీకరించాలి. అసలు ఎప్పుడూ వాదులాట లేకపోతే వాళ్లు భార్యాభర్తలే కాదు. కానీ, గొడవ జరిగినప్పుడు ఒకరు కోపంగా ఉంటే రెండో వ్యక్తి శాంతించాలి. మాట్లాడకూడదు. (నారాయణ) మూర్తికి కోపం వస్తే నేను అస్సలు మాట్లాడను. ఆయనా అలాగే ఉంటారు. అంతేగానీ, ఇద్దరూ అరుచుకుంటే మరిన్ని గొడవలకు దారితీస్తుంది" అని ఆమె తెలిపారు."జీవితమంటేనే కష్టనష్టాల ప్రయాణం. ఇందులో ఎవరూ పర్‌ఫెక్ట్ కాదు. భార్యాభర్తలిద్దరిలోనూ ప్లస్‌లు, మైనస్‌లు ఉంటాయి. వాటిని అర్థం చేసుకుని ముందుకుసాగాలి. ఈతరం అబ్బాయిలకు నేను చెప్పేది ఒకటే.. వంటగదిలో మీ భార్యకు సాయం చేయండి. అది చాలా ముఖ్యం. మీ జీవితభాగస్వామి బాధ్యతలను పంచుకోండి. కష్టాలను ఒకరికొకరు పంచుకోండి" అని ఆమె యువ దంపతులకు సలహాలిచ్చారు.రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా పేరొందిన సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. సేవారంగంలో చేసిన కృషికి గానూ ఇటీవలే రాష్ట్రపతి ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసిన విషయం తెలిసిందే. పెద్దల సభ సభ్యురాలిగా గురువారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు.



# భారత జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక

కొలంబో: తమ దేశ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపిస్తూ భారత్‌కు చెందిన 15 మంది జాలర్లను శ్రీలంక నౌకాదళం శుక్రవారం అరెస్టు చేసింది. ఉత్తర జాఫ్నా ద్వీప సమీపంలోని కరైనగర్ తీరంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది.తదుపరి విచారణ కోసం వారిని ఫిషింగ్ డైరెక్టరేట్‌కు అప్పగించినట్లు తెలిపింది. కొద్దిరోజుల క్రితం భారత జాలర్లు తమ పరిధిని దాటి శ్రీలంక జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగిస్తున్నారని ఆ దేశ జాలర్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. తమ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు శ్రీలంక నౌకాదళం 16 బోట్లను జప్తు చేయడంతోపాటు 225 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాదిలో ఇది ఆరో ఘటన. జనవరిలో రెండు సార్లు, ఫిబ్రవరి లో మూడుసార్లు భారత జాలర్ల అరెస్టులు చోటుచే సుకున్నాయి. భారత్ - శ్రీలంకల మధ్య చేపలవేట వివాదం ఎంతోకాలంగా నెలకొంది. తమిళనాడు, శ్రీలంకను వేరు చేసే పాక్ జలసంధిలో మత్స్యసంపద సమృద్ధిగా ఉంది. ఇక్కడ చేపల వేటకు వెళ్లిన భారత జాలర్లను గతంలో పలుమార్లు శ్రీలంక అధికారులు అరెస్టు చేయడమేగాక, వారిపై కాల్పులు జరిపిన సందర్భాలున్నాయి. 2023లో శ్రీలంక నేవీ సిబ్బంది 240 మంది భారతీయ మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది.



# ఆఫ్రికాలో ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం..!



ఆఫ్రికా ఖండంలోని దాదాపు డజను దేశాల్లో ఇంటర్నెట్ సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురువారం నుంచి చాలా సముద్ర గర్భకేబుల్స్ మొరాయిస్తున్నాయి.ఆఫ్రికాలో అతిపెద్ద టెలికామ్ గ్రూపు అయిన ఎంటీఎన్ ఈ విషయాన్ని అంగీకరించింది. కీలకమైన సముద్ర గర్భ కేబుల్స్‌లో తీవ్ర అంతరాయం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వెల్లడించింది. ప్రత్యామ్నాయ నెట్‌వర్క్ ద్వారా ట్రాఫిక్‌ను రీరూట్ చేసే పని చురుగ్గా సాగుతోందని వెల్లడించింది."గతంలో ఏర్పడిన వాటితో పోలిస్తే ఈసారి అంతరాయం కొంచెం తీవ్రంగానే ఉంది" అని నెట్‌బ్లాక్స్ గ్రూపు రీసెర్చి విభాగం డైరెక్టర్ వెల్లడించారు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్‌లో వచ్చే సమస్యలను గమనిస్తుంటుంది. తాజాగా డేటా ప్రసారం, ఇతర అంశాలను పరిశీలిస్తే సముద్రగర్భ కేబుల్స్ ల్యాండింగ్ పాయింట్ల వద్ద ప్రధాన అంతరాయం ఏర్పడిందని అర్థమవుతోంది. దీనికి ప్రభావితమైన వాటిలో శాట్-3, మెయిన్‌వన్, ది ఆఫ్రికా కోస్ట్ టూ యూరోప్, ది వెస్ట్ ఆఫ్రికా కేబుల్ సిస్టమ్‌కు చెందినవి ఉన్నాయి. వొడాకామ్ కూడా సమస్యలను ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది.ఐవరీ కోస్టులో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడ అత్యవసర సేవలు కూడా అందించలేని పరిస్థితి నెలకొంది. ప్రపంచంలోనే అత్యధికంగా ఆన్‌లైన్‌తో కనెక్ట్ అయి ఉండేది ఆఫ్రికాలోనే. చాలా కంపెనీలు తమ వినియోగదారులకు సేవలు అందించడానికి ఇంటర్నెట్‌పైనే ఆధారపడుతున్నాయి. గురువారం నుంచి లైబీరియా, బెనిన్, ఘనా, బుర్కినా ఫాసో దేశాల్లో కూడా సమస్య తీవ్రంగానే ఉంది.ఇటీవల హూతీ తిరుగుబాటుదారుల దాడులతో ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. యెమెన్ తీర జలాల్లో నుంచి వెళ్లే సముద్రగర్భ కేబుల్స్‌ను వారు కత్తిరించారనే అనుమానాలున్నాయి.



## లక్కమారి కావులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయండి..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో 11 జిల్లాలోని 202 గ్రామాల్లో దాదాపుగా 1,65,000 జనాబా వున్న లక్కమారి కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం కరీంనగర్లో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కుల సంఘ నాయకుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము వ్యవసాయం,కూరగాయల, పాడి పశువుల పెంపకం ద్వారా మా జీవనం సాగిస్తునమాన్నారు. మేము చాలా వెనుకబడి యున్నామని, మా సామాజిక అభివృద్ధి కొరకు లక్కమారి కావు కార్పోరేషన్ ఏర్పాటు చేసి మా సామాజిక అభివృద్ధికి తోడ్పడగలరని మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరసయ్య రామ్ రెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనంసాక్షి):** వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం ఎన్నికల అధికారిగా కె.విద్యాసాగర్ రావును నియమిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంటరాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వేములవాడ న్యాయవాదుల ఎన్నికలు నిర్వహించడానికి ఈనెల 18 నుండి 20 వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు, పరిశీలన 21, విత్ డ్రా, అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ 22 న, పోలింగ్, కౌంటింగ్ 28న నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే న్యాయవాదులు ఆయా పదవులకు సంబంధించిన దరఖాస్తు రుసుము వివరాలను బార్ అసోసియేషన్ నోటీసు బోర్డులో పెట్టినట్లు ఆయన తెలిపారు.

## పెరిక కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

### పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుమ్మని లక్ష్మణ్

**మంథని, (జనంసాక్షి) :**



తెలంగాణలోని పెరిక (పురగిరి క్షత్రియ) కులస్థుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని తెలంగాణ పెరిక కులస్తుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుమ్మని లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మంథనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపేట వేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివిధ శాఖల మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెరిక కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల పెరిక కులస్తుల్లో హర్షాతీరేఖాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

# బీసీ కుల ఘన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన మంత్రి పొన్నంకు బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం





**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 ( జనంసాక్షి) :** శుక్రవారం రోజు నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో కరీంనగర్ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ కుల గణన కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కుల సంఘాల ఐక్యవేదిక సభకు వైద్యుల అంజన్ కుమార్ ఆహ్వాన కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేసిన వివిధ బీసీ కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

**మీ బిడ్డగా ఇక్కడికి వచ్చిన అందరు ఆశీర్వదించండి**

బలహీన వర్గాల మంత్రిగా ఇక్కడకి వచ్చా.. మీరంతా నన్ను మరింత ముందుకు నడపాలి.బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుంది.ప్రతి కుటుంబంలో విద్యకు మరింత ప్రధాన్యత ఇస్తే ఆ కుటుంబం మరింత ఎదుగుతుంది. తల్లిదండ్రులు ఒక పూట తిన్న తినకపోయినా తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించడంలో తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహరించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని రెండు చేతులతో దండం పెట్టి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. బలహీన వర్గాల బిడ్డగా కుల వృత్తులకు మరింత అభివృద్ధి జరగడానికి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసాం, గతంలో ఉన్న కార్పొరేషన్లు యధావిధిగా కొనసాగుతాయని, వీటిపై అపోహలు వద్దు,కుల వృత్తులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి ఆధునాతన సౌకర్యాలతో వృత్తులను మోడర్న్ గా తీర్చిదిద్దుతాం అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్ ల ఏర్పాటు**

తొలి అడుగు కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా బలోపేతం అవడం పై మరింత ముందుకు పోతాం.కార్పొరేషన్లు గత ప్రభుత్వం మాదిరి ఉత్సవ విగ్రహాలుగా మారవు.. వాటికి అత్యధికంగా నిధులు కేటాయించి వృద్ధిలోకి తీసుకువస్తామని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ ల పై కూడా కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారని అది సరైనది కాదని కాదన్నారు. నా బీసీ వర్గ బిడ్డలకు సేవ చేసేందుకు నేను ఎప్పుడు ముందుంటానని వెనుకబడిన కులాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగాల న్నదే మా లక్ష్యం అని వాటికి కచ్చితంగా నిధులు కేటాయిస్తాం అని మేమెం తో మాకాంతా అన్న నినాదంతో బీసీ కుల గణన తీర్మానం చేసుకున్నామని దీని ద్వారా బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. మన వర్గాలు రాజకీయంగా , సామాజికంగా, ఆర్థికంగా వృద్ధి చెందాలంటే ఐక్యంగా ఉండాలని మంత్రి పొన్నం తన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జడ్పీటీసీ మత్స్య పారిశ్రామిక సంఘ%శీ% అధ్యక్షులు పిట్టల కరుణ రవీందర్ శుక్ర వారం రోజు జాయిన్ కావటం జరిగింది. వారితో డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, పిట్టల విష్ణు పిల్లి శ్రీధర్, గుర్రం సత్యం, కోమల జాయిన్ అయ్యారు. సన్మాన కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఏ కిరణ్ కుమార్, కేశి పెద్ది శ్రీధర్ రాజు, మెతుకు సత్యం, మదుపు మోహన చారి, నాంపల్లి శ్రీనివాస్, వీర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిబంధనలు అమలు చేయాలి

**పాత బకాయిలు చెల్లించి, ప్రమాద బీమా పథకాన్ని అమలు పరచాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్**



**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి)** ఉపాధి హామీ పథకంలో ఐదు కోట్ల జాబ్ కార్డులను రద్దు పరచడం సరికాదని, తక్షణం జాబ్ కార్డులను అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పాత బకాయిలు చెల్లించి, ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయాలన్నారు. రోజులో రెండు సార్లు ఛాయాచిత్ర పద్ధతిని రద్దు చేయాలని, కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలు కూలీ చెల్లించాలని శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన మానకొండూరులో ఉపాధి హామీ కార్మికుల సమస్యలు తెలుసుకొని, పనులను పరిశీలించి వారితో మాట్లాడారు. చేసిన పనికి స్లిప్పులు ఇవ్వాలని, వారం రోజుల్లోపు కూలీలకు నగదు చెల్లించాలని కోరారు. 200 రోజుల పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

## టిఎన్జీఓ భవన్ లో మహిళ ఉద్యోగుల జేఏసి చైర్మన్ శారద జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 ( జనంసాక్షి) :** శుక్రవారం రోజు టీఎన్జీవో భవన్లో మహిళ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ జిల్లా టిఎన్జీవోల ఉపాధ్యక్షురాలు ఇరుమళ్ళ శారద జన్మదిన వేడుకలను టిఎన్జీవోస్ భవన్ లో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కేకు కట్ చేసి శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలనిఆమెకు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు సహా అధ్యక్షులు రాగి శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు సునీత, సరిత, విజయలక్ష్మి, హరిప్రియ, విజయ లక్ష్మి, లత, రాధిక, శైలజ, సర్దార్ హర్మేందర్ సింగ్, వెలిశాల సుమంత్ రావు, రాజేష్ భరద్వాజ్, నేరెళ్ల కిషన్, గంగారపు రమేష్, పవన్ మన్మిత్ , గుంటి బిక్షపతి, నగేష్ గౌడ్, లవ కుమార్ రాజ మల్లయ్య గూడ ప్రభాకర్ రెడ్డి జగన్ గౌడ్ ప్రణీత్ ప్రసాద్, కర్ణాకర్, అజయ్, నారాయణ, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఖాళీ ఉన్న 327 పోస్టుల నోటిఫికేషన్ విడుదల..

### సింగరేణి సంస్థ ఖాళీ ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) , 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల..



**గోదావరిఖని, మార్చి 15, (జనంసాక్షి):** సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 02/2024 , 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు భర్తీ చేయుటకు 14.03.2024 గురువారం సాయంత్రం నోటిఫి కేషన్ జారీ చేశామని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య గారు పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు.

**ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు :**

ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో మేనేజ్మెంట్ ట్రైనీ (ఈ & ఎం) పోస్టులు 42, మేనేజ్మెంట్ ట్రైనీ(సిస్టమ్స్) పోస్టులు 7 మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ ఇంజనీర్ ట్రైనీ(జేఎంఈటి) పోస్టులు 100, అసిస్టెంట్ ఫోర్మన్(మెకానికల్) ట్రైనీ పోస్టులు 9, అసిస్టెంట్ ఫోర్మన్(ఎలెక్టికల్) పోస్టులు 24, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలెక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 98 కలిపి మొత్తం 328 పోస్టులు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 02/2024 లో ఉన్నాయని, ఈ పోస్టులకు ఏప్రిల్ 15 తేదీ నుంచి మే నెల 05 వ తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం ఏప్రిల్ 15 తేదీ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్ (https://scclmines.com) తెలిపారు.

**అంతర్గత (ఇంటర్నల్) పద్ధతిలో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు :**

ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో మైనింగ్ గ్రాడ్యుఎట్ ట్రైనీ పోస్టులు 22, అండర్ మేనేజర్ పోస్టులు 20, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు 06, మరియు నాన్- ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 360 , జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటి) పోస్టులు 100 , అసిస్టెంట్ ఫోర్మన్(మెకానికల్) ట్రైనీ పోస్టులు 10, అసిస్టెంట్ ఫోర్మన్(ఎలెక్టికల్) పోస్టులు 25, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 123, ఎలెక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 133, వెల్డర్ ట్రైనీ పోస్టులు 14 కలిపి మొత్తం 813 ఈ అంతర్గత (ఇంటర్నల్) నోటిఫికేషన్ ఇందులో ఉన్నాయని, ఈ పోస్టులకు మార్చి 20 తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం మార్చి 20 వ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్ (https://scclmines.com) చూడవచ్చని తెలిపారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) 327 పోస్టులకు మరియు అంతర్గత అభ్యర్థుల కొరకు 813 పోస్టుల కొరకు నోటిఫికేషన్ జారీచేశామని, ఇవే కాక 06.03.2024 వ తేదీన అంతర్గత అభ్యర్థుల కొరకు 173 పోస్టుల కొరకు మరియు గత నెలలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ : 22.02.2024 నాడు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం విడుదల చేశామని తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం కలిపి ఎక్స్టర్నల్ అభ్యర్డులకు 600 పోస్టుల కొరకు నోటిఫికేషన్ ఇచ్చామని, సంస్థ లో ఖాళీ గా ఉన్న 1241 అంతర్గత(ఇంటర్నల్) పోస్టులను గాను ఇప్పటి వరకు 986 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేశామని, ఈ రోజు 60 ఈపి ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదేవిధముగా ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 200 పోస్టులను ప్రమోషన్స్ పద్దతిలో అతి త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ఈ పోస్టులన్నీ వ్రాతపరీక్షా ఆధారముగా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ మరియు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏసిబి లేదా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తేలేయజేయాలని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ పేర్కొన్నారని తెలిపారు.

# విద్యార్థులను ప్రేరేపించిన ప్రేరణ




**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) :** విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించడం చాలా స్ఫూర్తిదాయకమని, విజయాలను నమోదు చేయవచ్చని డా. కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి, సమన్వయకర్త, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి లతో కలిసి స్థానిక దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేటు వేడుకా మందిరంలో విద్యార్థుల కేరింతల మధ్య ప్రేరణ పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వేడుకలను పలు సాంప్రదాయాలను పాటిస్తు, జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు పలు పోటీలలో పాల్గొనడానికై తగిన ప్రోత్సహం అందించాలని అన్ని రకాలుగా వారికి తోడ్పాటును అందించినట్లయితే సంచలన విజయాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నేడు క్రికెట్ రంగాన్ని ఉదాహరణ తీసుకునట్లైతె పలు ప్రఖ్యాత క్రీడాకారులు కృషి చేసి దేశానికి చాలా గొప్పగా చేయూతనిస్తూ ఉంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా తెలిపిన విషయాలను చేయాల్సిన పనులను ఎటువంటి ఆలస్యం లేకుండా చేయాలని సూచించారు. ముఖ్యంగా నేటి యువత ఉపాధి అవకాశాల పట్ల అవగాహన లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాలను భానిస అవుతూ ఉజ్వల భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా ఆదాయపు మార్గాలను కోల్పోవడం చాలా దురదృష్టకరమని నరేందర్ రెడ్డి ప్రత్యేక్ష పర్యావేక్షణలో విద్యార్థులు చదువుకోవడం చాలా అదృష్టమని తెలిపారు. కరీంనగర్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలబెడుతున్న నరేందర్ రెడ్డి కి ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తు భవిష్యత్ లో మరిన్ని శాఖలను ప్రారంభించి విద్యారంగ అభివృద్ధికై కృషి చేస్తు ఇతరులకు ఆదర్శప్రాయులుగా ఉంటారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని కొనియాడారు.



అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను మాత్రమే సాధన చేయకుండా సమాజంలో వెలువడుతున్న పలు మార్పులను చోటు చేసుకునట్టువంటి సంచలనాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తల్లి దండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చాలా చక్కటి ప్రణాళికలతో ముందంజలో ఉండాలని తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి నుండి కృషి రత్న అవార్డును గెలుచుకున్న మధుసూదన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి శివ నృత్యం , దశావతారం , హిరణ్య సంహారం, మల్టికలర్ మల్టీడ్యాన్స్ మొదలగు నృత్యాలు చాలా ఆకర్షించా యని వార్షిక ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన వారికి అతిధుల చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సమీక్షించి నిబంధనలను సవరించాలి

**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డి**

**ఒక్కరినే నాలుగు పాఠశాలలకు చైర్మన్లు గా చేయడమేంటి ?**

**బడి ఆవాస ప్రాంతానికి చెందని వారిని చైర్మన్లు గా చేయడం అసంబద్ధం**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) :** పాఠశాలల అభివృద్ధి, పర్యవేక్షణ, నిధుల వినియోగం వంటి పనుల కోసం గతంలో ఉన్న పాఠశాల యాజమాన్య కమిటీల స్థానంలో విద్యాశాఖ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (ఎఏపిసి) ను రాత్రికి రాత్రే ఏర్పాటు చేసింది. గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు చైర్మన్ గా, ప్రధానోపాధ్యాయులు సభ్య కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘ సభ్యులైన విద్యార్థుల తల్లులను సభ్యులుగా నియామకం చేస్తూ మార్గదర్శకాలు విడుదల చేశారు. 15 వ తేదీన ఒక్కరోజులోనే ఎట్టిపరిస్థితుల్లోనూ చైర్మన్, కన్వీనర్లు పేరు మీద సంయుక్త బ్యాంక్ ఖాతా తెరిచి ఆ వివరాలను విద్యాశాఖ అధికారు లకు అందజేయాలని ఆదేశించారు. ఈ నిబంధనలతో బడికి ఎంత మాత్రం సంబంధం లేని వారిని ఎఏపిసి చైర్మన్లుగా నియమించారు. చాలా చోట్ల వారి పిల్లలు ఎవరూ వారు చైర్మన్ గా ఎంపికైన బడిలో చదవడం లేదు. అంతేకాకుండా అసలు ఆ పాఠశాల ఆవాస ప్రాంతమైన అవాసం, గ్రామ నివాసితులు కూడా కాదు. పాఠశాలకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉండే గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలిని పాఠశాల చైర్మన్ గా నియమించడం అసంబద్ధ నిర్ణయంగా టీపీటీఎఫ్ అభిప్రాయపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఒక్కరే ఒకటికి మించి గరిష్టంగా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లోని పాఠశాలలకు చైర్మన్ గా వ్యవహరించాల్సి వస్తుంది. ఈ నిర్ణయం పాఠశాల నిర్వహణా పరిశీలన, పర్యవేక్షణ, అభివృద్ధికి తోడ్పాటు, నిధుల వినియోగం, సమస్యలపై పని చేయడానికి ఎలా దోహదపడుతుందని టీపీటీఎఫ్ ప్రశ్నిస్తుందని అలాగే మండల విద్యాధికారులను నియమించి విద్యా శాఖ పర్యవేక్షణ బాధ్యతలను చెప్పవలసిన ప్రభుత్వం మహిళ గ్రూప్ లను స్కూల్స్ ను పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడం సరియైన విధానం కాదని వెంటెనే ఈ నిర్ణయం ను వెనుకకు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. పై అంశాలను పరిగణనలోకి తీసుకొని నిబంధనలు సవరించి ప్రతీ పాఠశాల చైర్మన్ ఆ పాఠశాల విద్యార్థి తల్లిగా ఉండేలా చూడాలని లేదా కనీసం ఆ ఆవాస ప్రాంతంలో నివాసం ఉండే వారినే నియమించాలని, ఒకరికి ఒక పాఠశాల చైర్మన్ బాధ్యతలు మాత్రమే ఉండేలా నిబంధనలను సవరించాలని టీపీటీఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ తరుపున అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం

- కాంగ్రెస్ హయాంలో ముదిరాజులకు ప్రత్యేక గుర్తింపు
- 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చి 15 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అయామ్ లోని అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం లభించిందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలో ని పిపుల్స్ డిగ్రీ కళాశాలలో ముదిరాజ్ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నే మంత్రి మండలిలో 16 కార్పొరేషన్ లతో పాటు ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పొరేషన్ అబినందన కృతజ్ఞత సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఫైనాన్స్ కమీషనర్ మెంబర్ రమేష్ మహరాజ్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నేరవేరుస్తామన్నారు. గతపాలకులు లేనిపోని అమలు కానీ పథకాలు అందజేస్తామని చేప్పథం సిగ్గు చేట్టన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం హాయాములోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.100రోజుల్లో నే 5గ్యారెంటీ లు అమలు చేసిన ఘనతా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలను నేరవేరుస్తామన్నారు. డి.నుండిఎలో మార్చేందుకు కృషి చేస్తామన్నారు.ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు అందజేస్తామన్నారు. బిసి స్మశానవాటికకు తగినంత తన వంతుకృషిచేస్తామన్నారు.ఎంపి ఎన్నికల్లో తాండూరు నుండి అదిక మేజార్టీఅంద జేస్తామన్నారు. రమేష్ మహరాజ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డికి ముదిరాజ్ లతరపున కృతజ్ఞతలు తెలిపారు. 16 కార్పొరేషన్‌నులు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నేరవేరుస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్. ఫ్లోర్ లీడర్ మధుబాల, మాజీ కౌన్సిలర్ పరిమళ, అనంతయ్య ముదిరాజ్, లోంక నర్సింలు, బంటు వేణుగొ పాల్, ముదిరాజ్ సంఘం నాయకులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాక్స్ డ్రైనేజ్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ మార్చి 15 (జనం సాక్షి)**

కొత్తపేట డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీ నుంచి చివరిగా ముసినది వరకు నూతనంగా ఏర్పాటు చేయబోతున్న బాక్స్ డ్రైనేజ్ లైన్ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. బాక్స్ డ్రైనేజ్ లైన్ తవ్వకాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా మూసినదికి వెళ్లి కలిసేలా చూసుకోవాలని సంబంధిత డివిజన్ ఏఈ మాతృ నాయక్‌కి తెలియజేశారు. బాక్స్ డ్రైనేజీ పనులు త్వరగా చేపట్టాలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలియజేశారు. కాలనీలో ఉన్నటువంటి రోడ్డు సమస్యలు డ్రైనేజ్ సమస్యలు వీధి ద్వీపాల సమస్యలను పరిశీలించారు, అనంతరం సంబంధిత జలమండలి జీఎం బలరాంతో మాట్లాడడం జరిగింది. బృందావన్ కాలనీ నూతనంగా ఏర్పడడంతో రోడ్ నెంబర్ 3,4, నూతన డ్రైనేజ్ లైన్లు లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతున్నారని కొత్త డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గారు జలమండలి అధికారులకు తెలియజేశారు, వారు వెంటనే స్పందించి కాలనీలో నూతన డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కాలనీ అధ్యక్షుడు కొరవి శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, చంద్రకాంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సదుపాయం కల్పించాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మార్చి 15(జనంసాక్షి)**

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో పేర్కొన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చూడాలన్నారు. తరగతి గదుల్లో సరైన వెలుతురు వచ్చేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. విద్యాశాఖ వారి నియమ నిబంధనలు పాటించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో మొబైల్ ఫోన్స్ పూర్తిగా నిషేధించాలని సూచించారు.పరీక్ష జరుగుతున్న సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అదేశించారు. అనంతరంనియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ పరీక్షలు ధైర్యంగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ దారాసింగ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్, సంబందిత అదికారులు తదితరులు ఉన్నారు.

# ఉన్నత స్థాయికి ఎదగాలంటే పట్టుదల అవసరం

### ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి,మార్చి 15 (జనం సాక్షి)**

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఆత్మస్థైర్యం కృషి, పట్టుదల అవసరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నేరేడ్ మేట్‌లోని జెజె నగర్ మహాబోధి ఫంక్షన్ హాల్లో కేంద్ర ప్రభుత్వ క్రీడా మరియు యువజన మంత్రిత్వ శాఖలోని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా స్థాయి నైబర్ వుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకోవాలంటే స్థిరమైన ఆలోచనలు, కృషి, పట్టుదల, దీక్షతో ముందుకు వెళ్లి కష్టపడి తమ లక్ష్య స్థానాలకు చేరుకోవాలని,తన వ్యక్తిగత జీవిత గమ్య స్థానాలను చేరుకున్న విధానాన్ని యువతి యువకులకు తెలియజేసి వారిలో ఆత్మస్థైర్యం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మేట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు విజయ రావు,నెహ్రూ యువ కేంద్ర రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యేసయ్య,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువత క్రీడల అధికారి బలరాం రావు,ఆర్గనైజర్లు చిందం శ్రీనివాస్, నంద ప్రసాద్, మల్కాజిగిరి డిగ్రీ కళాశాల



ప్రిన్సిపల్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, ఉపేందర్ రెడ్డి, జికె హనుమంతరావు, ఢిల్లీ పరమేష్, మధుసూదన్ రెడ్డి, శోభ, రమాదేవి, ప్రమీల, నర్సింగ్ రావు, రెబ్బ వాసు, రోహిత్, సాయి, మౌలా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకి కైలాష్ పతి గౌడ్ సేవలు మరువలేనివి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు

**ఇబ్రహీంపట్నం, మార్చి 15(జనం సాక్షి)**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ కూడా గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాలరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల కైలాష్ పతి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని దాన్ని మరింత పటిష్టం చేయాల్సిన బాధ్యత యువ నాయకుల పైనే ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని, అనునిత్యం ప్రజా సమస్యలపైనే దృష్టిసారించి విశ్రాంతి లేకుండా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ నీరుడు సాయిరాజ్ కాంగ్రెస్ నాయకులు మాదాసు మహేందర్, ముదిగొండ శ్రీధర్, బినమోని సురేష్, మాదాసు విజయందర్, సీత రమేష్, మెడిబాయి ప్రవీణ్, పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జివద్ద సమస్యకు శాశ్వత పరిష్కారం



### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చి 15 (జనం సాక్షి) :**

దశాబ్దాలుగా మూలుగుతున్న శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నెలకొని ఉన్న వర్షపు నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించే దిశగా తాను ముందుకు సాగుతున్నానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో 4 కోట్ల రూపాయల నిధులను వెచ్చించి దశాబ్దాలుగా కొనసాగుతున్న శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వర్షపు నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించనున్నామని ఎమ్మెల్యే ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను గ్రేటర్ బల్దియా అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బాక్స్ కల్వర్టు, వరద నీటి కాలువ నిర్మాణం పనులను తాను పరిశీలించడం జరిగిందని పనులు కొనసాగుతున్న తీరుపట్ల వారు సంతృప్తిని వ్యక్తంచేశారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ వద్ద పనుల విషయంలో అలసత్వం వద్దని, పనులలో మరింత నాణ్యతతో పాటు వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి బ్రిడ్జ్ వద్ద జరిగే పనులవల్ల భవిష్యత్తులో మళ్లీ వర్షం నీటి సమస్య తలెత్తకూడదని, శాశ్వత పరిష్కారమే తమ అంతిమ లక్ష్యం అని అన్నారు. వీలైనంత త్వరగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని స్థానిక ప్రజలకు, వాహనదారులకు అందుబాటులోకి తేవడమే తమ ప్రధాన కర్తవ్యం అని, ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి కార్పొరేటర్ తో కలిసి తాను పనులను పరిశీలించడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను చేపడుతుండడంతోపాటు ఆ లింకులను ముంబై జాతీయ రహదారి, నియోజకవర్గ పరిధిలోని ఇతర ప్రధాన రహదారులతో అనుసంధానం చేసి శేరిలింగంపల్లి పరిధిలో ట్రాఫిక్ మెరుగుదలకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవిఎస్ రాజు, డిఈ దుర్గాప్రసాద్, ఏ ఈ సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

హైదరాబాద్ రైల్వే నిలయం లో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కలిశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవరకద్రలో రైల్వే గేట్ ఉండటం వల్ల అండర్ పాస్ బ్రిడ్జి లేక వ్యాపారస్తులు, విద్యార్థులు, స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వ్యాపారాలు మూత పడే పరిస్థితి నెలకొందని, తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు జిఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉన్నారు.

# జిహెచ్ఎంసిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

**హైదరాబాద్ సిటీ, మార్చి15(జనం సాక్షి):**

హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఆరు రాష్ట్రాలకు చెందిన ట్రైనీ ఐఏఎస్‌లు బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి జిహెచ్ఎంసి ని సందర్శించారు. ముస్సోరిలో ట్రైనింగ్ పొందుతున్న హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన 16 మంది ఐఏఎస్‌లు రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి కి వచ్చారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో కమిషనర్ రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసి బెస్ట్ ప్రాక్టీసెస్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, సిఅండ్‌డి వేస్ట్ ప్రాసెసింగ్, చెత్త సేకరణ, జివిపి, ఎలిమినేషన్, ఎస్ఎన్‌డిపి, ఎస్ఆర్‌డిపి, టౌన్ ప్లానింగ్, ఇంటి నిర్మాణ అనుమతులు, యుబిడి ద్వారా చేపట్టిన గ్రీనరి, మోడల్ గ్రేవ్ యార్డ్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్, మోడల్ మార్కెట్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, లేక్స్ అభివృద్ధి, పీఎం స్వానిధి, ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సిస్టం, వేస్ట్ రీసైక్లింగ్, నగర పౌరులకు అందిస్తున్న సేవలు, హరితహారం, నిధుల సమీకరణ, శానిటేషన్ ల పై వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ..



హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ప్రతిరోజు 4500 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల (సి అండ్ డి) ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ప్రతిరోజు 1500 మెట్రిక్ టన్నుల సిఅండ్‌డి సేకరణ చేస్తున్నట్లు వివరించారు. నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫ్లైఓవర్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, బస్తీ దావఖానాల ద్వారా సేవలందిస్తున్నామని, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఫుడ్ సేఫ్టీపై తీసుకుంటున్న చర్యలు, రోడ్ల నిర్వహణపై వివరించారు. జిహెచ్ఎంసిలో ఐదు రూపాయల కే భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి రోజు 30 వేల భోజనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్‌లు రమేష్ ఆర్ దామోర్, దుని చంద్ రాణా, రోహిత్ జామ్ వాల్, దిశా ప్రణయ్ నాగ్ వంశీ, అనురాగ్ సక్సేనా, శుచి స్మిత సక్సేనా, అవినాష్ ప్రభాకర్ రావ్ పాతక్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పితాంబర్ దియోరే, ప్రకాష్ బాబురావు ఖాప్లీ, గోరక్ష మహాదేవ్ గదిల్ కార్, మకరంద్ ప్రహ్లాద్ దేశ్ముఖ్, మిలింద్ కుమార్ వామన్ రావు సాల్వే, సచిన్ కాలన్ ట్రే, ప్రియాంక గోస్వామి, పుఖ్ రాజ్ సేన్, ప్రకాష్ చంద్ర లు పాల్గొనగా, జిహెచ్ఎంసి అధికారులు ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఈ ఎన్ సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, డాక్టర్ సునంద, వెటర్నరీ డిడి డాక్టర్ విల్సన్, ఎస్‌డబ్లుఎం ఈఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి మోడీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పోతుగంటి భరత్ ప్రసాద్

**నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 15(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ శనివారం నాడు జరిగే మోడీ విజయసంకల్పయాత్ర సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ, విజయసంకల్ప సభకు ప్రాంగణానికి మోడీ ఉదయం 11:30 గంటల సమయంలో పాల్గొంటారు. నాగర్ కర్నూల్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యకర్తలు ఎక్కువ మొత్తంలో పాల్గొనాలని డీకే అరుణ అన్నారు. మోడీకి బీటుగా ఎవరూ లేరని మళ్ళీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఆమె మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ పైన వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో కర్ణాటకలో స్వల్ప మెజారిటీతో విజయాన్ని అందించారు తప్ప మోదీకి కాంగ్రెస్ పార్టీ ఢీకొట్టలేదని ఆమె సవాల్ చేశారు. దేశంలో కరోనా కాలం నుండి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఐదు కేజీల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు ఉజ్వల పథకం ద్వారా సిలిండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి స్థానం నుండి పోతుగంటి భరత్ ప్రసాద్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పోతుగంటి భరత్ ప్రసాద్, ఎంపీ పోతుగంటి రాములు, రాష్ట్ర ఇంచార్జ్ సోలంకి శ్రీనివాసులు, ఏళ్లేని సుధాకర్ రావు, తల్లోజు ఆచారి, జక్కా రఘునందన్ రెడ్డి, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, బంగారు శృతి, బుసిరెడ్డి సుబ్బారెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**వరంగల్ ఈస్ట్, మార్చి 15(జనం సాక్షి)**



గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ రామన్నపేటలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. డివిజన్‌లో 30 లక్షల నిధులతో వాసవి కాలనిలో డ్రైన్స్ కల్వర్ట్స్ కొండబత్తుల యుగేందర్ రెడ్డి ఇంటి వద్ద సిసి రోడ్డు నిర్మాణం మరియు ఎస్.సి. కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులు 12 మందికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు మేయర్ గుండు సుధారాణి లబ్దిదారులకు అందచేయడం జరిగింది. సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో ఈ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డివిజన్‌లో పలు కాలనీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.అతి త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేబడతామని డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి తిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొ రేటర్ బుద్ధ జగన్, సయ్యద్ రఫీ, జి. మహేష్,మాజీ కార్పొరేటర్ తోట నవీన్, సయ్యద్ అజగర్, సయ్యద్ హాలీం, సంద్ర అశోక్, నలిగంటి వినయ్, కె, నగేష్, ఎన్ శ్రీనివాస్, రావుల అరుణ్, ఎస్‌డి. సలీం, కె, పద్మా, మున్సిపల్ డీఈలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్‌లపై దాడులు హేహమైన చర్య

### ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మతోన్మాదులు చర్చిలపై క్రైస్తవులపై దాడులకు పాల్పడడం ఏకమైన చర్యని ఈ దాడులను ప్రజాస్వామిక వాదులపై ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. దళిత క్రైస్తవ దండోరా ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కళా భవన్ లో జరిగిన దళిత క్రైస్తవ గర్జనకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి దాడులు జరగకుండ కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, ప్రభుత్వలపై ఉందన్నారు. అనంతరం తెలంగాణ దళిత క్రిస్టియన్ దండోరా కన్వీనర్ కాశీ సతీష్ మాట్లాడుతూ క్రైస్తవులపై, చర్చిలపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ దాడులపై దళిత క్రిస్టియన్‌లు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ మామిడి సామేల్ మాట్లాడుతూ మనువాదుల దాడులను తిప్పి కొట్టాలని, రాజ్యాంగ విలువలు కాపాడాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు జరగడం శాంతి భద్రతలు లోపించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు బోయపల్లి నర్సిములు, టీఎంఆర్‌పిఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిరిసినోళ్ళ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువ కార్మికులకు మంచి అవకాశం!

- కారుణ్య నియామకాల్లో బదిలీ వర్కర్స్, జనరల్ మజ్దూర్‌లుగా ఉద్యోగావకాశాలు
- సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి



-ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్ లుగా, జనరల్ మజ్దూర్లుగా భూగర్భగనుల్లో పని చేస్తున్న విద్యావంతులైన యువ కార్మికులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందటానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది. వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ కోసం సంస్థలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హోదా పోస్టులు కాగా, 782 టెక్నీషియన్ మరియు కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి. కారుణ్య నియామక ద్వారా ఉద్యోగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భ గనులలో బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది. గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఏ పని ఉంటే ఆ పని చేయడానికి ఈ బదిలీ వర్కర్ లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు, ఇంజనీరింగ్ లో డిగ్రీ, పీజీ చేసినవారు, పాలిటెక్నిక్ డిప్లమో, ఐటిఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు. వీరంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యా అర్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం జరిగింది. దీనిపై సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ కేవలం 20 రోజు ల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలుగల కార్మికులకు గొప్ప వరంలాంటివి ఉద్యోగ అవకాశాలు!

ఎంతోకాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి దరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ ప్రకటించిన ఇంటర్నల్ ఉద్యోగాలలో అధికారపోస్టులకి ప్రకటించిన వాటిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ జే ఎమ్ ఈ టీ పోస్టులు 100, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు, జూనియర్ మెకానికల్ పోస్టులు 28 ,జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ 21 పోస్టులు ,మైనింగ్ గ్రాడ్యుయేట్ 22 పోస్టులు, అండర్ మేనేజర్ 20 పోస్టులు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 6 పోస్ట్ లు ఉన్నాయి. అలాగే కార్మికుల కేటగిరి నుండి ఏకంగా 782 పోస్టులు ఉన్నాయి. వీటిలో క్లర్కుల పోస్టులు 360, ఎలక్ట్రీషియన్ ట్రైని 133 పోస్టులు, ఫిట్టర్ ట్రైని 123 పోస్టులు ఇంకా పలు ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్ బలరామ్ ఇప్పటికీ కార్మికుల్ని కోరారు. ఇచ్చిన రెండు నోటిఫికేషన్లలో తగిన అర్హత గల ఉద్యోగాలకు ఇన్ సర్వీస్ కార్మికులు దరఖాస్తులు పెట్టుకోవడం ప్రారంభించారు.

### 599 ఎక్టర్నల్ పోస్టుల్లో కూడా అవకాశం

ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఎక్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా కూడా 599 పోస్టుల భర్తీకి రెండు ప్రకటనలు జారీ చేసింది. వీటిలో మొదటి ప్రకటనలో 272 ఉద్యోగాలు, రెండో ప్రకటనలో 327 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరింది. అయితే ఈ ఎక్టర్నల్ ఉద్యోగాలు కూడా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా అనేకమంది ఇన్ సర్వీసు అభ్యర్థులు ఎక్టర్నల్ పరీక్షల లో కూడా తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం ఉద్యోగానికి దరఖాస్తు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ు ‌ఋఋ 1585 ఉద్యోగాలు! ‌ఋఋ-ఈ విధంగా చూస్తే సింగరేణి సంస్థలో పనిచేసే ఇంటర్నల్ అభ్యర్థులకు 1585 ఉద్యోగాల కోసం పోటీపడి అవకాశం లభించిందని పేర్కొనవచ్చు సాధారణంగా ఇతర కంపెనీలలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున ఇంటర్నల్ అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ వారి ఆదేశం మేరకు పెద్ద ఎత్తున ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్లు జారీ చేశామని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి చదువులు డిగ్రీలు కలిగి ఉన్న ఇన్ సర్వీస్ కార్మికులకు ఇది గొప్ప అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రోడ్ల నిర్మాణానికి కేంద్రం రూ.850 కోట్లు మంజూరు

- బండి సంజయ్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.107 కోట్లు విడుదల



హుస్నాబాద్-రామవరం రోడ్డుకు రూ.25 కోట్లు
మల్యాల-కాచారం రోడ్డుకు రూ.25 కోట్లు
అంతక్కపేట- కొత్తకొండ రోడ్డుకు రూ.25 కోట్లు
గన్నేరువరం- బెజ్జంకి రోడ్డు రూ.32 కోట్లు

**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి) :** కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద తెలంగాణలో రోడ్ల నిర్మాణానికి రూ.850 కోట్లను కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించి మొత్తం 31 రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి కమల్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రతిపాదనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 రహదారుల నిర్మాణానికి రూ.107 కోట్లను విడుదల చేసింది. కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల పరిధిలో మొత్తం 57 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసింది. వాటిలో గన్నేరువరం నుండి బెజ్జంకి వరకు మొత్తం 23 కి.మీల పరిధిలోని సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరిస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం రూ.32 కోట్లను విడదలు చేశారు. అట్లాగే అంతక్కపేట నుండి కొత్త కొండ వరకు మొత్తం 10 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు విడుదల చేశారు. మల్యాల నుండి నూకపల్లి, రామన్నపేట గ్రామాల మీదుగా కాచపల్లి వరకు మొత్తం 11.7 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేశారు. దీంతోపాటు హుస్నాబాద్ నుండి రామవరం వరకు మొత్తం 11.5 కి.మీల రోడ్డు నిర్మాణానికి రూన.25 కో ట్లను విడుదల చేయడం గమనార్హం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం సీఆర్ఐఎఫ్ కింద రూ.107 కోట్లను విడుదల చేయడంపట్ల బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, రోడ్ల నిర్మాణం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని బండి సంజయ్ తెలిపారు. తాము పంపిన ప్రతిపాదనలకు పట్టించుకోలేదని గత ప్రభుత్వం సహకరించి ఉంటే రోడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులు వచ్చేవన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే నిధులొస్తాయనడానికి ఇది నిదర్శనమన్నారు.

# ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ

**ముంబై, మార్చి 15 (జనంసాక్షి) :** దేశంలో అతిపెద్ద బీమా సంస్థ అయిన ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తన ఉద్యోగులకు వేతన సవరణ ప్రక్రియను చేపడుతుంది. ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణను ఆగస్ట్ 1, 2022 నుండి అమలులోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం ఆమోదించింది. ఫలితంగా, వేతన బిల్లులో మొత్తం పెంపుదల 17% ఉంటుంది. దీనివల్ల 1,10,000 మందికి పైగా ఎల్ఐసీ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఏప్రిల్ 01, 2010 తర్వాత చేరిన దాదాపు 24,000 మంది ఉద్యోగుల మెరుగైన భవిష్యత్తు కోసం ఎన్ పిఎస్ సహకారంలో 10% నుండి 14% వరకు మెరుగుదలని పునర్విమర్శ కలిగి ఉంది. పునర్విమర్శలో ఎల్ఐసి పెన్షనర్‌లు సంస్థకు వారు చేసిన విలువైన సహకారాన్ని మెచ్చుకునే సూచనగా వారికి ఒకేసారి ఎక్స్‌గ్రేషియా చెల్లింపు ఉంటుంది. దీనివల్ల 30,000 మందికి పైగా పెన్షనర్లు మరియు కుటుంబ పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు. 21,000 మందికి పైగా కుటుంబ పింఛనుదారులకు ప్రయోజనం చేకూర్చే



కుటుంబ పెన్షన్ పరిమాణాన్ని ప్రభుత్వం గతంలో పెంచింది. ఈ సంపూర్ణ పునర్విమర్శ గత, ప్రస్తుత తరం ఎ ల్ ఐ సి య ు న్ ల పై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. భవిష్యత్ తరానికి ఎల్ఐసిని మరింత ఆకర్షణీయమైన ఉపాధి ప్రతిపాదనగా చేస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసీలు, వారి కుటుంబాలందరికీ ప్రయోజనం చేకూర్చే ఈ వేతన సవరణకు భారత ప్రభుత్వానికి ఎల్ఐసి కృతజ్ఞతలు తెలుపుతోంది.

# పెరిక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



**వరంగల్, మార్చి 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పెరిక కుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ కాకతీయ యూనివర్సిటీలో గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ వడ్డే రవీందర్ అధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పెరికకుల అభివృద్ధి, సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ప్రత్యేక పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటును హర్షిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను పెరిక కుల అభివృద్ధికై ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర పెరిక కుల సంఘం నాయకులు డా.సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ పెరిక కుల సంఘం అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతగా పార్టీలకూ అతీతంగా కొత్త ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ గౌరవ అధ్యక్షులు దిడ్డే నరేందర్ మాట్లాడుతూ పెరిక కులస్తులు ఐక్యంగా ఉండి అభివృద్ధి ఫలాలని అందరూ పొందాలని పేర్కొన్నారు.రాష్ట్ర పెరిక కుల సంఘ మాజీ సెక్రెటరీ చింతం లక్ష్మీ నారాయణ, వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం నాయకులు ఆక రాధాకృష్ణ, చింతం యాదగిరి, బేరే వీరన్న, శ్రీరాం వీరయ్య, కీత విజయ్ కుమార్, బొల్ల వీర ప్రతాప్, ఆప్పని సతీష్ కుమార్, నాంద్రే అమర్,చిట్టి బొమ్మల బిక్షపతి, బెడిదే అనిల్, భాస్కర్,శంకర్, పోతురాజు రాజేశ్వర్, దొంగరి శ్రీనివాస్, కుంట శ్రీనివాస్ పలువురు రాష్ట్ర, జిల్లా పెరిక కుల నాయకులు, విద్యావేత్తలు,

భారత జాగృతి, యునైటెడ్ పులే ఫ్రంట్ ఆధ్వర్యంలో

# ఘనంగా కాన్షీరామ్ జయంతి



**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** భారత రాజకీయాలలో బహుజన రాజ్యాన్ని స్థాపించేందుకు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ల ఆలోచన విధానాలతో ముందుకు సాగిన మహానుభావుడు కాన్షీరామ్ 90వ జయంతిని భరత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ అధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫులే ఫ్రంట్ విద్యార్థి విభాగం కన్వీనర్ ఓయూ జేఏసి అధ్యక్షులు డా.ఎల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ బహుజన హక్కుల సాధన కోసం భారత జాగృతి యునైటెడ్ పూలే ఫ్రెంట్ నిరంతరం పోరాడుతుందని తెలియజేస్తున్నాం మహాత్మ జ్యోతిబాపూలే,అంబేద్కర్ కాన్సీరామ్ గారి ఆలోచన విధానాలతో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖం చాటేస్తున్నది ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే నిరుద్యోగులను మహిళలను తీవ్ర అన్యాయం చేసింది.ఒక్క పోస్టు కూడా బ్యాక్లాగ్ ఏర్పడకుండా మొత్తం 9210 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుపిఎఫ్ ప్రచార కార్యదర్శి బిసి నరసన్న మాట్లాడుతూ బీసీల రాజకీయ రిజర్వేషన్ల కోసం ఎంతకైనా పోరాడుతాంఅన్నారు,జాగృతి రాష్ట్ర కార్యదర్శి,యుపిఎఫ్ విద్యార్థి విభాగ కో కన్వీనర్ బి. లింగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నిరుద్యోగులను రైతులను మోసం చేసిందన్నారు,ఓయూ నేత యూపీఎఫ్ విద్యార్థి విభాగ కో కన్వీనర్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ బహుజనులైన బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలు కల్పించాలని వాటి సాధనకు నిరంతరం పోరాడుతామన్నారు,జాగృతి అధికార ప్రతినిధి దండెం ఆనంద్,గోపి విద్యార్థి నాయకులు కొప్పుల అర్జున్ ఎల్చల వంశీకృష్ణ,నామ సైదులు అంసా ఓయూ అధ్యక్షులు,అశోక్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు యువకులు బహుజన వాదులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో పీవీకి ఘననివాళి!



**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** ఆ ( ్ట్రే లి య ా పర్యటనలో ఉన్నా బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ , పీవీ జయంత్యుత్సవాల కమిటీ సభ్యుడిగా పనిచేసిన మహేష్ బిగాల ప్రవాసులతో కలిసి సిడ్నీలోని ఓం బుష్ కమ్యూనిటీ సెంటర్ పార్క్‌లో సందర్శించారు. నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ శాండీ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఎన్నారైలు పాల్గొన్నారు. మహేష్ బిగాల మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వైభవంగా పీవీ శతజయంతి ఉత్సవాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిందన్నారు. తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఆస్ట్రేలియాలో మొట్టమొదటి విగ్రహాన్ని పెట్టిన విషయం తెలిసిందే. భారత్‌లోనే కాకుండా విదేశాల్లోనూ పెద్దఎత్తున ఉత్సవాలు చేసారని గుర్తు చేశారు. పీవీకి భారతరత్నను సాధించే దిశగా మహేష్ బిగాల ఆధ్వర్యంలో ఎన్నారైలను అందరికీ ఇక తాటిపై తీసుకువచ్చి ఏకంగా ఆన్‌లైన్‌లో ఓ పెద్ద ఉద్యమాన్నే చేసిన విషయాన్నీ గుర్తు చేసారు. సెంట్రల్ గవర్నమెంట్‌కి చేంజ్.ఆర్గ్ ద్వారా ఒక పెటిషన్ సబ్మిట్ చేసారు. కొద్దిగా సమయం తీసుకున్న పీవీకి ఇచ్చినందుకు ఎన్నారైలు అందరి తరపున కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నారైలు అందరూ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో శాండీరెడ్డి, కారిరెడ్డి, రాజేష్‌గిరి రాపోలు, కిషోర్ బేండే, రవి దూపాటి, రాహుల్ రాంపల్లి, చిరాన్ పురంశెట్టి, రవి శంకర్ రేణుకుంట, కృష్ణ దేవతి, హేమంత్ గంగు, సునీల్, శంకర్ మిత్రులు అలాగే సీనియర్ సిటిజన్స్ నారాయణ్ రెడ్డి , నాగేశ్వర రావు, జార్జ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్‌లో

# అక్షర పాఠశాల ఆణిముత్యాలు

- ఆట పాటలతో పాటు చదువుల్లోనూ పోటీపడిన స్నేహితులు

**బాసర, మార్చ్ 15 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా పవిత్ర పుణ్య క్షేత్రమైన బాసర మండలంలోని టాక్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రన్స్ పరీక్షల్లో జారికోటే అన్వేష్ 300/242 మార్కులు, భత్తె రుద్ర 300/242 ఇరువురు సమానమైన మార్కులు పొంది అద్భుతమైన ర్యాంకులు సాధించి ఇటు పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చిపెట్టారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించగలరని అన్నారు. అలాగే వీరు ఇరువురు ఒకే పాఠశాలలో చిన్నప్పటినుండి ఒకే ర్యాంకు తెచ్చేవారనీ నర్సరీ నుండి ఇప్పటివరకు ఆప్త మిత్రులు కావడంతో ప్రతి పరీక్షల్లో చదువుల్లో పోటాపోటీగా చదివి చివరికి సైనిక్ పరీక్షల్లో సైతం సమానమైన మార్కులు సాధించడంతో పాఠశాలలో యజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. ఇద్దరిది ఒకే తరగతి, ఒకే గ్రామం ,ఒకే పాఠశాల కావడం అలాగే చదువుల్లో నైనా, ఆటల్లోనైనా, పాటల్లోనైనా స్నేహంగా ఉంటూ పోటాపోటీగా చదివి సైనిక్ పరీక్షల్లో సమానమయిన మార్కులు సాధించి స్నేహమంటే ఇదేరా అని రుజువు చెశారనీ ఆయన అన్నారు.యిద్దరికీ





మంచి ర్యాంకులు రావడంతో రాబోయే రోజుల్లో మా విద్యార్థులను పోటీ పరీక్షలకు తయారు చేయడానికి ఉత్సాహం రెట్టింపు అయిందని అన్నారు.

# మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా

- మహారాష్ట్ర, సరిహద్దు జిల్లా ల పోలీసు ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం
- పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ (ఐజి)





చెన్నూర్, మార్చి, 15 (జనం సాక్షి)బీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అంతర్ రాష్ట్ర జిల్లా సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశాన్ని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాసులు జైపూర్‌లోని ఎస్‌టిపిపిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఇ రు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి మావోయిస్టు కదలికలు సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి ముఖ్యంగా మావోయిస్టుల కదలికపై నిరంతరం నిగా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేసుకోవాలని ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరం అవుతుందని, ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మావోయిస్టులపై ప్రత్యేక నిఘ కొనసాగించాలని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలోత్ పాల్ ఐపీఎస్,ఎస్పీ గడ్చిరోలి, మహారాష్ట్ర, అశోక్ కుమార్ డి సిపి మంచిర్యాల, యతీష్ దేశ్ముఖ్ ఐపీఎస్ అడిషనల్ ఎస్పి గడ్చిరోలి (ఆపరేషన్), ఏం రమేష్ ఐపీఎస్ అదనపు ఎస్పీ అహెరి, వైభవ్ బ్యాంకర్ ఐపీఎస్ అదనపు ఎస్పి బీజాపూర్ (ఆపరేషన్స్), భుజంగరావు అదనపు ఎస్పీ (ఆపరేషన్) భూపాలపల్లి, ప్రభాకర్ రావు అది నాకు ఎస్పి (అడ్మిన్) కెబి అసిఫాబాద్, చంద్రకాంత్ గవర్న అడిషనల్ ఎస్పి బీజాపూర్ (అడ్మిన్), జి దయానంద్ ఓ ఎస్ డి గ్రేహౌండ్స్, సందేశ్ నాయక్ ఎస్ డి పి ఓ సిరంచ, ఏ గంగారెడ్డి ఎస్ డి పి ఓ నిర్మల్, ఏ కరుణాకర్ ఎస్ డి పి ఓ కాగజ్ నగర్, రామగుండం స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105



# తొలి మ్యాచ్‌లో చెన్నై × బెంగళూరు

నిరీక్షణకు ముగింపు పడబోతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 కోసం కౌంట్ డౌన్ ప్రారంభమైంది. లీగ్ తొలి మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడేందుకు సిద్ధమయ్యాయి. చెన్నై హోం గ్రౌండ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు విజయంతో శుభారంభం చేయాలనుకుంటున్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ కోసం అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ టైటిల్ రుచి చూడని బెంగళూరు జట్టు తన మొదటి మ్యాచ్‌లో ఎలాంటి ప్లేయింగ్ 11తో బరిలోకి దిగనుందో అని అంతా ఎదురుచూస్తున్నారు. గత సీజన్‌లో మాదిరిగానే ఈ సీజన్‌లోనూ విరాట్ కోహ్లి, మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్‌లు ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం చూడొచ్చు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కోహ్లీ కాగా, ఫాఫ్‌కు కూడా చాలా అనుభవం ఉంది. ఇటీవలే %=జదీ% ముంబై ఇండియన్స్ నుంచి కామెరాన్ గ్రీన్‌ను రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసింది. ఇటువంటి పరిస్థితిలో, గ్రీన్ నంబర్ 3లో రంగంలోకి దిగవచ్చు. మిడిలార్డర్‌లో వేగంగా పరుగులు సాధించే బాధ్యత అతనిపై ఉంటుంది. గాయం కారణంగా గత సీజన్‌లో ఆడని రజత్ పాటిదార్ 4వ ర్యాంక్‌ను అందుకోవచ్చు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. అతను 3 మ్యాచ్‌లు ఆడిన 6 ఇన్నింగ్స్‌ల్లో 63 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్ వెల్ 5వ స్థానంలో బ్యాటింగ్ చేయడం చూడొచ్చు. మ్యాక్స్‌వెల్ బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. కేవలం కొన్ని బంతుల్లోనే మ్యాచ్‌ను మలుపుతిప్పగల సత్తా అతడికి ఉంది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ దినేష్ కార్తీక్ 6వ స్థానంలో ఉన్నాడు. కార్తీక్‌కి ఇదే చివరి సీజన్ అని ఇటీవల వచ్చాయి. ఇటువంటి పరిస్థితిలో, అతను గొప్ప ప్రదర్శనతో వీడ్కోలు చెప్పాలనుకుంటున్నాడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ తన జట్టుకు ఫినిషర్ పాత్రను పోషించాల్సి ఉంటుంది. మహిపాల్ లోమ్రోర్‌కు తరపున 7వ నంబర్‌లో అవకాశం లభించవచ్చు. ఐపీఎల్ 2023లో లోమ్రోర్ ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 12 మ్యాచ్‌ల్లో 135 పరుగులు మాత్రమే చేశాడు. రాజస్థాన్ తరపున ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్న మహిపాల్ లోమ్రోర్‌కు భారీ షాట్లు కొట్టే సత్తా ఉంది. అల్జారీ జోసెఫ్ లేదా లాకీ ఫెర్గూసన్ 8వ స్థానంలో చూడవచ్చు. ఫాస్ట్ బౌలర్ విజయ్ కుమార్ వైశాఖ్ 9వ స్థానంలో ఉన్నాడు. గత సీజన్‌లోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ 2023లో తన ప్రదర్శనతో తనదైన ముద్ర వేశాడు. 7 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు తీశాడు. ఇది కాకుండా మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్ బౌలింగ్‌లో చోటు సంపాదించవచ్చు. ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో ఆకాశ్‌దీప్ అరంగేట్రం చేశాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో అరంగేట్రం చేసిన ఆకాశ్ దీప్.. బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. 2022 నుంచి ఆర్‌సీబీలో భాగమైన ఆకాశ్ దీప్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు మహ్మద్ సిరాజ్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఆడిన 79 మ్యాచ్‌ల్లో 78 వికెట్లు సాధించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రాబబుల్ ప్లేయింగ్ 11: ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, కామెరాన్ గ్రీన్, రజత్ పటీదార్, గ్లెన్ మాక్స్‌వెల్, దినేష్ కార్తీక్ (వికెట్ కీపర్), మహిపాల్ లోమ్రోర్, అల్జారీ జోసెఫ్/లాకీ ఫెర్గూసన్, విజయ్ కుమార్ వైశాఖ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్. ఇంపాక్ట్ ప్లేయర్: కర్ణ్ శర్మ.

## ఢిల్లీజట్టు నుండి తప్పుకొనున్న దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 ఆరంభానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మరో షాక్ తగిలింది. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఇప్పటికే ఐపీఎల్ 17వ సీజన్ నుంచి తప్పుకోగా.. తాజాగా దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి కూడా తప్పుకొన్నాడు. గాయం కారణంగా ఈ ఎడిషన్ మొత్తానికి ఎంగిడి దూరం అయ్యాడు. ఎంగిడి స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జేక్ ఫ్రేజర్ మెగర్క్‌ను ఢిల్లీ తీసుకుంది. ఈ విషయాన్ని ఇండియన్ ప్రీమియర్ లీగ్ తన ఎక్స్ ఖాతాలో పేర్కొంది. జేక్ ఫ్రేజర్ మెగర్క్‌ను రూ. 50 లక్షల ధర (రిజర్వ్ ప్రైస్)కు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి తీసుకుంది. 'ఐపీఎల్ 2024 ఎడిషన్ కోసం లుంగి ఎంగిడి స్థానంలో ఆల్‌రౌండర్ జేక్ ఫ్రేజర్ మెగర్క్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఎంపిక చేసింది. 14 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 25 వికెట్లు తీసిన ఎంగిడి.. గాయం కారణంగా ఐపీఎల్ 2024 నుండి తప్పుకున్నాడు.



## హార్దిక్ ఏమైనా చంద్రుడిపై నుంచి దిగొచ్చాడా?..

### టీమిండియా మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్

ఇటీవల బీసీసీఐ విడుదల చేసిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ భారత క్రికెట్‌లో పెను దుమారం రేపిన విషయం తెలిసిందే. రంజీల్లో ఆడకుండా బోర్డు ఆదేశాలను ధిక్కరించారనే ఆరోపణల నేపథ్యంలో స్టార్ ప్లేయర్స్ ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లకు సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు చేసింది. రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉంటూ.. రంజీల్లో ఆడకున్నా హార్దిక్ పాండ్యాకు కాంట్రాక్ట్ లిస్టులో చోటు ఇచ్చింది. దీనిపై మాజీ క్రికెటర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా టీమిండియా మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్ బీసీసీఐ తీరును తప్పుపట్టాడు. ఆటగాళ్లందరినీ బోర్డు సమానంగా చూడాలన్నాడు. ఓ యూట్యూబ్ షోలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హార్దిక్ పాండ్యా ఏమైనా చంద్రుడిపై నుంచి దిగొచ్చాడా? అని బీసీసీఐని ప్రశ్నించాడు. హార్దిక్ కూడా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌ల మాదిరిగా దేశవాళీ క్రికెట్ ఆడాల్సింది. అతడికి మాత్రమే ప్రత్యేక నియమాలు ఎందుకు?. కాంట్రాక్ట్ విషయంలో హార్దిక్‌ను కూడా బీసీసీఐ మందలించాల్సి ఉండే' అని ప్రవీణ్ కుమార్ మండిపడ్డాడు. 'హార్దిక్ పాండ్యా దేశవాళీ టీ20 టోర్నీలు ఆడితే చాలదు. మూడు ఫార్మాట్లలోనూ ఆడాలి. ఒకవేళ తాను టెస్టులకు పూర్తిగా దూరమవ్వాలని నిర్ణయించుకుంటే.. బోర్డుకు లేఖ సమర్పించాలి. టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించాలి. ఒకవేళ హార్దిక్ టీ20 జట్టుకు మాత్రమే ఆస్తి అని బీసీసీఐ భావిస్తే ఆ విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాలి. బీసీసీఐ ఇలా వ్యవహరించింది కాదు. ఇదే విధానం పాటిస్తే పారదర్శకంగా ఉంటుంది' అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నాడు. జాతీయ జట్టు తరఫున ఆడనప్పుడు సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్లంతా దేశవాళీ ట్రోఫీలలో ఆడాలని బీసీసీఐ ఇటీవల నిబంధన విధించిన విషయం తెలిసిందే.

## మళ్లీ గాయపడిన హార్దిక్ పాండ్యా

ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో, ముంబై ఇండియన్స్ ఐదుసార్లు %ఖూా% గెలిచింది. 17వ సీజన్‌కు ముందు, అతనిని కెప్టెన్సీ నుంచి తొలగించి, హార్దిక్ పాండ్యాకు అప్పగించారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు రోహిత్‌ని మించి చూడాలని ఆలోచిస్తోంది. అందుకే వారు హార్దిక్‌కి కెప్టెన్సీని అప్పగించారు. సరే, %ఖూా% 2024 ప్రారంభానికి ముందు, ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్‌కు ఆందోళన కలిగించే పెద్ద వార్త బయటకు వస్తోంది. హార్దిక్ పాండ్యా మళ్లీ గాయపడినట్లు వస్తున్నాయి. హార్దిక్ పాండ్యా స్ట్రెచర్‌పై పడుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతడికి గాయాలయ్యాయని, ఫిజియో చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది. ఈ వీడియో వెనుక అసలు నిజమేంతో తెలియలేదు. కానీ.. పాండ్యా ఎక్స్‌ప్రెషన్ చూస్తుంటే ప్రాక్టీస్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఇది ఇంకా ధృవీకరించలేదు. హార్దిక్ పాండ్యా నిత్యం గాయాలు పాలయ్యే ఆటగాడిగా పేరుగాంచాడు. ఇటీవల, అతను ప్రపంచ కప్ 2023 సమయంలో గాయపడ్డాడు. ఆ తరువాత అతను టోర్నమెంట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ ఆటగాడు ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా కూడా ఎంపిక య్యాడు. అయితే ఇప్పుడు మరోసారి హార్దిక్ గాయపడ్డాడని నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు హార్దిక్ నిజంగా గాయపడితే ముంబై ఇండియన్స్ వ్యూహాలన్నీ గల్లంతవుతాయి.



## టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మాథ్యూ వేడ్


ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్, వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టు ఫార్మాట్‌కు తాను వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాత్రం తాను కొనసాగుతానని వేడ్ స్పష్టం చేశాడు. ది షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో టాస్మానియా- వెస్టర్న్ ఆస్ట్రేలియా మధ్య మార్చి 21న మొదలుకానున్న ఫైనల్ మ్యాచ్ తన రెడ్ బాల్ క్రికెట్‌లో ఆఖరిదని తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న వేడ్.. జూన్ 1 నుంచి ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్ 2024పై దృష్టి సారించాడు. మాథ్యూ వేడ్ 2012లో ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అడుగుపెట్టాడు. వికెట్ కీపర్, బ్యాటర్‌గా జట్టుకు సేవలు అందించాడు. అయితే ఫామ్ కోల్పోవడం, అదేసమయంలో అలెక్స్ క్యారీ రాణించడంతో వేడ్‌కు అవకాశాలు లేకుండా పోయాయి. 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కెరీర్‌లో మొత్తంగా 36 టెస్టులు ఆడిన వేడ్.. 1613 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 117. 36 ఏళ్ల వేడ్ ఆసీస్ తరఫున ఇప్పటివరకు 97 వన్డేలు, 85 టీ20లు ఆడాడు. 'టెస్టు ఫార్మాట్ గేమ్ అందించే సవాళ్లను నేను పూర్తిగా ఆస్వాదించాను. నేను వైట్ బాల్ క్రికెట్ ఆడటం కొనసాగిస్తాను. నా దేశం కోసం ఆడుతున్నప్పుడు బ్యాగీ గ్రీన్ ధరించడం నా కెరీర్‌లో ఎప్పటికైనా హైలైట్‌గా నిలుస్తుంది. టీ20 జట్టులో కొనసాగడానికి ఇది ఉత్తమ సమయం. నేను టీ20 ప్రపంచకప్ 2024లో ఆడడానికి వేచి చూస్తున్నా' అని మాథ్యూ వేడ్ పేర్కొన్నాడు. టీ20 ఫార్మాట్లో మంచి ఫినిషర్‌గా వేడ్ గుర్తింపు పొందాడు. టీ20 ప్రపంచకప్ 2021 టోర్నీలో ఆస్ట్రేలియా టైటిల్ గెలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. పాకిస్తాన్‌తో జరిగిన సెమీ ఫైనల్లో 17 బంతుల్లోనే 41 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు చేర్చాడు.



## వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి

టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.

గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.



స్టార్ హీరో రామ్ చరణ్- బుచ్చిబాబు కాంబోలో ఓ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన వచ్చి చాలా రోజులైంది. దీంతో అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన వార్తను రామ్ చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు మార్చి 20న ప్రకటించనున్నారట. ఆరోజే పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఈ టైటిల్‌ను ఎన్టీఆర్ సినిమా కోసం బుచ్చిబాబు రిజిస్టర్ చేశారని.. ఇప్పుడు అదే పేరును రామ్ చరణ్ సినిమాకు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. కియారా అద్వానీ హీరోయిన్. దీని షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## రామ్‌చరణ్ మూవీ పేరు అదేనా?


సినిమా



## మంచి సినిమా అయితే ఆడుతుంది

### సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ

మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్దాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.



## తలైవాకు జీవితాంతం రుణపడి ఉంటా

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు తాను జీవితాంతం రుణపడి ఉంటానని కోలీవుడ్ హీరోయిన్ 'గురు' సినిమా ఫేమ్ రితికా సింగ్ అన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో రితికా సింగ్ కీ రోల్ ప్లే చేస్తుంది. ఈ సందర్భంగా రజనీకి రితికా ధన్యవాదాలు తెలిపింది. రజనీకి ఉన్న దయాగుణం, ప్రేమ సాటిలేనివని.. అంతటి గొప్ప వ్యక్తితో తాను కలిసి పనిచేయడం అనేది జీవితంలో మరచిపోలేని ఒక సంఘటన అని రితికా వెల్లడించింది. ఇక 75% షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభంకాగా.. ఈ షూటింగ్‌లో పాల్గొనడానికి రజినీకాంత్ కూడా చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఆనంద్ దేవరకొండ బర్త్‌డే

### డ్యూయెట్ సినిమా నుంచి లుక్ విడుదల

ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు.

రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15 శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు



సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.

